గుర్రపుడెక్కతో గృహోపకరణాలు

- రాష్ట్రంలో తొలిసారిగా బందరు మండలం చిన్నాపురంలో మహిళలకు శిక్షణ

2

PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 99 | విజయవాడ, సోమవారం 11 నవంబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Monday 11 November 2024 | Rs

సిసిఐ ఆంక్షలతో పత్తి రైతు డీలా

3

రూ.3 లక్షల కోట్లతో బడ్జెట్

- అసెంబ్లీ సమావేశాల తొలి రోజే పయ్యావుల పద్దు
- నేటి నుంచి సభాపర్వం
- ప్రతిపక్ష వైసిపి గైర్హాజరు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. సుమారు రూ.3 లక్షల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరానికి రూ.2,86,389 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను తొలుత ప్రవేశపెట్టగా, రూ.1,09,052 కోట్లకు ఆమోదం తెలిపింది. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి నవంబరు వరకు రూ.1,29,072 కోట్ల గ్రాంటులుగా అందించేందుకు మరోసారి ఓటాన్ అకౌంట్‌ను ఆమోదించింది. ఇప్పుడు మిగిలిన నాలుగు నెలలకు పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో ఉదయం 9 గంటలకు జరిగే మంత్రిమండలి సమావేశం పూర్తిస్థాయి బడ్జెట్‌కు ఆమోదం తెలపనుంది. అనంతరం 10 గంటలకు ప్రారంభమయ్యే శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రూ.3 లక్షల కోట్లతో పూర్తిస్థాయి రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అనంతరం వ్యవసాయ బడ్జెట్‌ను ఆ శాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు ప్రవేశపెడతారు. పూర్తిస్థాయి బడ్జెట్‌తో పాటు పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టం, ఆలయాల పాలక మండలిలో ఇద్దరు అదనపు సభ్యుల నియామకానికి సంబంధించిన, జ్యుడీషియల్ కమిషన్ రద్దు, తదితర బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల అమలుకు ఈ బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయా? లేదా? చూడాల్సి ఉంది. సూపర్ సిక్స్‌లో ఉచిత గ్యాస్ మాత్రమే అమలవుతోంది. కీలకమైన తల్లికి వందనం, మహిళలకు రూ.1500 ఆర్థిక చేయూత, ఉచిత ఆర్‌టిసి ప్రయాణం అమలుకు నోచుకోలేదు. అలాగే ఈ సమావేశాలకు ప్రతిపక్ష వైసిపి దూరం కానుంది. తాము సమావేశాలకు హాజరుకాబోమని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇప్పటికే వెల్లడించిన విషయం తెలిసిందే. సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలి, ఏయే బిల్లులు ప్రవేశపెట్టాలి, ఏయే అంశాలపై చర్చించాలనే అంశాలను సోమవారం సభ ముగిసిన తరువాత బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బిఎసి) సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు. శాసనమండలి బిఎసి సమావేశం మండలి ఛైర్మన్ కె మోషేను రాజు అధ్యక్షతన, శాసనసభ బిఎసి సమావేశం స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన విడివిడిగా జరుగుతాయి.

ఏర్పాట్లపై స్పీకరు అయ్యన్నపాత్రుడు సమీక్ష

బడ్జెట్ సమావేశాల నిర్వహణపై శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు సమీక్షించారు. అసెంబ్లీలోని తన కార్యాలయంలో డిజిపి ద్వారకా తిరుమలరావు, జిఎడి కార్యదర్శి పోలా భాస్కర్, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవరతో కలిసి ఈ సమీక్ష చేశారు.

రూ. 15 వేల కోట్ల రుణంతో మౌలిక సదుపాయాలు

- రాజధానిపై ప్రభుత్వ ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి నిర్మాణానికి అవసరమైన నిధులను రుణంగా ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు ముందుకొచ్చాయి. దీంతో ఈ నిధుల వినియోగంపై ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. రెండు బ్యాంకులు సంయుక్తంగా సిఆర్‌డిఎకు 800 మిలియన్ డాలర్లను రుణంగా అందించనున్నాయి. అమరావతి సమగ్ర, సుస్థిరాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పన చేపట్టనున్నారు. మాస్టర్ ప్లాన్‌లో పేర్కొన్న ట్రంక్ రోడ్ల నిర్మాణం, స్ట్రామ్ వాటర్ డ్రెయినేజీ వ్యవస్థ, వరద ప్రవాహ కాల్వలు, రిజర్వాయర్లు ఏర్పాటుతో పాటు రక్షణ చర్యలు తీసుకోనున్నారు. ల్యాండ్ పూలింగ్ జోన్‌లలో రోడ్ల అభివృద్ధి, గ్రీన్ కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అలాగే నిరంతర తాగునీరు సరఫరా, మురుగునీటి శుద్ధి వ్యవస్థలను ఏర్పాటు చేయడం, గ్రీన్ స్టాండర్డ్స్‌తో భవనాల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉండేలా కార్యాచరణ చేపట్టాలని ఈ ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాజధాని అభివృద్ధికి నిధులు అందించాల్సిందిగా కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖను కోరిన విషయం విధితమే. కేంద్రం రూ.15 వేల కోట్లు రుణం రూపంలో మంజూరు చేయనున్నట్లు బడ్జెట్ సమావేశాల్లో వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికల ఆధారంగా రిజల్ట్ బేస్డ్ లెండింగ్ (ఆర్‌బిఎల్) విధానంలో ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణం మంజూరు చేయనున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు సిఆర్‌డిఎ కమిషనర్ ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రతినిధులతో ఒకట్రెండు రోజుల్లో భేటీ అయ్యి, ఇందుకు అవసరమైన ఒప్పందాలు చేసుకోనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు.

జన గణనపై మీనమేషాలు

- డీ లిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపైనా ఎఫెక్టు

న్యూఢిల్లీ : 2021లో జరగాల్సిన జనగణన చాలా ఆలస్యంగా వచ్చే సంవత్సరంలో ప్రారంభం కావచ్చని ఇటీవల వార్తలొచ్చాయి. అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడనప్పటికీ విశ్వసనీయ వర్గాలు తెలిపిన దాని ప్రకారం జనగణన జరిగిన తరువాత లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంటుంది. 2029 నాటికి అమలు చేస్తామన్న మహిళా రిజర్వేషన్లు కూడా జనాభా లెక్కలతో ముడి పడి ఉన్నాయి.. మోడీ, అమిత్ షా ద్వయం అదేపనిగా ఊదరగొడుతున్న జమిలి ఎన్నికల మాట సరేసరి. జనగణనపై ప్రభుత్వం ఇంకా మీనమేషాలు లెక్కిస్తూనే వుంది.

జనాభా లెక్కల సేకరణ, జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్‌పిఆర్), డి లిమిటేషన్ వంటివి చేపట్టేందుకు ఎలాంటి నిర్దిష్ట టైమ్‌టేబిల్ ఏదీ ఇంతవరకు వెలువడలేదు. రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ సెంట్రల్ డిప్యుటేషన్ గడువును 2026 ఆగస్టు వరకు పొడిగించిన నేపథ్యంలో జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది ప్రారంభమవుతుందన్న సంకేతాలు వెలువడ్డాయి. 2011 జనాభా లెక్కల సేకరణకు ఏడాది ముందు నుంచే హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ ప్రక్రియ మొదలైంది. ఆ మూస ప్రకారం 2025 జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ పది మాసాల క్రితమే మొదలు కావాల్సింది. జనాభా రిజిస్ట్రార్ సేకరించిన గణాంకాల రిపోర్టును ప్రకటించడానికి ముందు రాష్ట్రాల శాసన సభలు సాధారణ మెజార్టీతో దానిని ఆమోదించాల్సి ఉంటుంది. . ఈ లాంఛనాలన్నీ పూర్తయ్యేందుకు తగినంత వ్యవధి అవసరం.

1976లో నిలిచిన ప్రక్రియ

జనాభా లెక్కల సేకరణ రెండు దశల్లో చేపట్టాల్సి ఉంటుంది. ఒకటి హౌస్ లిస్టింగ్, రెండు జనాభా ఎన్యూమరేషన్. దీనికోసం రిజిస్ట్రార్ జనరల్-సెన్సస్ కమిషన్ కార్యాలయం ఇప్పటి వరకు 31 ప్రశ్నలను రూపొందించినట్లు విశ్వసనీయ వర్గాల భోగట్టా. . జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్‌పీఆర్)ను 2020లోనే నవీకరించాల్సి ఉండగా కోవిడ్ కారణంగా వాయిదా పడింది. ఈ రిజిస్టర్‌లో ప్రజలకు సంబంధించిన అన్ని వివరాలు నమోదు చేస్తారు. అయితే దీనిని జాతీయ పౌరుల రిజిస్టర్ (ఎన్ఆర్‌సీ)తో అనుసంధానం చేస్తారేమోనన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి. కోవిడ్ మహమ్మారి విజృంభించడంతో ఆ ప్రక్రియ వెనక్కిపోయింది. జనాభా లెక్కల సేకరణకు 2025లో జరిగే కసరత్తులో ఎన్‌పిఆర్ అమలవుతుందా లేదా అన్నది ఇంకా స్పష్టం కాలేదు. ప్రతి పదేళ్లకొకసారి జనగణన తర్వాత నియోజకవర్గాల పునర్విభజనను చేపట్టాల్సి ఉంటుందని రాజ్యాంగం పేర్కొంటోంది. ఆ ప్రకారమే . 1951, 1961, 1971 సంవత్సరాలలో జనాభా లెక్కల సేకరణ తర్వాత లోక్‌సభ స్థానాల పునర్వ్యవస్థీకరణ జరిగింది. 1951లో 36 కోట్ల జనాభా ఉండగా,లోక్‌సభ మొత్తం సీట్లు 494 ఉండేవి. 1961లో 44 కోట్లకు జనాభా పెరిగినప్పుడు పార్లమెంటు సీట్లు 522కి పెరిగాయి. 1971లో 55 కోట్లకు జనాభా చేరుకున్నప్పుడు ఈ సీట్ల సంఖ్య 543కు పెరిగింది. అయితే, ఈ ప్రక్రియ జనాభా విస్ఫోటనానికి ఆస్కారమిస్తుందన్న ఉద్దేశంతో ఇందిరా గాంధీ వచ్చే 25 ఏళ్ల వరకు డిలిమిటేషన్ చేపట్టకుండా నిషేధం విధించారు. 2002లో నియోజక వర్గాల పునర్విభజన జరిగినా లోక్‌సభ సీట్ల మొత్తం సంఖ్యలో మార్పు లేకుండా నియోజకవర్గాల హద్దులు పునర్వ్యవస్థీకరించేందుకే పరిమితమైంది. ఎస్సీలకు 84), , ఎస్టీలకు 47)రిజర్వుడ్ నియోజకర్గాల కేటాయించారు. ఆ తరువాత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి దానిని 2002 నుంచి మరో పాతిక సంవత్సరాలు పొడిగించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 ప్రకారం 2026లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది.

పాత గాయం రేగుతుందా?

1971 జనాభా లెక్కల ఆధారంగా పునర్వ్యవస్థీకరించిన లోక్‌సభ నియోజక వర్గాల సంఖ్యే ఇప్పటికీ కొనసాగుతోంది. 1971 నాటితో పోల్చితే జనాభా రెట్టింపు అయింది. ఆ ప్రకారం చూస్తే లోక్‌సభలో కనీసం 750 స్థానాలు ఉండాలి. 2025లో జనగణన చేపట్టాలంటే కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికల్ 82ను సవరించాల్సి ఉంటుంది. అంతేకాదు...42వ, 84వ రాజ్యాంగ సవరణలను పున్ణపరిశీలన జరపాలని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు.. ఇక్కడ ఓ సమస్య కూడా ఉంది. పునర్విభజన ప్రక్రియ పాత గాయాలను రేపే అవకాశం ఉంది. ఎందుకంటే దక్షిణాదితో పోలిస్తే ఉత్తర భారతదేశంలో నియోజకవర్గాల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. జనాభా నియంత్రణ పద్ధతులను పాటించి నష్టపోయామన్న అభిప్రాయం దక్షిణాదిన విన్పిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, స్టాలిన్ ఇప్పటికే మహిళలు అధిక సంతానాన్ని కనాలని సూచించారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 80 లోక్‌సభ స్థానాలు మిగతా 2లో

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర సదస్సు తీర్మానించింది. విజయవాడలోని ఎంబివికెలో అంగన్‌వాడీ స్వర్ణోత్సవాల సందర్భంగా యూనియన్ రాష్ట్ర సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ ప్రవేశపెట్టిన పలు తీర్మానాలకు అంగన్వాడీలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. తీర్మానాల్లో ప్రధానంగా అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, పెన్షన్, పిఎఫ్, ఇఎస్‌ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఐసిడిఎస్‌లను భలోపేతం చేసి, బడ్జెట్ పెంచాలని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు, రాష్ట్రంలో ఉన్న అన్ని మినీ సెంటర్లనూ మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని తీర్మానించారు. హెల్పర్ల పదోన్నతులకు నిర్దిష్టమైన విదివిధానాలు రూపకల్పన, ప్రీ స్కూల్స్‌ను బలోపేతం చేయడం, ఈ స్కూల్స్‌కు హాజరైన పిల్లలకు 'తల్లికి వందనం' పథకం అమలు చేయడం, ఐదేళ్ల లోపు పిల్లలందరూ అంగన్‌వాడీలోనే ఉండేటా ఉత్తర్వులివ్వడం, ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్‌వాడీలకు అమలు చేయడం, సాధికార సర్వేలో అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులు అనే అంశాన్ని తొలగించాలని, సెంటర్ల నిర్వహణకు అమలు చేస్తున్న అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా రూపొందించాలని, ఇకెవైసి, చిన్నపిల్లలకు ఫేస్ రికగ్నైజేషన్ విధానాలు రద్దు చేయాలని తీర్మానించారు. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు క్రమం తప్పకుండా సరఫరా చేయాలని, మెనూ, మెనూ ఛార్జీలు పెంచాలని కోరారు. సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కారాలకు రూ.20 వేలు, వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సమ్మెకాలంలో చనిపోయిన వారికీ అమలు చేయాలని తీర్మానించారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ కనీసం 3 నెలలు ఇవ్వాలని, అంగన్‌వాడీ సెంటర్లకు ఉచిత గ్యాస్ సరఫరా చేయాలని కోరారు. అంగన్‌వాడీ యూనియన్లతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయడం, కేంద్రాలకు రికార్డులు, రిజిస్టర్లు ప్రభుత్వమే మిగతా 2లో

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

సదస్సులో మాట్లాడుతున్న ఏఆర్ సింధూ

పిడిఎఫ్ అభ్యర్థి గోపిమూర్తికి ఎపిటిఎఫ్ మద్దతు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థి బి గోపిమూర్తికి ఎపిటిఎఫ్ మద్దతు తెలిపింది. ఆ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవాడలో ఆదివారం జరిగింది. ఫెడరేషన్ అధ్యక్షులు జి హృదయరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉభయ గోదావరి జిల్లా శాసనమండలి నియోజకవర్గ ఉపాధ్యాయ ఉప ఎన్నికల్లో పోటీ చేయనున్న పిడిఎఫ్ అభ్యర్థి బి గోపిమూర్తికి మద్దతు ఇస్తూ తీర్మానం చేసింది. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పట్ల ఏ విధాంగానూ స్పందించని పరిస్థితి నెలకొందని అసంతృప్తి వ్యక్తం చేసింది. డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వానికి నోటీస్ అందించి డిసెంబర్ 16, 17 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో, జనవరిలో రాష్ట్రస్థాయి ధర్నాలు నిర్వహించాలని తీర్మానం చేసింది. ఈ సమావేశంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ చిరంజీవిరావు, గౌరవాధ్యక్షులు ఎ సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

పొలిటికల్ గవర్నెన్స్‌లో భాగంగా ఎంపికలు

- పార్టీకి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలి
- నామినేటెడ్ పదవులు పొందిన వారితో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పొలిటికల్ గవర్నెన్స్‌ను దృష్టిలో పెట్టుకుని నామినేటెడ్ పదవులకు ఎంపిక చేశామని ఆ పదవులు పొందిన నేతలతో టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అందుకే ఇచ్చిన పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీకి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. నామినేటెడ్ పదవుల రెండో జాతితా శనివారం విడుదలైన సంగతి తెలిసిందే. పదవులు పొందిన నేతలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం చంద్రబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. పొలిటికల్ గవర్నెన్స్‌తో మరింత కచ్చితత్వంతో క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఏర్పడుతుందన్నారు. పదవుల ఎంపికపై సుదీర్ఘమైన, పటిష్టమైన కసరత్తు చేశామన్నారు. ఎంతోమంది అశావాహులు ఉన్నా కష్టపడ్డ వారికి న్యాయం చేయాలనే అంశం ప్రాతిపదికగా ఎంపిక చేశామని వివరించారు.



పార్టీ కోసం చేసిన పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా ఈ ఎంపికలు జరిగాయని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో సరైన వ్యక్తికి సరైన చోట టిక్కెట్ అనే విషయంలో అనుసరించిన విధానం మంచి ఫలితాన్ని ఇచ్చిందని తెలిపారు. పదవుల విషయంలో కూడా అదే సూత్రాన్ని అవలంభించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ దాష్టీకాలను ఎదుర్కొని ఐదేళ్లు ధైర్యంగా నిలబడిన వారికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చామని వెల్లడించారు. కేసులు, దాడులు, వేధింపులకు గురైన వారిని గుర్తుపెట్టుకుని గౌరవించామన్నారు. ఎన్ని సవాళ్లు వచ్చినా నిలబడి పోరాటం చేసిన వారికి, మహిళలు, యువతకు అవకాశాలు కల్పించామని మిగతా 2లో

5వ తరగతి విద్యార్థి అనుమానాస్పద మృతి

- డిఇఒ విచారణ

ప్రజాశక్తి-పీలేరు/ కెవి పల్లి (అన్నమయ్యజిల్లా)

అన్నమయ్య జిల్లా కెవి పల్లి మండలం, గ్యారంపల్లి గురుకుల పాఠశాల విద్యార్థి ఎవరూ లేని సమయంలో హాస్టల్‌లో అనుమానాస్పద మృతి చెందాడు. ఆ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రిన్సిపల్, వార్డెన్ చెబుతున్నారు. విద్యార్థి మృతికి ప్రిన్సిపల్, వార్డెన్ కారణమంటూ తల్లిదండ్రులతో కలిసి విద్యార్థి సంఘాలు ధర్నాకు దిగాయి. విద్యార్థులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తిరుపతి జిల్లా, చిన్నగొట్టిగల్లు మండలం, చిన్న పుట్టిల్లు దిగువవీధికి చెందిన కృష్ణమూర్తి, వాణి కుమారుడు రెడ్డి మోక్షిత్ (10) గ్యారంపల్లిలోని గురుకుల పాఠశాలలో ఈ ఏడాదే ఐదో తరగతిలో చేరాడు. అక్కడే హాస్టల్‌లో ఉంటున్నాడు. రోజులాగే ఆదివారం ఉదయం ఆరు గంటలకు రోల్‌కాల్‌లో విద్యార్థులందరూ ఒక చోట చేరారు. తరువాత రూమ్‌కు వెళ్లిన రెడ్డిమోక్షిత్ మంచానికి టవల్తో ఉరేసుకొని ఉన్నారు. గుర్తించిన సహ విద్యార్థులు విషయాన్ని ఉపాధ్యాయులకు చెప్పారు. విద్యార్థిని వారు పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే బాలుడు మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు, బంధవులకు స్కూల్ యాజమాన్యం ఆలస్యంగా తెలిపింది. వారు ఆస్పత్రికి చేరుకుని మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రోల్‌కాల్ సందర్భంగా అందరు విద్యార్థులతోపాటు తమ కుమారుడు వచ్చాడా, ఒక వేళ వచ్చి ఉంటే అందరికంటే ముందు హాస్టల్‌కు వెళ్లి ఉరివేసుకోవడానికి కారణ మేంటని ప్రశ్నిం చారు. రాయచోటి ఆర్‌డిఒ శ్రీనివాస్, డిఇఒ సుబ్రమణ్యం సంఘటనా స్థలానికి చేరుకుని ఈ ఘటనపై ఆరా తీశారు. హత్య అని నిర్ధారణ అయితే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కెవిపల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం కూడా పాఠశాలకు వచ్చి విచారణ చేపట్టారు.

విద్యార్థి రెడ్డి మోహిత్

ప్రిన్సిపల్, వార్డెన్ లే కారణం : విద్యార్థి సంఘాలు

విద్యార్థి మతికి పాఠశాల ప్రిన్సిపల్, వార్డెన్‌లే కారణం అని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి విద్యార్థి బంధువులతో కలిసి విద్యార్థి సంఘాల నాయకులు పీలేరు ప్రభుత్వాస్పత్రి ఆవరణలో ధర్నా చేశారు. ఈ ఘటనపై విచారణ చేపట్టి విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశ్వారు. ఈ మేరకు ఆర్‌డిఒ శ్రీనివాస్‌కు విజ్ఞప్తి చేశారు. ఆర్‌డిఒ స్పందిస్తూ విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

104 ఉద్యోగుల ఆందోళనలతో హోరెత్తిన కలెక్టరేట్లు

- ఉద్యోగ భద్రత కల్పించాలి
- 104 వాహనాలను ప్రభుత్వమే నిర్వహించాలి

రాజమహేంద్రవరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న 104 సిబ్బంది

ప్రజాశక్తి- యంత్రాంగం

104 వాహనాలను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రంలోని 104 ఉద్యోగులు ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగారు. కలెక్టరేట్ల వద్ద ధర్నా, నిరసన దీక్షలు చేపట్టారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగులను అరబిందో యాజమాన్యం బానిసలుగా చూస్తోందని వక్తలు విమర్శించారు. సమస్యల పరిష్కారానికి గత నెల రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం, అరబిందో యాజమాన్యం స్పందించడం లేదన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వారి పోరాటానికి సిఐటియు నాయకులు సంఘీభావం తెలిపారు. అమలాపురంలో 104 ఉద్యోగుల ధర్నాకు పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు హాజరై మద్దతు తెలిపారు. 104 ఉద్యోగులను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని, వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. భీమవరంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద 104 ఉద్యోగుల ధర్నా చేశారు. పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి బి.గోపీమూర్తి హాజరై మద్దతు తెలిపారు. ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కాకినాడలో 104 ఉద్యోగులు నిరసన దీక్ష చేపట్టారు. 104 ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేట్ల రాంబాబు ఈ దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. 104 అంబులెన్సుల నిర్వహణ పేరుతో ఇప్పటి వరకు అరబిందో సంస్థకు ఒక్కొక్క వాహనానికీ రూ.1.20 లక్షలు చెల్లించారన్నారు. ఒక్కొక్క వాహనానికీ అయిన ఖర్చు రూ.60 వేలు మాత్రమేనని తెలిపారు. మిగిలింది రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు, కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్లిందని విమర్శించారు. రాష్ట్రానికి 104 నిర్వహణ భారంగా మారకుండా ప్రభుత్వమే నేరుగా నిర్వహించి ప్రజాధనాన్ని సద్వినియోగం చేయాలని కోరారు. యాజమాన్యం చెల్లించాల్సిన పిఎఫ్ సొమ్ము సైతం ఉద్యోగుల జీతాలు నుంచే మినహాయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా పది శాతం ఇంక్రిమెంట్ చెల్లించాల్సి ఉన్నా, అరబిందో యాజమాన్యం చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. 2009 నుంచి 2016 వరకు ప్రభుత్వమే 104 నిర్వహించిందని గుర్తు చేశారు. దీనికి ముందు కలెక్టరేట్ నుంచి జిల్లా పరిషత్తు సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఆశా వర్కర్లు, మెడికల్ రిప్రజెంటేటివ్‌లు మద్దతు తెలిపారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో ధర్నా మిగతా 2లో

స్మారక స్థూపానికి సెల్యూట్ చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

పోలీసులను బెదిరిస్తే కఠిన చర్యలు

- జగన్‌పై సుమోటోగా కేసు
- అటవీ శాఖ అమరవీరుల సంస్మరణ సభలో పవన్ కల్యాణ్

3

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల డిమాండ్ల సాధనకు
రాష్ట్రవ్యాప్త ఆందోళన

- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు, పోరాటాలు చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర సదస్సు తీర్మానించింది. విజయవాడ ఎంబివికెలో ఆదివారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె నాగభూషణ అధ్యక్షతన రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సదస్సు పలు తీర్మానాలు చేసింది. నవంబరు 20న స్థానిక మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్‌లకు రాయబారాలు, కౌన్సిల్ సమావేశాలు సందర్భంగా సామూహిక రాయబారాలు, ఈ నెలాఖరున జిల్లా సదస్సులు, మంత్రులు ఇతర ప్రజా ప్రతినిధులకు రాయబారాలు నిర్వహించాలని సదస్సు ఏకగ్రీవంగా తీర్మానించింది. డిసెంబరు 2, 3 తేదీల్లో మున్సిపల్ కార్యాలయాల వద్ద ధర్నాలు, డిసెంబరు 4, 5, 6 తేదీల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లకు రాయబారాలు, డిసెంబరు 16న కలెక్టర్లకు సామూహిక రాయబారాలు నిర్వహించాలని సదస్సు తీర్మానించింది. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే పోరాటం ఉధృతం చేయాలని పిలుపునిచ్చింది.

సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి పరిష్కారానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీల పక్షాన తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల జీవితాల్లో మార్పురావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో పారిశుధ్య కార్మికులతో పాటు ఇంజినీరింగ్ కార్మికులు తమ ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలందించారన్నారు. వాటర్ సెక్షన్, స్ట్రీట్ లైటింగ్, టౌన్‌ప్లానింగ్, వెటర్నరీ, మెకానిక్‌లు, మొక్కల పెంపకం విభాగాల్లో పనిచేసే కార్మికులు అత్యంత ప్రమాదకరమైన విధులు నిర్వహిస్తుంటారని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు కూడా పారిశుధ్య కార్మికులతో సమానంగా జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విజయవాడలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న లక్ష్మణరావు

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. గత వైసిపి పాలనలో ఇంజినీరింగ్ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వస్తే ఇంజినీరింగ్ కార్మికులకు ఆదుకుంటామని, జీతాలు పెంచుతామని నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా హామీనిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. శాసనసభ సమావేశాల్లో ఇంజినీరింగ్ కార్మికుల వేతనాలు పెంపుతోపాటు పారిశుధ్య కార్మికులకు చెల్లిస్తున్న జిఓ ప్రకారం జీతాలు చెల్లించేలా నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. శ్రామిక మహిళా రాష్ట్ర సమన్వయ కమిటీ కన్వీనరు కె ధనలక్ష్మి మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ కార్మికుల పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతునిస్తుందన్నారు. ఈ సదస్సులో ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి ఎస్ జ్యోతిబసు, ఉపాధ్యక్షులు ఎన్‌వై నాయుడు, కార్యదర్శి ముత్యాలరావు, రాష్ట్ర నాయకులు ఎన్ బలరామ్, సుబ్బారాయుడు, భాస్కరాచారి, టి చిన్నా, పి శ్రీనివాసరావు, షేక్ అల్లాభక్షు, బి శ్రీనివాసరావు, సంజీవరాయుడు, జుబేరా, డి ప్రభాకర్, ఆనందరావు, అరవింద్, మల్లు రఘు, నక్కా అరుణ్‌కుమార్, నాగరాజు ప్రసంగించారు.

కమ్యూనిస్టు ఉద్యమాలకు పూర్వ వైభవం

సిపిఎం శ్రీకాకుళం జిల్లా మహాసభలో బి తులసీదాస్

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

ఉద్యమాలకు వారసత్వంగా ఉన్న సిక్కోలు ప్రాంతంలో మళ్లీ కమ్యూనిస్టు ఉద్యమాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పలాస వేదికగా జరుగుతున్న మహాసభ దోహదపడుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్ అన్నారు. ఆదివారం పలాసలో సిపిఎం శ్రీకాకుళం జిల్లా 18వ మహాసభలో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ఉద్దానం ప్రాంతంలో కష్టజీవుల కోసం ఎందరో త్యాగధనులు పనిచేశారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు ఉద్యమాలపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధం విధించి ఈ ప్రాంతాన్ని ఒక జైలుగా అప్పట్లో మార్చేసిందన్నారు. ఎమర్జెన్సీ కాలం తర్వాత తన శక్తినంతటినీ కూడదీసుకుని కమ్యూనిస్టులు నిలదొక్కుకున్నారని వివరించారు. మతతత్వానికి, కార్పొరేట్ల దోపిడీకి వ్యతిరేకంగా ఏకకాలంలో పోరాడితేనే వామపక్ష ప్రజాతంత్ర ఐక్య సంఘటన సాధించగలమని పేర్కొన్నారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో మోడీ, బిజెపి ప్రాబల్యాన్ని తగ్గించడంలో సిపిఎం, వామపక్షాలు కృషి చేశాయన్నారు. మిత్రపక్షాలపై ఆధారపడి పాలన సాగిస్తున్న మోడీ... అనేక విషయాల్లో వెనక్కి తగ్గుతున్న పరిస్థితి కనిపిస్తోందన్నారు. ఇదే సమయంలో కరుడుగట్టిన హిందూత్వ అంశాన్ని గట్టిగా అమలు చేయడానికి, ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు, మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల్లో గట్టెక్కేందుకు కుయుక్తులు పన్నుతున్నారని విమర్శించారు. మన రాష్ట్రంలో గతంలో కంటే ప్రస్తుతం మతతత్వ ప్రమాద ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మత ఉద్రిక్తతలను ఏ సమయంలోనైనా అందిపుచ్చుకునే కుట్రకు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ప్రయత్నాలు సాగిస్తున్నాయన్నారు. మతతత్వ, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా విశాల ఉద్యమాన్ని నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. రాష్ట్రంలో యాంటీ బిజెపి స్పేస్‌ను ఉపయోగించుకుని సిపిఎం, వామపక్షాలు బలపడేందుకు ప్రయత్నించాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం... రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి అనేక సంస్కరణల అమలుకు ప్రయత్నిస్తోందన్నారు. విద్యుత్ సంస్కరణల ఫలితంగానే రాష్ట్రంలో ప్రజలపై విద్యుత్ భారాలు పడుతున్నాయని తెలిపారు. ఈ నెల 20న వామపక్షాల ఆధ్వర్యాన చేపట్టనున్న ఆందోళనల్లో ప్రజలు భాగస్వామ్యమయ్యేలా వారిలో స్ఫూర్తిని నింపాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు తామాడ సన్యాసిరావు హాజరై సౌహార్ద సందేశం ఇచ్చారు. జిల్లా సమాగ్రాభివృద్ధి కోసం ఈ మహాసభలో తీర్మానం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తులసీదాస్, వేదికపై వి.శ్రీనివాసరావు తదితరులు

నూతన కార్యదర్శిగా డి గోవిందరావు

సిపిఎం శ్రీకాకుళం జిల్లా కమిటీ 13 మందితో ఎన్నికైంది. కార్యదర్శిగా డి.గోవిందరావు, కార్యదర్శివర్గ సభ్యులుగా బి.కృష్ణమూర్తి, కె.మోహనరావు, జి.సింహాచలం, పి.తేజేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

ప్లాంట్లు, టెర్మినల్స్ ప్రైవేట్‌కు అప్పగించొద్దు

- ఆయిల్, గ్యాస్ వర్కర్ల యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆయిల్, గ్యాస్ ప్లాంట్లు, టెర్మినల్స్‌ను ప్రైవేట్‌కు అప్పగించొద్దని ఆయిల్ అండ్ గ్యాస్ సెక్టార్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. యూనియన్ తెలుగు రాష్ట్రాల ఉమ్మడి సదస్సు విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగింది. కాంట్రాక్టు కార్మికులకు ప్రత్యేక వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, బోనస్, పిఎఫ్, ఇఎస్‌ఐపై సీలింగ్ ఎత్తివేయాలని సమావేశం తీర్మానించింది. డ్రైవర్లకు ఉరితాడు అయిన భారతీయ న్యాయ సంహిత సెక్షన్‌లను రద్దు చేయాలని, కేరళలోగా కాంట్రాక్టు విధానం రద్దు చేసి వేతనాలు కార్మికులకు ఇవ్వాలని, డ్రైవర్లు, క్లీనర్లకు పిఎఫ్, ఇఎస్‌ఐ, బోనస్‌లను అమలు చేయాలని తీర్మానించింది. యూనియన్ నాయకులు పి రాజశేఖర్ అధ్యక్షత జరిగిన సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ.. ఆయిల్, గ్యాస్ రంగంలోని అన్ని సెక్షన్ల కార్మికులూ ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

పెట్రోలియం, గ్యాస్ వర్కర్స్ ఫెడరేషన్ ఆలిండియా ఉపాధ్యక్షులు బి బాలగోపాలన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగం ఆయిల్ సంస్థలను ప్రైవేటీకరణ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాల నుంచి కాపాడుకోవాలని తెలిపారు. కార్మికులకు ప్రత్యేక వేతన జిఓలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పిఎఫ్, ఇఎస్‌ఐ, బోనస్‌లపై ఉన్న సీలింగ్‌కు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని కోరారు. కార్మిక సంఘాలు లేని దేశంగా చేసి కార్మికులను కార్పొరేట్లకు బానిసలుగా మార్చాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని పిజిడబ్ల్యూఎఫ్ఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీ రంజీ అజీ అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు తెలంగాణ ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ చంద్రశేఖర్, గణేష్, సంపత్, గ్యాస్ సెక్టార్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాసరెడ్డి, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు వైద్యశాలకు యల్లాప్రగడ పేరు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఏలూరు వైద్య కళాశాలకు ప్రఖ్యాత శాస్త్రవేత్త యల్లాప్రగడ సుబ్బారావు పేరును రాష్ట్ర ప్రభుత్వం పెట్టింది. ఇందుకు సంబంధించిన జిఓ 137ను వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు ఆదివారం విడుదల చేశారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ యల్లాప్రగడ పేరును ఖరారు చేసిన సిఎం చంద్రబాబు, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

సీ ప్లేన్ చంద్రబాబు పబ్లిసిటీ స్టంట్

- వైసిపి అధినేత జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో సీ ప్లేన్‌తో అభివృద్ధి జరిగిపోయినట్లు సిఎం చంద్రబాబు పబ్లిసిటీ స్టంట్ చేస్తున్నారని వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సీ ప్లేన్ ఇప్పటిది కాదని, 114 ఏళ్ల కిందటే 1910లో నడిచిందని 'ఎక్స్'లో వెల్లడించారు. మన దేశంలో కేరళలో 2013లో ప్రారంభించినప్పటికీ అనంతరం నిలిపివేశారన్నారు. 2020 నుంచి గుజరాత్‌లో ఈ సర్వీసులు నడవటం మొదలైనా అక్కడా పలుమార్లు నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రతి రాష్ట్రంలోనూ అనేక రిజర్వాయర్లు, డ్యామ్‌లు ఉన్నాయని, మరి ఎందుకు ఆయా రాష్ట్రాల్లో ఇలాంటి ప్రయోగాలు కొనసాగడం లేదని ప్రశ్నించారు. ఆపరేషన్స్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాంకేతిక సమస్యలు, ప్రయాణికుల భద్రతాపరమైన అంశాలతోపాటు నిర్వహణ భారం దీనికి ప్రధాన కారణమన్నారు. సంపద సృష్టించడమంటే ప్రభుత్వ రంగంలో పోర్టులు నిర్మించి ప్రభుత్వానికి ఆదాయం కల్పించడం, మెడికల్ కళాశాలలు నిర్మించి ఉచితంగా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిచడం వంటి కార్యక్రమాలని పేర్కొన్నారు.

జగన్ ట్వీట్ అబద్ధాల పుట్ట : పల్లా

జగన్ ట్వీట్ అబద్ధాల పుట్ట అని, ఆత్మ విమర్శ మాని, పరనిందల్లో మునిగి తేలుతున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ అన్నారు. 2004 రూ.2 కోట్ల లోపు ఆస్తి ఉన్న జగన్ ఇప్పుడు రూ.లక్షల కోట్లు ఎలా సంపాదించారని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రశ్నించారు. సిఎం చంద్రబాబు కుటుంబం 35 ఏళ్లుగా ఒకే ఒక్క పరిశ్రమ నడుపుతూ లక్షలాది మంది పాడి రైతులకు, వినియోగదారులకు నమ్మకమైన సేవ చేస్తున్నారని తెలిపారు. 38 కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్న జగన్ కోర్టు వాయిదాలకు హాజరైతే జైలుశిక్ష పడే అవకాశం ఉందన్నారు.

పొలిటికల్ గవర్నెన్స్‌లో భాగంగా ఎంపికలు

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చే ఏకైక పార్టీగా టిడిపి నిలుస్తుందని తెలిపారు. చాలా మంది బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులు, గ్రామ, వార్డు అధ్యక్షులకు రాష్ట్ర స్థాయి పదవులు ఇచ్చామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లోనూ మరిన్ని పదవులు ఇస్తామని వెల్లడించారు. ఐదేళ్లుగా పార్టీ కార్యక్రమాల నిర్వహణలో, మెంబర్‌షిప్ కార్యక్రమంలో, పార్టీ నిర్దేశించిన ఇతర లక్ష్యాలను చేరుకున్న వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చామన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే మారుమూల గ్రామంలో ఉన్న వారికీ పదవి లభిస్తుందనేది ఈ పోస్టుల ద్వారా మరోసారి అందరికీ అర్థమైందన్నారు. ఇంకా చాలా మంది పార్టీ కోసం శ్రమించారని, పనిచేసిన వారికి న్యాయం చేసే క్రమంలో జరిగిన తొలి ఎంపికల్లో అవకాశం పొందారని నాయకులనుద్దేశించి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇతరులకు కూడా తగిన విధంగా అవకాశాలు కల్పించి, గౌరవిస్తామని వివరించారు. ఇంకా చాలా మందికి కార్పొరేషన్ల డైరెక్టర్లుగా, ఇతర పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు. పదవులు వచ్చిన నాయకులు, యువత రెండేళ్ల పదవీ కాలాన్ని సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. సింపుల్ గవర్నమెంట్, ఎఫెక్టివ్ గవర్నెన్స్ అనే తమ నినాదాన్ని గుర్తుపెట్టుకుని ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. పదువులు వచ్చిన వారు ప్రజలతో మరింత సౌమ్యంగా, గౌరవంగా ఉండాలని, అహంకారం, హడావుడి కనిపించకూడదని సూచించారు.

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

(మొదటిపేజీ తరువాయి)

సరఫరా చేయడం, టిఎ జిఓ అమలు చేయాలని, అంగన్‌వాడీలకు పెన్షన్ పంపిణీ, బిఎల్‌ఓ విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని ఈ సందర్భంగా తీర్మానించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆలిండియా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎఆర్ సింధు మాట్లాడుతూ.. ఐసిడిఎస్‌ను ప్రభుత్వ విభాగంగా గుర్తించాలని, బడ్జెట్‌లో తగినంత నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేటికీ దేశంలో 80 శాతం మంది ప్రజలు పేదరికంలో ఉన్నారని, వారిలో 70 నుంచి 80 శాతం మంది పోషకాహార లోపం సమస్యతో బాధపడుతున్నారని చెప్పారు. ప్రపంచ ఆకలి సూచీలో భారత్ స్థానం దిగజారటమే ఇందుకు నిదర్శనమన్నారు. అంగన్‌వాడీ వ్యవస్థను పథకంగా కొనసాగించడమే ఈ దుస్థితికి కారణమని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఈ పథకానికి తగినంత నిధులివ్వకుండా నిర్వీర్యం చేయడంతోపాటు, ప్రైవేటీకరణకు చర్యలు చేపట్టిందన్నారు. సాంకేతికతను వినియోగించి అంకెల గారడీ చేసి వాస్తవ పరిస్థితి మరుగుపరుస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది అక్టోబరు 2 నుంచి సంవత్సరం పాటు ఐసిడిఎస్ స్వర్ణోత్సవాల సందర్భంగా పలు ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. ఈ నెల 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐసిడిఎస్‌ను కాపాడుకోవాలనే నినాదంతో ఆందోళనలు చేయనున్నట్లు చెప్పారు. గుజరాత్ హైకోర్టు అంగన్‌వాడీలను 3, 4 తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆదేశాలిచ్చిందన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ.. 42 రోజుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వేదాంత, అక్షయపాత్ర సంస్థలు కోడి గుడ్డు పెడతారా? అని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా 10 కోట్ల మందికి సేవ చేసే పథకం ఐసిడిఎస్‌గా పేర్కొన్నారు. అనేక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో కార్మికులు కనీస వేతనం లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వీరందరికీ కనీస వేతన చట్టం అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ సమస్యలను ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో చర్చించేందుకు వాయిదా తీర్మానాన్ని సమర్పించినట్లు చెప్పారు. అంగన్‌వాడీలకు గతంలో కేంద్రం 90 శాతం నిధులు సమకూర్చేదని, ఇప్పుడు ఆ వాటాను 60 శాతానికి కుదించిందని తెలిపారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కె ధనలక్ష్మి, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి పాల్గొని ప్రసంగించారు. సదస్సుకు యూనియన్ అధ్యక్షులు జి బేబీరాణి అధ్యక్షత వహించారు.

హోరెత్తిన కలెక్టరేట్లు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు సిఐటియు నాయకులు, ఎల్‌ఐసి యూనియన్ నాయకులు సంఘీభావం తెలిపారు. విశాఖలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. అనకాపల్లిలో సిఐటియు కార్యాలయం నుంచి నెహ్రూ చౌక్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఏలూరు, ఒంగోలు, కడప, రాజమహేంద్రవరం, గుంటూరు, కర్నూలు, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం కలెక్టరేట్ల వద్ద, నర్సరావుపేటలో ధర్నా చౌక్ వద్ద ధర్నా చేశారు. నంద్యాలలో బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు.

జనగణనపై మీనమేషాలు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయి. పునర్విభజన తర్వాత వాటి సంఖ్య 130కి పెరగవచ్చు. అదే సమయంలో తమిళనాడు, కేరళ రాష్ట్రాలు 16 స్థానాలు కోల్పోవచ్చు.

ప్రాంతీయ అసమానతల మాటేమిటి?

పునర్విభజనపై నిర్ణయం తీసుకునేందుకు ఓ కమిషన్ ఉంటుంది. అందులో అన్ని పార్టీల ప్రతినిధులు ఉంటారు. సభ్యుల సలహాలు, సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని డి లిమిటేషన్ కమిషన్ నిర్ణయం తీసుకుంటుంది. అదే ఫైనల్. దాని ఆదేశాలను కోర్టులో సవాలు చేయడానికి కూడా వీలు లేదు. అయితే ప్రాంతీయ అసమానతలపై చర్చ జరగాలని పలువురు నిపుణులు కోరుతున్నారు. అయితే, రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటారా అనేది కూడా అనుమానమే. ప్రస్తుతం దేశంలో సగం రాష్ట్రాలు ఎన్డీయే పాలనలో ఉన్నాయి. కాబట్టి దీనిని మోడీ ప్రభుత్వం బుల్డోజ్ చేసినా చేయొచ్చు.

కులగణనకు పెరుగుతున్న డిమాండ్

1951 తర్వాత కేవలం ఎస్సీ, ఎస్టీల జనాభాను మాత్రమే లెక్కించారు తప్ప మిగిలిన కులాల సమాచారాన్ని సేకరించలేదు. అది కూడా చట్టసభలలో వారి స్థానాలను నిర్ణయించడానికే. ఈ నేపథ్యంలో సమగ్ర కులగణన జరపాలన్న డిమాండ్ పెరుగుతోంది. బీహార్‌లో ఇప్పటికే కులగణన జరగగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కూడా ఆ బాట పట్టాయి. కర్నాటకలో కులగణన జరిగినా ఆ సమాచారం ఇంకా విడుదల కాలేదు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టే విషయంలో ప్రభుత్వం ఇంకా ఓ నిర్ణయానికి రాలేదు. ఉప కులాల విషయంలో కూడా సందిగ్ధత కొనసాగుతోంది.

రాజ్యాంగ సవరణలు అవసరం

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తయితే పార్లమెంటులో మహిళలకు కల్పించే రిజర్వేషన్లపై స్పష్టత వస్తుంది. 2029 సార్వత్రిక ఎన్నికలలో మహిళలకు కేటాయించే స్థానాలపై ప్రభుత్వం 2027-28లో ఓ నిర్ణయానికి రావచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇక జమిలి ఎన్నికల విషయానికి వస్తే అది పునర్విభజన ప్రక్రియ కంటే సంక్లిష్టమైనది. ఎందుకంటే జమిలి ఎ న్నికలు జరపాలంటే ఐదు రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుంది. అయితే అందుకు అవసరమైన సంఖ్యాబలం ప్రస్తుతం ప్రభుత్వానికి లేదు.

గుర్రపుడెక్కతో గృహోపకరణాలు

- రాష్ట్రంలో తొలిసారిగా బందరు మండలం చిన్నాపురంలో మహిళలకు శిక్షణ

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

డెల్టా ప్రాంతంలోని కాలువలు, డ్రెయిన్లు, చెరువులు, గుంతల్లో విస్తారంగా అల్లుకుపోయి నీటిపారుదలకు గుర్రపుడెక్క తీవ్ర ఆటంకంగా మారుతోంది. దీని తొలగింపులో చిన్నపాటి నిర్లక్ష్యం ప్రదర్శించినా వేలాది ఎకరాల్లో పంట ముంపునకు గురవుతుంది. నివారణకు ఏటా ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది. ఇంతటి సమస్యాత్మకంగా ఉన్న గుర్రపుడెక్కతో ఇప్పుడు గృహోపకరణాలు, ఆలంకరణ సామగ్రి ఉత్పత్తులు తయారవుతున్నాయి. రాష్ట్రంలోనే తొలిసారిగా కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం చిన్నాపురం గ్రామం దీనికి వేదికైంది. శనివారం మచిలీపట్నం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో జరిగిన ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కార్యక్రమం సందర్భంగా లేపాక్షి స్టాల్‌లో గుర్రపుడెక్కతో తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించారు. ఇవి చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పర్యావరణ స్పృహ పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని వీటిని తయారు చేస్తున్న మహిళలు చెబుతున్నారు.

40 మంది మహిళలకు శిక్షణ

గతంలో ఈత, వెదురుతో బుట్టలు అల్లిన అనుభవం కలిగి, గుర్రపుడెక్క ఉత్పత్తుల తయారీకి ఉత్సాహం చూపిన 40 మంది మహిళలను లేపాక్షి గుర్తించింది. రెండు నెలల శిక్షణ కాలంలో వారికి నెలకు రూ.7,500 చొప్పున స్టైఫండ్ ఇస్తున్నారు. ఈ ఉత్పత్తుల తయారీపై అవగాహన ఉన్న అస్సాం రాష్ట్రం దూబ్రా జిల్లాకు చెందిన ప్రధానమంత్రి అవార్డు గ్రహీత రీటాదాస్ పర్యవేక్షణలో పంకజ్‌దేకా, బిపుల్ కొవిత్... మహిళలకు శిక్షణ ఇస్తున్నారు. నెల రోజుల శిక్షణలో ఇప్పటికే కొన్ని ఉత్పత్తులు తయారు చేశారు. టోపీలు, బుట్టలు, ఆహార ప్లేట్లు కింద వేసే చాపలు, మహిళల హ్యాండ్ బ్యాగ్‌లు, రోజువారీ అవసరమైన బ్యాగ్‌లు స్టాల్‌లో ప్రదర్శించారు. సోఫాలు, చిన్నపాటి టేబుల్స్, నైట్ ల్యాంప్ స్టాండ్‌లు, టీపాయ్ ఉత్పత్తులు తయారు చేస్తామని చెపుతున్నారు.

గుర్రపుడెక్కతో గృహోపకరణాలను తయారు చేస్తున్న మహిళలు

గుర్రపుడెక్కను తయారు చేసుకోవడం ఇలా

కాలువలు, డ్రెయిన్లు, చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కను ముందుగా తొలగించి ఒడ్డుకు చేర్చుకోవాలి. వారం నుంచి తొమ్మిది రోజుల వరకు ఎండ బెట్టాలి. ఇలా ఎండిన డెక్క కాడను ఫ్లట్టర్ (ఎఫ్‌ఎల్‌ఎటిఇఆర్) మిషన్‌లో రోల్ చేసి ఉత్పత్తుల అల్లికకు అనుగుణంగా మార్చుకోవాలి. గుర్రపుడెక్కను తీసి ఒడ్డుకు చేర్చడం, ప్రాసెస్ ప్రక్రియపై మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు.

ఉత్పత్తుల ధరలు

నాణ్యతను అనుసరించి ఉత్పత్తుల ధర ఉంటుందంటున్నారు. టోపీ రూ.300, ప్లేట్ మ్యాట్‌లు రూ.150, హ్యాండ్ బ్యాగ్ పెద్దది రూ.900, తయారవ్వడానికి అయ్యే సమయం, ముడి సరుకు పెట్టుబడి ఖర్చును అనుసరించి ఇలా ఒక్కో వస్తువుకు ఒక్కో ధర నిర్ణయించి విక్రయిస్తున్నట్లు శిక్షకులు తెలిపారు.

ఉత్పత్తులకు అంతర్జాతీయంగా డిమాండ్

అభివృద్ధి చెందిన దేశాల్లో పర్యావరణ స్పృహ పెరిగింది. ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గిస్తున్నారు. ఆస్ట్రేలియా, జర్మనీ, జపాన్, ఇటలీ దేశాల్లో ఈ తరహా ఉత్పత్తులకు ఎక్కువ డిమాండ్ ఉంది. లేఫాక్షి హ్యాండీ క్రాఫ్ట్ బజార్లలోనూ అందుబాటులో ఉంచుతాం.

-రీటా దాస్, శిక్షకురాలు, అస్సాం

మరో 50 నియోజకవర్గాలకు కాంగ్రెస్ సమన్వయకర్తల నియామకం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా రెండవ విడతలో 50 నియోజకవర్గాలకు సమన్వయకర్తలను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల నియమించారు. ఈ మేరకు ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. తొలి విడతలో ఈ నెల 2న 62 నియోజక వర్గాలకు సమన్వయకర్తలను నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. తాజా నియామకాలతో ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 112 నియోజకవర్గాలకు సమన్వయకర్తలు నియమించినట్లయ్యింది. మిగిలిన నియోజకవర్గాలకు మరో విడతలో సమన్వయకర్తలను నియమించనున్నట్లు షర్మిల తెలిపారు.

కెనడా రాయబార కార్యాలయం వద్ద హిందూ-సిక్కు గ్లోబల్ ఫోరమ్ ఆందోళన

న్యూఢిల్లీ : కెనడాలో ఇటీవల హిందూ ఆలయాలపై దాడులను ఖండిస్తూ న్యూఢిల్లీలో ఆ దేశ రాయబార కార్యాలయం వద్ద హిందూ-సిక్కు గ్లోబల్ ఫోరమ్ సభ్యులు ఆదివారం ఆందోళనకు దిగారు. పోలీసులు వీరిని అడ్డుకున్నారు. రాయబార కార్యాలయం వైపునకు మార్చ్‌గా వెళుతున్న ఫోరం సభ్యులను తీన్ మూర్తి మార్గ్‌లో పోలీసులు బారికేడ్లతో నిరోధించారు.

ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షులు తర్విందర్ సింగ్ మార్వా మాట్లాడుతూ హిందూ, సిక్కులే లక్ష్యంగా దాడులు జరగడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఈ ఆందోళనలు సందర్భంగా రాయబార కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. అదనపు సిబ్బందిని మోహరించారు.

అర్ష్ దల్లాను అరెస్టు చేసిన కెనడా పోలీసులు

నిషేధిత ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్ (కెటిఎఫ్)తో సంబంధం ఉన్న అర్ష్ దల్లాను కెనడా పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల కెనడాలోని అంటారియో ప్రావిన్స్‌లో ఒక కాల్పుల ఘటన కేసులో ఇద్దరు వ్యక్తులను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ఒకరిని ఉగ్రవాది అర్ష్‌దీప్ సింగ్ గిల్ అలియాస్ అర్ష్ దల్లాగా గుర్తించారు. ఈ కేసును వేగంగా దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పంజాబ్‌లో హత్యలు, టెర్రర్ ఫైనాన్సింగ్, దోపిడీలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అర్ష్ దల్లాను గత ఏడాది జనవరిలో భారత ప్రభుత్వం ఉగ్రవాదిగా గుర్తించింది. డ్రగ్స్ అక్రమ రవాణా, ఆయుధాల స్మగ్లింగ్‌లోనూ అర్ష్‌దల్లా ప్రమేయం ఉందని కేంద్ర హోం శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది.

'ఉక్కు'పై టిడిపి కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి

- సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు ఎస్ పుణ్యవతి

ధర్నాలో మాట్లాడుతున్న పుణ్యవతి

ప్రజాశక్తి - గాజువాక (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించి టిడిపి కూటమి ప్రభుత్వంలోని చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమాధానం చెప్పాలని సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు ఎస్ పుణ్యవతి డిమాండ్ చేశారు. ప్లాంట్ ప్రయివేటీకరణ కుట్రలు జోరుగా సాగుతుంటే వారిద్దరూ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్ కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలని, ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడపాలని, సెయిల్‌లో విలీనం చేయాలని, సొంత గనులు కేటాయించాలని, కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు ఆపాలని, నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ స్టీల్ ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పాత గాజువాక జంక్షన్‌లో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఆదివారం ధర్నా నిర్వహించారు. వారినుద్దేశించి పుణ్యవతి మాట్లాడుతూ ఉక్కు ఉద్యోగుల ధర్నాలో చంద్రబాబు కూర్చోవాలని, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కూడా స్పందించాలని కోరారు. ఉక్కు పరిరక్షణ పోరాటం మొదలై నాలుగేళ్లకు చేరుతోందని, ఇదో చారిత్రిక పోరాటమని అన్నారు. ఉక్కు పోరాటాన్ని ప్రజా ఉద్యమంగా మలచాలన్నారు. సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు ఎన్ని కుట్రలు జరిగినా పోరాటాలతో అడ్డుకుంటూ వచ్చామని తెలిపారు. తాజాగా కాంట్రాక్టు కార్మికుల తొలగింపునకు, విఆర్ఎస్ పేరిట పర్మినెంట్ ఉద్యోగులను కుదించేందుకు కుట్రలు సాగుతున్నాయన్నారు. 2500 మందిని వేరొకచోటుకు బదిలీ చేయాలని చూస్తున్నారని తెలిపారు. ప్లాంట్‌ను కార్పొరేట్లకు కట్టబెడితే చూస్తూ ఊరుకోబోమన్నారు. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి యు రామస్వామి, గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ మాట్లాడుతూ ఉక్కు కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. త్యాగాలతో ఏర్పడ్డ ప్లాంట్‌ను రక్షించుకుంటామని తెలిపారు. పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ నాయకులు కుమార్ మంగళం మాట్లాడుతూ లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ప్లాంట్‌ను అదానీ, అంబానీ వంటి వారికి అప్పగించడం దారుణమన్నారు. వైటి దాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్ రామారావు, శ్రీనివాస్‌రాజు, జి శ్రీనివాసరావు, నమ్మి రమణ, ఎం రాంబాబు, ఐద్వా జిల్లా కార్యదర్శి వై సత్యవతి పాల్గొన్నారు. చిన్నారులు 'మోడీ తాతయ్యా.. ఉక్కు కార్మికులకు జీతాలు చెల్లించండి, స్టీల్‌ప్లాంటును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించండి' అనే ప్లకార్డులు ప్రదర్శించారు.

బాధితులతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్

పేదల గుడిసెలు తొలగించడం అమానుషం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్

ప్రజాశక్తి - హిందూపురం

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణం కొల్లకుంట సమీపంలో పేదల గుడిసెలను అధికారులు తొలగించడం అమానుషమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్ తెలిపారు. కొల్లకుంట పరిధిలోని సిపిఎం కాలనీని రాంభూపాల్ ఆదివారం సందర్శించారు. బాధితులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించినప్పటికీ ఏ ఒక్కరూ స్పందించలేదన్నారు. దీంతో, సొంతింటి కలను సాకారం చేసుకోడానికి 8 నెలల క్రితం సిపిఎం ఆధ్వర్యంలో భూ పోరాటం చేసి ప్రభుత్వ భూమిలో గుడిసెలను వేసుకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అధికారులు ఎవరూ అడ్డు చెప్పకపోవడంతో లక్షలాది రూపాయలు వడ్డీలకు తీసుకొచ్చి ఇళ్ల నిర్మాణాలు చేపట్టారన్నారు. ఉన్నఫలంగా పరాయి దేశస్తులపై దాడి చేసిన విధంగా అధికారులు, పోలీసులు జెసిబిలతో నివాసాలను కూల్చివేశారని, నిరుపేదలను నిరాశ్రయులుగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఇంత జరుగుతున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే బాలకృష్ణ స్పందించి పేదలకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో చలో విజయవాడ చేపట్టి టిడిపి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జడ్‌పి శ్రీనివాసులు, రమణ, బాబావలి, నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

పాత్రికేయులకు సమాజం పట్ల బాధ్యత తప్పనిసరి

- మాజీ ఎడిటర్, సాహితీవేత్త శ్రీనివాస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పాత్రికేయ రంగంలో యాజమాన్యం విధానాలు ఎంత ముఖ్యమో పాత్రికేయులకు సమాజం పట్ల బాధ్యత కూడా అంతే ముఖ్యమని ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్, సాహితీవేత్త కె శ్రీనివాస్ పేర్కొన్నారు. విజయవాడలోని గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అధ్యక్షతన గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. విజయవాడలో సబ్ ఎడిటర్‌గా తన ప్రస్థానం మొదలైందని, తనకు ఈ ప్రాంతంతో ఎంతో అనుబంధం, జ్ఞాపకాలు ఉన్నాయని అన్నారు. వృత్తిపరంగానే కాకుండా సాహిత్యపరంగా, పుస్తక ప్రదర్శన కోసం విజయవాడకు వస్తూ ఎంతో మంది మిత్రులను సంపాదించుకున్నానన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ వాసిగా ఆ ప్రాంతానికి అనుకూలంగా వ్యవహరిస్తానని కొందరు అనుమానం వ్యక్తం చేశారని, విభజన తర్వాత రెండు రాష్ట్రాలకు ఒకే సంపాదకులుగా కొనసాగడంపైనా పలువురు పలు అభిప్రాయాలు వ్యక్తం చేశారని గుర్తుచేసుకున్నారు. పాత్రికేయులు కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని సూచించారు. ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు మాట్లాడుతూ.. సాహితీవేత్తగా, జర్నలిస్ట్, ఎడిటర్‌గా శ్రీనివాస్ తెలుగు ప్రజలందరికీ సుపరిచితులేనన్నారు. జర్నలిస్టులు కష్టసుఖాల్లో పాలుపంచుకున్న శ్రీనివాస్ స్ఫూర్తితో మనమంతా పనిచేయాలన్నారు. ఐజెయు కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు మాట్లాడుతూ.. శ్రీనివాస్ బడుగు, బలహీనవర్గాల పక్షపాతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ అర్బన్ అధ్యక్షులు చావా రవి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కంచల జయరాజ్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు చిగురుపాటి సతీష్, వడ్లమూడి పద్మావతి, వి కృచ్చేవ్, విజయవాడ అర్బన్ కార్యదర్శి డి వెంకటేశ్వరరావు, దాసరి నాగరాజు పాల్గొన్నారు.

పోలీసులను బెదిరిస్తే కఠిన చర్యలు

- జగన్‌పై సుమోటోగా కేసు
- అటవీ శాఖ అమరవీరుల సంస్మరణ సభలో పవన్ కల్యాణ్

ప్రజాశక్తి-గుంటూరు

విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారులను బెదిరిస్తే టిడిపి కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ఐఎఎస్, ఐపిఎస్‌తోపాటు అధికారులకు ఇంకోసారి హెచ్చరికలు వంటివి చేస్తే సుమోటోగా కేసులు పెడతామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. గుంటూరులోలోని అరణ్య భవన్‌లో ఆదివారం జరిగిన అటవీ శాఖ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అధికారులపై ఈగ వాలినా, చిన్న గీత పడినా బెదిరింపులకు దిగినవారే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. సప్త సముద్రాలు అవతల ఉన్నా పట్టుకొస్తామని, రిటైర్డ్ అయినా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఐపిఎస్ అధికారులను లక్ష్యంగా చేసుకొని మాజీ సిఎం జగన్ చేసిన వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరిస్తామన్నారు. 20 ఏళ్ల అధికారంలో ఉంటామంటూ అధికారులను ఇష్టం వచ్చినట్టు ఉపయోగించుకున్నారని, ఘోరమైన తప్పిదాలు చేయించారని విమర్శించారు. రోడ్డు మీద నిరసన తెలిపిన మహిళలపై కూడా హత్యాయత్నం కేసులు పెట్టారన్నారు. తాము ప్రతిపక్షంలో ఉండగా పోలీసులు ఎన్నిసార్లు ఇబ్బందిపెట్టినా బాధ్యతగా వ్యవహరించమని కోరామే తప్ప ఏనాడూ బెదిరిస్తూ మాట్లాడలేదని తెలిపారు. ఆడబిడ్డలపై అఘాయిత్యాలు ఆగాలంటే మన కళ్ల ముందు ఏ ఆడబిడ్డకు అన్యాయం జరిగినా ఆపాలనే సామాజిక స్పృహ అందరికీ ఉండాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే బాలికలకు నిరంతర స్వీయరక్షణ, శిక్షణ అవసరమని పేర్కొన్నారు. ఆడ బిడ్డల సంరక్షణలో ముందుగా చుట్టు పక్కల వారి పర్యవేక్షణ ఉండాలని, పూంచ్ సెక్టార్ మాదిరి విలేజ్ డిఫెన్స్ సిస్టం ఉండాలని తెలిపారు. గత ప్రభుత్వంలో సిఎం పర్యటనల సందర్భంగా ఇష్టానుసారం రోడ్ల పక్కన చెట్లు నరికేశారని, ఈ చర్యలు పర్యావరణ సమతుల్యతను దెబ్బతీశాయన్నారు. ఈ వ్యవహారంలో బాధ్యులపై వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అడవుల రక్షణకు అటవీ అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామన్నారు. గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి, జెడ్పీ చైర్‌పర్సన్ హెనీక్రిస్టీనా, ఎమ్మెల్యేలు నసీర్ అహమ్మద్, గళ్లా మాధవి, బి.రామాంజనేయులు, నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ చిరంజీవి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

స్మారక స్థూపానికి సెల్యూట్ చేస్తున్న పవన్ కల్యాణ్

పలువురు ఐఎఎస్‌ల బదిలీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పలువురు ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ నుంచి వచ్చిన 2006 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన రొనాల్డ్ రోస్ ఇప్పటి వరకు పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్నారు. ప్రస్తుతం ఆయనను ఆర్థికశాఖ కార్యదర్శిగా నియమించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శిగా కె కన్నబాబుకు అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. ఇప్పటి వరకు మున్సిపల్ శాఖలో ఈ బాధ్యతలు చూస్తున్న అనంతరామును అదనపు బాధ్యతల నుంచి తప్పించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డిగా బి అనిల్‌కుమార్‌రెడ్డి, కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ అదనపు కార్యదర్శిగా గంధం చంద్రుడును నియమించారు. వ్యవసాయ, సహకారశాఖ డిప్యూటీ సెక్రటరీగా డి హరితను ప్రభుత్వం నియమించింది.

గ్రంధి శ్రీనివాస్ ఇంట్లో కొనసాగుతున్న ఐటి దాడులు

ప్రజాశక్తి - భీమవరం టౌన్ (పశ్చిమగోదావరి జిల్లా)

వైసిపి మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఇంట్లో ఐటి శాఖ అధికారుల తనిఖీలు ఆదివారం కూడా కొనసాగాయి. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని శ్రీనివాస్ ఇంట్లో గత కొన్ని రోజులుగా ఐటి శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన నివాసంతోపాటు సంజన డెవలపర్స్ రియాల్టర్ జాన్ వెస్లీ ఇంట్లోనూ, పలువురు వ్యాపారుల ఇళ్లల్లోనూ సోదాలు చేశారు. ఇప్పటికే ఈ తనిఖీల్లో భారీగా నగదు, విలువైన డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. భీమవరంలో ఎప్పుడూ లేని విధంగా రోజుల తరబడి ఐటి అధికారులు తనిఖీలు చేయడంపై జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

మాట్లాడుతున్న జెసి అదితిసింగ్

అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ప్రారంభం

ప్రజాశక్తి - కడప

ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి హాజరైన అభ్యర్థులు ఆత్మవిశ్వాసం, విజయకాంక్షతో లక్ష్య సాధన దిశగా అడుగులేయాలని వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ (జెసి) అదితి సింగ్ సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో ఆదివారం వేకువజామున ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ, ఎంపికలు రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నన్ పునీత్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి జెసి ముఖ్య అతిథిగా హాజరై మొదటి దశ పరుగును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీకి హాజరైన అభ్యర్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ అగ్నిపథ్ పథకంలో భాగంగా అగ్నివీర్ ఆర్మీలో చేరేందుకు నిర్వహించే ఎంపికకు ఇప్పటికే రాత పరీక్ష పూర్తయ్యి అందులో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ ఇర్విన్, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రాకేష్ చంద్, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు హెచ్‌ఆర్ ఇవ్వాలి : బొప్పరాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మెప్మా, సెర్ప్ ఉద్యోగుల తరహాలో వివిధ శాఖల్లో పనిచేసే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. విజయవాడ గాంధీనగర్‌లోని రెవెన్యూ భవన్‌లో ఆదివారం ఎపి ప్రభుత్వ వాహనాల డ్రైవర్ల సంఘం అధ్యక్షులు ఎస్ శ్రీనివాసరావు అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం అతి తక్కువ వేతనాలు పొందుతూ ఎక్కువ సమయం పనిచేసే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ డ్రైవర్లందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె సుమన్, ప్రధాన కార్యదర్శి ఎ సురేష్‌బాబు, డ్రైవర్ల కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె చిరంజీవి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్ అండ్ కాంట్రాక్టు డ్రైవర్లు సంక్షేమ సంఘం పక్షాన వివిధ శాఖల్లో పనిచేసే 50 మందికి రూ.10 లక్షలు విలువజేసే యాక్సిడెంటల్ పాలసీ బాండ్లను నేతలు అందజేశారు.

ప్రథమ బహుమతి సాధించిన కొమరంపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు

ముగిసిన చెకుముకి సంబరాలు

- విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి - పెందుర్తి (విశాఖపట్నం)

రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ఉత్సాహపూరిత వాతావరణంలో ఆదివారం ముగిశాయి. విశాఖలోని జివిఎంసి 96వ వార్డు పరిధి పెందుర్తి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. ఈ సంబరాల్లో రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి వివిధ స్థాయిల్లో ఎంపికైన 48 బృందాలు పాల్గొన్నాయి. విద్యార్థులకు సైన్స్ ప్రాక్టికల్స్, రాతపరీక్ష, క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు విజేతలను ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో బాపట్ల జిల్లా కొమరంపాడు జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో, విజయనగరం జిల్లా డెంకాడ జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో తిరుపతి జిల్లా స్పేస్ సెంటర్ స్కూల్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. ప్రయివేటు పాఠశాలల విభాగంలో కర్నూలు జిల్లా సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో, అనకాపల్లి జిల్లా శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్ విద్యార్థులు ద్వితీయ, గుంటూరు జిల్లా కొండవీడు పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. రాష్ట్ర ప్రథమ బహుమతిని బాపట్ల జిల్లా కొమరంపాడు జడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన కె నరసింగ చరణ్ తేజ, జి కోటేశ్వరరావు, ఎస్‌కె మస్తాన్ వలీలు సాధించారు. ప్రయివేటు పాఠశాలల నుండి కర్నూలు జిల్లా సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు సాయి చైతన్య రెడ్డి, ఎస్ఎండి ఉజ్జయిర్, శ్రీజ రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ప్రయోగశాలలు ఉన్నా సరే విద్యార్థులకు ఉపయోగపడని స్థితిలో నిరుపయోగంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెకుముకి ద్వారా పిల్లలకు సైన్స్ పట్ల అభిరుచి కలిగిందని వారి తల్లిదండ్రులు చెప్పారని తెలిపారు. ఆన్‌లైన్‌లోనైనా చెకుముకిని చదివించాలన్నారు. యురేకా పేరుతో ప్రయోగాలను ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంచామని, వాటిని విద్యార్థులు చూడాలని కోరారు. ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ చెకుముకి సంబరాల వల్ల విద్యార్థుల మధ్య ఐక్యత పెరిగిందన్నారు. సైన్స్‌పై వారిలో నెలకొన్న భయం పోయిందని తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామారావు, నాయకులు త్రిమూర్తులు, శ్రీనివాస్, ప్రసాద్, సమత, వివేకానంద్, కృష్ణారావు, గోపాలరావు పాల్గొన్నారు.

పెళ్లి బృందం బస్సును ఢీకొన్న లారీ

- ఏడుగురికి గాయాలు

ప్రజాశక్తి -మార్కాపురం రూరల్

పెళ్లి బృందం బస్సును డిసిఎం లారీ ఢీకొన్న ఘటనలో ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన ప్రకాశం జిల్లా మార్కాపురం మండల పరిధిలోని మిట్టమీదపల్లి గ్రామ సమీపంలోని అనంతపురం - అమరావతి జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పల్నాడు జిల్లా నరసరావుపేటలో వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు నంద్యాల జిల్లా, కోవెలకుంట్ల మండలం, బీజంవేముల గ్రామానికి చెందిన పెళ్లి బృందం అమ్మ కనకదుర్గ ట్రావెల్స్ బస్సులో బయలు దేరారు. కాలకృత్యాలు తీర్చుకొనేందుకు బస్సును ఆపారు. అదే సమయంలో బస్సును వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొంది. దీంతో బస్సు పంట పొలాల్లోకి వెళ్లి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురికి గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను హుటాహుటిన మార్కాపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. మార్కాపురం గ్రామీణ ఎస్ఐ అంకమ్మరావు తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంకమ్మరావు తెలిపారు.

పంట పొలాల్లో బోల్తా కొట్టిన బస్సు

ప్రజాపోరు విజయవంతం చేయండి : సిపిఎం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తోన్న విధానాలపై కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టిన ప్రజాపోరును విజయవంతం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తోన్న విధానాలపై సిపిఎం చేపట్టిన ప్రజాపోరు ఆదివారమూ కొనసాగింది. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సమస్యలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలపై పడుతున్న భారాలను వివరించారు. ఈ నెల 14న రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలు, కలెక్టరేట్ వద్ద జరిగితే ఆందోళనలను జయప్రదం చేయాలని కోరారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య మాట్లాడుతూ.. నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. అంతర్జాతీయంగా పెట్రోలియం ఉత్పత్తుల ధరలు 20 శాతం వరకు తగ్గినా దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించకుండా కేంద్ర ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోందని తెలిపారు. రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం నేటికీ అమల్లోకి రాలేదన్నారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు రోజురోజుకు అధికమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు ఎస్‌టి కాలనీలో కరపత్రాలు పంపిణీ చేశారు. కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాకినాడలో పోరుబాట నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని రాణిగారితోటలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు నియంత్రించాలని, విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా జిల్లాలోని కోడూరు, హనుమాన్‌జంక్షన్, ఉయ్యూరు, గుడ్లవల్లేరులో సమస్యలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. నెల్లూరు పట్టణం 53, 54 డివిజన్ల పరిధిలోని వెంకటేశ్వరపురం, భగత్‌సింగ్ కాలనీ, సత్యనారాయణ పురం, వైకుంఠపురం, జాకీర్‌హుస్సేన్ నగర్, రాజీవ్ గాంధీ కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రజాపోరు సాగింది. నిరుద్యోగ భృతి అమలు చేయాలని, పెన్నా నది పరివాహక ప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణ పనులు పూర్తి చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేటలో పోస్టర్‌ను విడుదల చేసి, ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజాపోరును విజయవంతం చేయాలని కోరారు. అనకాపల్లిలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి నాలుగురోడ్ల జంక్షన్ వరకు సిపిఎం కార్యకర్తలు కరపత్రాలు పంచుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాంబిల్లిలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో చేపట్టిన పోరుయాత్రలో నాయకులు మాట్లాడుతూ నదీ తీరంలో ఇసుక మాఫియా చేస్తున్న తవ్వకాల వలన పరిసరాల్లోని బోర్లలో నీరు లేక ప్రజలు, రైతులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. కర్నూలు నగరంలోని 23వ వార్డు శ్రీరామ్ నగర్‌లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో ప్రచారం చేశారు. ఈ నెల 14న కలెక్టరేట్ ముట్టడికి భారీగా తరలిరావాలని కోరారు. అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల, అనంతపురంలలో ప్రజాపోరు యాత్ర నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా గణపవరంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఏలూరు జిల్లా నిడమర్రులో ప్రజా పోరు యాత్ర సాగింది.

నెల్లూరులో ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

సిసిఐ ఆంక్షలతో పత్తి రైతు డీలా

- మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలు
- అయినకాడికి అమ్ముకుంటున్న వైనం

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

మొక్కుబడిగా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి భారీగా ఆంక్షలు విధించడంతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) తీరుపై రైతులు, రైతు సంఘాల నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పత్తి క్వింటాలుకు రూ.7,521 మద్దతు ధర ప్రకటించినా రూ.5,500 దాటి కొనడం లేదు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 80 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. వాటిలో కేవలం 12 జిన్నింగ్ మిల్లుల్లోనే సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలకు వచ్చిన వారికి ఆంక్షలు తీవ్ర ఆటకంగా మారాయి. సిసిఐ ఆంక్షలను సాకుగా చూపి దళారులు పెద్ద ఎత్తున రంగప్రవేశం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వాతావరణంలో మార్పులతో పత్తి నాణ్యత తగ్గిందంటున్నారు. ప్రధానంగా తేమ శాతం 12 శాతం మించరాదని సిసిఐ నిబంధన విధించింది. ప్రస్తుతం 18 నుంచి 20 శాతం వరకు తేమ ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. దీంతో, రైతులు పత్తిని ఆరబెట్టుకుని ఇళ్లలో నిల్వ చేసుకోవడం ఇబ్బందిగా మారింది. ఆరబెట్టుకోవడానికి, నిల్వ చేసుకోవడానికి స్థలం లేక పొలం నుంచి ఇంటికి తీసుకొచ్చిన వెంటనే అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మద్దతు ధరకు కొనేనాథుడు కరువయ్యాడు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 4.40 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయాల్సి ఉండగా, ఈ ఏడాది విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. గుంటూరు జిల్లాలో 53,500, పల్నాడు జిల్లాలో 1.65 లక్షల ఎకరాల్లోనే సాగు చేశారు. మొత్తంగా దాదాపు 50 శాతం విస్తీర్ణంలో సాగు తగ్గినా ధర పెరగడం లేదు. ఎకరాకు సగటున 15 క్వింటాళ్లు ఉత్పత్తి వస్తుందని ఆశించినా ఈ ఏడాది పది క్వింటాళ్లు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. పెరిగిన ఖర్చులు, తగ్గిన దిగుబడులతో క్వింటాలుకు రూ.10 వేలు ధర ఉంటే తప్ప గిట్టుబాటు కాదని పెదకూరపాడు రైతు ఎం.రామారావు తెలిపారు. ఈ ఏడాది ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకూ పెట్టుబడి అయిందని చెప్పారు. ఎకరాకు కనీసం 15 క్వింటాళ్ల దిగుబడి వస్తే కొంతవరకు కోలుకుంటామని, ఇటీవల కురిసిన అధిక వర్షాలకు బాగా నష్టం వాటిల్లిందని తెలిపారు. తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉంటేనే సిసిఐ కేంద్రాల్లో పత్తిని కొనుగోలు చేస్తున్నారని, 12 శాతం దాటితే వెనక్కి పంపిస్తున్నారని రైతులు చెప్పున్నారు. ప్లాస్టిక్ గోతాల్లో కాకుండా లూజుగా పత్తి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆంక్షలు విధిస్తున్నారు. తేమ శాతం 18 శాతం ఉన్నా కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు. సిసిఐ నిబంధనలు కఠినంగా ఉన్నాయని, వాటిని వెంటనే సడలించాలని ఎపి రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు.

అక్షరం

ప్రజాశక్తి

www.prajasakti.com

facebook/prajasakti, twitter/prajasakti

4 | విజయవాడ
సోమవారం 11 నవంబర్ 2024

"సామాజిక జీవితం లేకపోతే
సాహిత్యం అనేదే సాధ్యం కాదు.
ఈ సంగతి జ్ఞప్తిలో ఉంచుకుంటే
సాహిత్యం ఎందుకు? ఎవరికి? అనే
రెండు ప్రశ్నలకూ జవాబు వస్తుంది.

– మహాకవి శ్రీశ్రీ

ఆ దేశాన్ని చూసి జాలిపడతా ...

ఎక్కడ గొర్రె దాటుడు ప్రజలు
తప్పుదోవ పట్టించే కాపరులు ఉంటారో
నేనా రాజ్యాన్ని చూసి జాలి పడతాను
నాయకులు అబద్ధాల కోరులైన చోట
మేధావులు మౌనం వహించిన చోట
మతోన్మాదులు ప్రజా జీవితాన్ని శాసించే చోట
నేనా రాజ్యాన్ని చూసి జాలిపడతా ...

ఎక్కడ ఒక జాతి రాజుల్ని పొగడటానికి తప్ప
ప్రజల కోసం ససేమిరా గొంతెత్తదో
ఎక్కడ నరహంతకులు యుగ పురుషులవుతారో
అధికారంతో, అణిచివేతతో
పెచ్చరిల్లిన అహంకారంతో పరిపాలన
కొనసాగుతుందో
ఆ రాజ్యాన్ని చూసి జాలిపడతా ...

తనదైన భాష తప్ప తనదైన సంస్కృతి తప్ప
మరేమీ తెలువని విశాల ప్రపంచంలోకి విస్తరించని
ఆ రాజ్యాన్ని చూసి జాలిపడతా ...
ఎక్కడ పెట్టుబడే శ్వాసగా బతుకుతూ
పెత్తందారుల ఒడిలో హాయిగా నిద్రిస్తుందో
ఆ రాజ్యాన్ని చూసి జాలి పడతా ...
తమ హక్కులు ఒక్కటి ఒక్కటిగా నాశనమవుతున్నా
తమ కాళ్ళ కింద స్వేచ్ఛ
క్రమంగా కనుమరుగవుతున్నా
నిమ్మకు నీరెత్తిన ఆ రాజ్యాన్ని చూసి జాలి పడతా ...

నా ప్రియతమా దేశమా
నీ కోసం కన్నీరెట్టుకుంటా ...

మూలం : షిల్వియా పాత్
I pity the nationకు స్వేచ్ఛాను వాదం :
ఉదయమిత్ర

నిశీధి

ఎగరేసిన గాలిపటాలన్నీ గమ్యాన్ని చేరుకోవు
మూడు ముళ్ళతో ఉరి బిగించుకున్న గడియారానిది
తీరానికి చేరుకోని అల తాపత్రయం

మలి శ్వాసకు ఎగసెగసి అలిసిపోవటమే తెలుసు
తొలి శ్వాసకు ఊపిరెలా తీసుకోవాలో తెలియదు
చివరి పేజీదాకా చదివే కళ్ళు
రాని నిద్రని నటించవు

నిస్పృహ కమ్మేసిన మేఘాలకి
కురవాలో లేదో తెలియని సంశయం
నిప్పుతో చెలగాటమని తెలిసినా
ఊపిరెప్పుడూ ఆగిపోకూడదు
నాలుగు దిక్కుల్నెప్పుడూ
కాలమనే ఒంటి నిట్టాడే కాపు కాస్తుంది

నిశీధి వీధిలో నిలుచున్నాక
వెనుతిరగలేవులే..
కళ్ళని నక్షత్రాల్లా వెలిగించుకోక తప్పదు!
ఒక ఉదయం ఒక రాత్రి
నువ్వొక రోజువై మిగిలిపోతే చాలదూ!

– వైష్ణవి శ్రీ, 80742 10263

ఎర్రని చిగుళ్ల కవిత

కంటి కిటికీ తలుపులు మూత పడగానే
హంస ఎగిరిపోయిందని ఎలా చెప్పగలవు
అతడు ఇకలేడన్న విషయం తెలియగానే
అమాయకుల్లో ఒక్కసారిగా ఉబికిన చైతన్యం
కదిలివచ్చిన నదుల్లా
ఉవ్వెత్తున పడగ విప్పిన కడలిలా
కర్మ సిద్ధాంతపు నిలవనీటిలో
మూగవోయిన గొంతులన్నీ
ఒక్కసారిగా 'అమర్ రహే' అంటూ
పిక్కటిల్లిన స్వరాలు
భద్రతాకుడ్యాలు పగులగొట్టి
భయం పంజరాలను బద్దలు కొట్టి
అభిమాన నేతను దర్శించడానికి
ఒక్కొక్కరూ ఆరాటగీతం
జీవితం పరుగు పందెంలో ఆగిన ఒక్కొక్క క్షణం
సమస్తం కోల్పోయిన నష్టంగా భావించే
వ్యాపార ప్రపంచంలో
జీవితంలో ఒక్కసారైనా
ఎప్పుడూ చూడని అతని దర్శనానికి
వేచిన వేలాది అభిమానులు
నిజానికి అతనికి లేదు మరణం
ఆశయాల గడ్డిపరకలు మళ్ళీ మళ్ళీ
ఎర్రని చిగుళ్ల కవితలను రచిస్తూనే ఉంటాయి!

– మందరపు హైమవతి

సమ్మోహనాదం

ఇప్పుడైతే ముదురు పచ్చదనంతో
మా పెరటి జాంచెట్టుకు
విరగకాచిన కాయలల్లే
వేలాడుతున్నాను గానీ
ఎన్ని రాత్రులు
ఉండలు చుట్టి విసిరేసిన అసంపూర్ణ అక్షరాల
గుట్టలుగా మిగిలాయో చెప్పలేను..

ఎన్నిసార్లు మనసు
మంచుకొండలు,
రాళ్లగుట్టలు, పర్వత శిఖరాలనెక్కి
కూర్చుందో నాకే తెలుసు..
ఎన్నెన్నిసార్లు
సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు అనాదిగా
ధరించి భరించిందో–

కొత్త అన్వేషణ మొదలయ్యాక
చైతన్యం, ఎరుక, భావసాంద్రత
నేస్తాలయ్యాయి..
అంతిమంగా మనసుని
మలి విజయానికి మార్గం చెప్పమనాలి
త్యజించి అనుభవించడంలోని
రహస్యం వివరించమనాలి..

నా అంతరంగికుణ్ణి, లోపలి తాత్వికుణ్ణి
బయటకు తీయాలి
నన్ను నేను జయించడానికి
మెట్లు కట్టుకోవాలి..
నా మనో సాంత్వనకు
జీవనదీ జలాల పాదపీఠాలు తాకాలి
తుమ్మెదల సమ్మోహనాదాన్ని తొడుక్కోవాలి..
చర్విత చర్వణం లాగా జీవితం పంచిన
సమస్త సహవాసాల్ని వదలి
నేనూ ప్రకృతితో మమేకమవ్వాలి..!

– డాక్టర్ పెరుగు రామకృష్ణ
98492 30443

34 ఆత్మకథల సమాహారం



ఇంటర్వ్యూ అంటే ఏమిటి? సంభాషణా, చర్చా, ముచ్చటా, వాగ్వాదమా, సత్యాన్వేషణా, గ్రిల్లింగా, ప్రమోషనల్ ప్లాట్ఫామా, లేక అన్నీనా. సర్వ సాధారణ రొటీన్ ఇంటర్వ్యూల సంగతి పక్కన పెడదాం. సాహిత్య ఇంటర్వ్యూ అంటే ఏమిటి? పొగడ్తలా, పరామర్శలా? రచనను ఆకాశానికి ఎత్తడమా, రచయిత లేదా కవిని ఎలివేట్ చేయడమా, సృజనకారుడి నుంచి వివరణ కోరడమా, సంజాయిషీ రాబట్టడమా, పరిశోధనా ముడిసరుకా, లేక అన్నీనా. ఇన్ని సందేహాత్మక సమాధానాలున్న నేపథ్యంతో కొమ్మువరపు విల్సన్ రావు చేసిన సాహిత్య ఇంటర్వ్యూలలోకి ప్రవేశించేపుడు పాఠకుడైనా, నాలాంటి ముందుమాటకారుడైనా ఏదో ఒక సమాధానంతో సమాధానపడడం అసాధ్యం.

ఈ ముఖాముఖాలు ఒకచోట వెర్బల్ వెర్షన్ ఆఫ్ ఆటోబయోగ్రఫీ అనిపించవచ్చు. ఇంకోచోట పోలీలాగ్ అనిపించవచ్చు. మరోచోట సంజాయిషీ అనిపించవచ్చు. మరింకోచోట డైలాజిక్ ఫాం ఆఫ్ సెల్ఫ్ పోట్రయిట్ అనిపించవచ్చు. ఇంకింకోచోట ఆటోబయోగ్రాఫికల్ ప్రాక్టీస్ అనిపించవచ్చు. అన్నీ ఇంటర్వ్యూ అర్థాలే. ఈ ఇంటర్వ్యూలలో ఒక్కో దగ్గర ఒక్కో రకమైన సంతృప్తికర సమాధానం మాత్రం కచ్చితంగా దొరుకుతుంది. ఒక వ్యక్తికి సంబంధించిన ఇంటర్వ్యూ చదివేపుడో లేదా చూసేపుడో అతని లోపలి అన్ని కోణాలూ కళ్ల ముందు మెరవాలి. నలుపు తెలుపులే కాక గ్రే ఏరియా కూడా అర్థం కావాలి. అప్పుడే సాఫల్యత. అదిక్కడ నూటికి నూరు శాతం సిద్ధించింది. ఈ 34 సంఖ్యలో కవులూ కథకులూ, యువకులూ ఉద్దండులూ, మహామహులూ, వర్ధమానులూ అందరూ ఉన్నారు. ప్రశ్నలు సంధించడంలో పాటించినట్టే వీళ్ల ఎంపికలో కూడా విల్సన్ రావు ఒక ప్రజాస్వామిక సమతుల్యత పాటించారు. కొండొకచో యువతరానికి పెద్దపీట వేశారు కూడా. బహుశా ఇన్ని ఇంటర్వ్యూలతో తెలుగులో వచ్చిన మొట్టమొదటి సంకలనం ఇదే కావచ్చు. పరిశోధకులు చెప్పాలి.

ఇంటర్వ్యూ అంటే ఇద్దరి మధ్య నలిగే దృష్టికోణం అనుకుంటే ఆ ఇద్దరూ కలిసి ఒక ఫలాన్ని అందించగలగాలి. ఇద్దరూ చర్చ చేసుకుని లేదా మాట్లాడుకుని మూడో సమూహానికి ఉపయోగపడే విషయాన్ని అందించగలగాలి. అందుకే దాన్ని ఇంటర్వ్యూ అన్నారు. ముఖాముఖం పొడవుగానూ, వెడల్పుగానూ కాక– లోతుగా ఉండాలి. విల్సన్ రావు ఆ థర్డ్ డైమన్షన్ సాధించారు. చాలా హోంవర్క్ చేసినట్టుగా అర్థమవుతోంది. ఎక్కడా తాను ఆధిపత్య ధోరణిని ప్రదర్శించలేదు. నమ్రతగానే ప్రశ్నలు అడిగారు.

ఇంతకీ ఇంటర్వ్యూలో ఏముండాలి? మరీ ముఖ్యంగా సాహిత్య ఇంటర్వ్యూ ఏం ప్రకటించాలి? సాహిత్య ఇంటర్వ్యూనుంచి పాఠకుడు ఏం ఆశిస్తాడు? ఇంటర్వ్యూ అనేది స్థూలంగా పాత్రికేయాస్త్రం. నిజాల్ని రాబట్టడానికి, నిజ నిర్ధారణ చేయించడానికి, తప్పించుకునేవాడిని ఇరికించడానికి పాత్రికేయులు వాడే ఆయుధం. ఇంటర్వ్యూ చరిత్ర చూస్తే అది పుట్టినపుడు సాహిత్య ఇంటర్వ్యూ పుట్టలేదు. సాహిత్య ఇంటర్వ్యూ వయసు నూటా పాతికేళ్లన్నది చరిత్రకారుల లెక్క. ఇప్పుడు మనం సాహిత్య ఇంటర్వ్యూగా చెప్పుకుంటున్నది లేదా ప్రపంచవ్యాప్తంగా సాహిత్య ఇంటర్వ్యూగా చెలామణిలో ఉన్నది ఫ్రెంచి వారసత్వాన్ని పొంది అమెరికా బుద్ధులను పుణికిపుచ్చుకుని బ్రిటన్ పౌరసత్వం తీసుకుందన్నది పరిశోధక చరిత్రకారుల చమత్కారం. అంటే ఫ్రాన్స్‌లో గౌరవప్రదంగా మొదలై అమెరికాలో వక్రమార్గం పట్టి బ్రిటిష్ లక్షణమైన మంచికీ చెడుకూ మధ్య ఊగిసలాడే స్థితిలో ప్రస్తుతం సాహిత్య ఇంటర్వ్యూ ఉందన్నది చరిత్రకార కవి హృదయం. పేజ్ త్రీ ముఖాముఖాలు, మీకే వంటకం ఇష్టం, మీకే రంగు దుస్తుల మీద ప్రేమ, మీరు సాయంత్రాలను ఎలా గడుపుతారు, ఏ బ్రాండు మందుకు ప్రాధాన్యత, మీ మొట్టమొదటి క్రష్ వంటి ప్రశ్నల ముఖాముఖాలన్నీ అమెరికా ధోరణి నుంచి దిగుమతి అయినవే. ఆ మార్గంలోనే సాహిత్య ఇంటర్వ్యూల్లోకి కూడా ప్రమోషనల్ ఎలిమెంట్ ప్రవేశించింది. సరదా సరదా ప్రశ్నలూ వచ్చి చేరాయి. అనేక సందర్భాల్లో వెర్బల్ సెల్ఫీగా మారిపోయాయి. కనుక ఇంటర్వ్యూలో ఏమి ఉండాలి అనే విషయంలో ఒక నిర్దిష్టత లేకుండా పోయింది. వ్యక్తిగత జీవితం, అందులోని కష్టసుఖాలు ఇష్టాయిష్టాలు, రచనకు ఉపక్రమించడానికి ప్రేరేపించిన పరిస్థితులు, సామాజిక మార్పుచేర్పుల ప్రభావాలు... అన్నీ కూడా ఈ సెల్ఫీలో భాగాలయ్యాయి. సృజనకారుడిగా, పాత్రికేయుడిగా విల్సన్ రావుకు ఈ లోతుపాతులన్నీ క్షుణ్ణంగా తెలుసు. ఇంటర్వ్యూ ఎలా ఉండాలో, అందులో ఏమేం ఉండాలో ఆయనకు పూర్తి అవగాహన ఉంది. ముఖ్యంగా తన సాహిత్య ఇంటర్వ్యూలలో ఏం ఉండాలో ఆయన తనకు తాను కొన్ని ఆంక్షలు, నియమాలు పెట్టుకున్నారు. ఎవరినీ గ్రిల్ చేయకూడదన్నది కూడా బహుశా ఆయన గీసుకున్న గీతల్లో ఒకటి కావచ్చు. ఈ ఇంటర్వ్యూలను విజయవంతంగా నిర్వహించగలగడం వెనక రహస్యం అదే. అందుకే శివారెడ్డి జీవన నేపథ్యంలోని విదారకాన్ని మనముందుంచగలిగారు. అందుకే వైష్ణవిశ్రీ జీవితంలోని దు:ఖకోణాన్ని ఆవిష్కరించగలిగారు. కనుకనే ఇనాక్ ఆంతరంగిక బాధామయ ఘట్టాలను తట్టి లేపగలిగారు. ఇంటర్ వ్యూ అంటే ఇన్నర్ వ్యూ అనే అర్థానికి న్యాయం చేశారు.

ఈ తరహా ముఖాముఖాల్లో వ్యక్తిగత జీవన వైరుధ్యాల ప్రస్తావనతోపాటు సృజనకారుడి రచనల గురించి పాఠకలోకానికున్న సందేహాలను తీర్చడం, అతని లేదా ఆమె సాహిత్య జీవితంలోని వివాదాలను ప్రశ్నిస్తూ సమాధానాలను రాబట్టడం కూడా అవసరం. సాహిత్య పాఠకులకు అవసరమయ్యే ముడిసరుకును సాహితీవేత్తల ద్వారా అందించడం కూడా ఇటువంటి ఇంటర్వ్యూల ముఖ్య లక్షణం అయి ఉండాలి. విల్సన్ రావు అన్నీ సాధించారు. ఒక సమగ్ర సంకలనంగా ఈ ఇంటర్వ్యూల పొత్తిని పాఠకులకు ఆయన అందించగలిగారు.

ఇటువంటి ఇంటర్వ్యూలు కొన్ని చర్చనీయాంశాలను పాఠకుల ముందు పెట్టాలి. అప్పుడే ముఖాముఖానికి సార్థకత. 'వచనం నుంచి వచ్చినవాడినే అయినా కథ నా వేదిక కాదు' అని శివారెడ్డి అనడం అలాంటిదే. దళిత కవిత్వం వెనుకబడడానికి దానివైన కారణాలు దానికి ఉన్నాయని ఇనాక్ అనడం చర్చనీయాంశమే. నేటి రచయితలెవరూ క్రాంతదర్శులు కారు అని బిఎస్ రాములు అనడం కచ్చితంగా వివాదాస్పదమే. భారతీయ రచయితల్లో ఒరిజనాలిటీ తక్కువ అని శ్రీరామకవచం సాగర్ అనడం వెనుక కారణాలేమిటో మరింత వివరంగా మనమైనా చర్చించుకోవాలి. తెలుగు సాహిత్యంలో విమర్శ లేదనీ, కేవలం ముఖస్తుతి పరామర్శ మాత్రమే ఉందనీ, విమర్శలో సాంద్రత లేదనీ ఈతకోట సుబ్బారావు ఎందుకన్నారో అధ్యయనం చేయాలి. వెంకటకృష్ణ, ఏనుగు నరసింహారెడ్డి, వంశీకృష్ణ, లండ సాంబమూర్తి, భుజంగరావు అభిప్రాయాల్లోని క్లారిటీ పాఠకులకు కొత్త పాఠాలను నేర్పించడం ఖాయం. రచనను తూచే రాళ్లు ఎవరి దగ్గరా ఉండవు.. దేని విలువ దానిదే, ఈతరం విమర్శను స్వీకరించడం లేదు అన్న ఎమ్వీ రామిరెడ్డి ఖరాఖండీతనం పాఠకుడిని కచ్చితంగా ఆలోచనలోకి నెడుతుంది. ప్రతి ప్రాపంచిక అంశమూ మన జీవితాలతో ముడిపడి ఉంటుందన్న వైష్ణవిశ్రీ పరిశీలన సునిశితం. పరాయీకరణ పెరిగాక కవులను అసంతృప్తి నాస్టాల్జియా వైపు నడిపించింది అన్న మెట్టా నాగేశ్వరరావు వ్యాఖ్య విలువైనదే. ఎవరు విమర్శకులో ఎవరు కారో సుంకర గోపాల్ ఇచ్చిన నిర్వచనం ఆలోచింపదగింది. గ్రిల్ చేయకుండానే చాలా వివాదాస్పద అంశాలను విల్సన్ రావు తెరమీదకు తేగలిగారు. అదే ఈ ఇంటర్వ్యూల ప్రతిభ.

అయితే, ప్రజాస్వామిక సమతుల్యత కోసం ఎంత పాటుపడ్డా సాహిత్య ఇంటర్వ్యూల్లో కూడా కొంత గ్రిల్ చేయడం అవసరమేమో. కొత్త తరాన్ని గ్రిల్ చేయడానికి ఏమీ ఉండకపోవచ్చు కానీ సీనియర్లను అడగాల్సిన ప్రశ్నలు కొన్ని కచ్చితంగా ఉంటాయి. అవి ప్రతి పాఠకుడూ అడగాలనుకునే ప్రశ్నలు. దళిత కవిత్వం వెనకపడింది అని ఇనాక్ అన్నపుడు మరింత వివరణ తీసుకుని ఉండాల్సింది. శివారెడ్డి విరసం సభ్యత్వం తీసుకోకపోవడంపై కూడా కొంత గ్రిల్ చేయాల్సింది. ఏ సంఘంలో చేరకపోవడమే తనకు ఎక్కువ లాభం చేస్తుందని భావించి శివారెడ్డి అన్ని సంఘాలతో ఈక్విడిస్టెన్స్ పాటించారన్నది నిజం. ఆ కోణంలో చర్చ జరపాల్సింది. భారతీయ రచయితల్లో ఒరిజినాలిటీ లేదన్న శ్రీరామకవచంతో కూడా మరింత విశ్లేషణ తీసుకుని ఉంటే బాగుండేది. తెలుగు రచయితల్లో క్రాంతదర్శులు లేరు అన్న బిఎస్ రాములుతో కూడా అదే విషయం గురించి మరి కొంచెం మాట్లాడించి ఉంటే పాఠకుడికి బాగుండేది. ప్రశ్నలు రాసి పంపి సమాధానాలు రాత పూర్వకంగా తెప్పించుకున్నపుడు అనుబంధ ప్రశ్నలు అడగడం వీలుకాదు. ఎదురుబొదురు ముఖాముఖం అయినపుడు మాత్రమే సాధ్యం. ఇదేం పెద్ద లోపమేమీ కాదు. మరో కోణం అంతే!

ఈ 34 మంది చెప్పిన తమవైన అభిప్రాయాలు, తమ జీవిత విశేషాలేకాక సాహిత్యాంశాలకు సంబంధించి చేసిన విశ్లేషణలు పాఠకులకు మార్గదర్శకాలు. విమర్శకుల ప్రీ కన్సీవ్డ్ నోషన్ గురించీ, ప్రతీకాత్మక కవిత్వ నిర్మాణం గురించీ, స్థానిక నిర్దిష్టత, నిబిడత, అమూర్తత, అస్పష్టత, అబ్స్క్యూరిటీ, సంక్లిష్టత గురించీ సమాజంపై కవిత్వ ప్రభావం గురించీ ఆవిష్కరించిన విశ్లేషణలు సాహిత్య ప్రియులకు ముఖ్యంగా ముందు ముందు రచనా వ్యాసంగంలోకి వచ్చే వారికి మెదడులో దాచుకోవల్సిన సాహిత్య నిధులు. ఇక్కడ సీనియర్లు అనే మాట వాడినపుడల్లా కొందరిని జూనియర్లు అంటున్నట్టే కదా అని అంతరంగం తొలుస్తోంది. ఎందుకంటే ఈ ఇంటర్వ్యూలలో చాలా మంది పరిణతితో మాట్లాడారు. చిన్నవాళ్లలా కనపడ్డవారు కూడా సిద్ధాంతకర్తలలాగా మాట్లాడారు. విశ్లేషణలిచ్చారు. కుండలు బద్దలు కొట్టారు. తాము ఏ పక్షమో స్పష్టంగా చెప్పి నిలబడ్డారు. అదే సాహిత్యానికి ఆశాకిరణం.

ఇప్పుడంతా చదివాక ఏదైనా మాట్లాడొచ్చు ఎన్ని విమర్శలైనా చేయొచ్చు. కానీ ఒక ఇంటర్వ్యూ అంటే అంత సులభం కాదు. అధ్యయనం కీలకం. మనం వేసే ప్రశ్నకు ఏ సమాధానం వస్తుందో కచ్చితంగా ఊహించగలగాలి. దానికనుగుణంగా అనుబంధ ప్రశ్నను కూడా సిద్ధం చేసుకోవాలి. మనం ఊహించని సమాధానం వస్తే దాన్నిబట్టి తక్షణం స్పందించేందుకు అవసరమైన సరుకును సిద్ధంగా మెదడులో ఉంచుకోవాలి. ఇదంతా నా అనుభవమే. కనుకనే ఈ ఇంటర్వ్యూల ప్రయాణంలో విల్సన్ రావు దాటొచ్చిన కష్టాలు, ఇబ్బందులు అన్నీ స్పష్టంగా అర్థమయాయి. ఆ కష్టాలను ఆయన ఎలా అధిగమించారో కూడా అర్థమయింది. ఆ అర్థం చేసుకోవడమే నాకున్న అర్హత కావచ్చు. ఈ ఇంటర్వ్యూలు చదివిన పాఠకులందరూ విల్సన్ రావు శ్రమను, అధ్యయనాన్ని, సాహిత్య జ్ఞానాన్ని తప్పక అభినందిస్తారు. ఇంటర్వ్యూ అనే మాటకు ఎన్ని నిర్వచనాలైనా ఉండొచ్చు. ముఖాముఖం అంటే ఎన్ని అర్థాలైనా చెప్పుకోవచ్చు. నేనైతే సమగ్ర ఇంటర్వ్యూ అంటే ఆత్మకథ లేదా జీవిత కథ అని బలంగా నమ్ముతాను. అవును. ఇది ముప్పయి నాలుగు ఆత్మకథల సంకలనం. ఇది ముప్పయి నాలుగు జీవిత కథల సమాహారం. **(అంతరంగ వీక్షణం ముందుమాటలో కొంతభాగం)**

– ప్రసేన్

తాత్విక ధ్వని సౌందర్యమే 'నిశాచరుడి దివాస్వప్నం'

ఆధునికోత్తరవాద ప్రభావ ఛాయల్లోంచి పురివిప్పిన కవిత్వ శైలి భిన్నంగా ఉంటుంది. వీటి మూలలను తడిమితే సౌందర్య దష్టిని కళాత్మకంగా ఎలా ఒడిసి పట్టుకోవాలో అర్థమవుతుంది. వర్తమాన వచన కవితల్లో వాస్తవికత, అనుభూతి, భావుకత, సంఘర్షణ, నిరసన, జీవన మూలాల వెతుకులాట, అస్తిత్వ పోరాటం, మాండలిక శైలి, మేధోపరమైన అన్వేషణ వంటి అంశాలు తెలుగు సాహిత్యాన్ని ప్రభావితం చేస్తూ వచ్చాయి. వీటిలో కవిత్వం పాళ్లు చాలా అరుదు. ఉత్తమ సాహిత్యాన్ని అడపాదడపా సృజిస్తున్నా, అధ్యయన లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యమాలతో ప్రభావితమై సామాజిక, సామూహిక ప్రయోజనాలకే ఇవి పరిమితమైపోతున్నాయి. నిర్మాణరీత్యా వీటి కవితా శైలి తేలిపోతున్నట్టుగా భావించాల్సి వస్తోంది. సూటిగా, స్పష్టంగా, సరళంగా చెప్పే నేటి వచన కవిత ఉన్నత స్థాయిని అందుకోలేకపోతోంది. ఈ పరిధిని దాటి విశాల భౌతిక దృక్పథంతో అన్వేషణ చేసే గొంతులు బహు స్వల్పం. ఇందులో అంతర్లీనంగా మార్మికతతో ధ్వనించే గాఢత, తాత్వికతల సౌందర్యం పలు జీవన సంఘర్షణల ఉక్కపోతల్ని ప్రతిభావంతంగా ఆవిష్కరిస్తున్నాయి. అలాంటి విలక్షణమైన గొంతుకల్లో ఇటీవల వచ్చిన 'నిశాచరుడి దివాస్వప్నం' కవితా సంపుటి ఒకటి. ఈ శీర్షిక పెట్టడంలోనే కవిలోని సజనాత్మకత తేటతెల్లమౌతోంది. దీనిని రాసిన కవి మల్లారెడ్డి మురళీ మోహన్. ఆద్యంతం కవిత్వ స్పర్శతో జీవనసారాన్ని లోతుగా ఒంట బట్టించుకుని అభివ్యక్తిలో కొత్త దనాన్ని ప్రదర్శిస్తుంది. అంతర్మూలాలను తడిమి బాహ్య ప్రపంచానికి కానుకగా ఇచ్చింది. సరికొత్త పదబంధాలతో కవిత్వాన్ని పెనవేసుకుని ప్రయోగాత్మకంగా పాఠకుల్ని అలరిస్తూ సమ్మోహనత్వానికి గురి చేస్తుంది.

పంచభూతాల సాక్షిగా ఈ కవిత్వాన్ని నింగి– శోధన, నేల– అనుభూతి, నీరు– ఆపేక్ష, నిప్పు– చేతన, గాలి– ఆశ అనే అయిదు విభాగాలుగా విడదీసి నిలువెల్లా కవిత్వ స్పృహను పరుస్తాడు కవి.

"చెట్టు ఎపుడూ ఒంటరి కాదు
పత్ర పరివారాన్ని
ఏకకాండంపై మోసే ఇంటి పెద్ద
ఎండ నదిలో మునుగుతున్న బాటసారుల్ని
నీడవల వేసి పట్టుకునే జాలరి" అంటారు 'చెట్టు'
అనే కవితలో.

వృక్షానికైనా కుటుంబానికైనా మూలాధారం ఒకటి ఉంటుంది. దీని అస్తిత్వ ఉనికిపైనే మనుగడ సాగుతుంది. చెట్టులో అంతర్భాగమైన కాండం దీనికి దన్నుగా నిలిచి, పత్రపరివారంతో బతుకుపచ్చగా కళకళలాడటానికి ఆయువుపట్టుగా నిలుస్తుంది. దీనిని ఇంటి పెద్దతో పోల్చి చెబుతాడు కవి. ఎండలాంటి నదిలో మునుగుతున్న బాటసారులకి తన కొమ్మరెమ్మలతో నీడవల వేసి, ఆశ్రయమిచ్చి ఆదుకుంటుంది. కనుకనే దీనిని జాలరిగా అభివర్ణిస్తాడు. ఈ సమూహ భారాన్ని బాధ్యతగా మోసే రెండు ప్రతీకలతో కవిత్వీకరించడం విశేషం.

మరోచోట 'సంచారి' అనే శీర్షికలో వర్తమానంలోంచి గతంలోకి జారిపోయి స్మృతుల్ని నెమరేసుకుంటూ ధ్వని ప్రధానంగా ఇలా వ్యక్తీకరిస్తాడు.

"తప్పిపోయి చూడు
సందర్భాల్లోకో జ్ఞాపకాల్లోకో
పున్ననిర్మించుకోడానికి
కొంత మట్టి దొరుకుతుంది" అని అంటున్నపుడు కాలవేగంతో యాంత్రికతలోకి దూసుకుపోతున్న మనిషి ఆనవాళ్ళని తిరిగి గుర్తు పట్టడానికి తప్పిపోయే ప్రయత్నంలో నర్మగర్భంగా పలుకుతాడు. వీటి ఛాయల్ని ఒడిసి పట్టుకుని గతాన్ని పున్ననిర్మించుకోవడానికి తగిన సందర్భాల్నీ, జ్ఞాపకాల్నీ వాహికగా చేసుకుంటాడు. ఈ మూలాల వెతుకులాటలో ప్రధాన భూమికను పోషించే మట్టిసారాన్ని అంత్యసూత్రంగా మలిచి కళ్ల ముందు పరుస్తాడు. ఇందులో వాస్తవికతకి దూరంగా యాంత్రిక స్తబ్ధతను బద్దలుకొట్టే బతుకు మూలాలను తాత్విక దృష్టితో రూపుకట్టిస్తాడు మల్లారెడ్డి.



"ఆ గోడ/ ఊళ్లో ఉన్నవాళ్లకి కొండ గుర్తు/
ఊరొదిలి వెళ్లినవాళ్లకి/ గుండె గుర్తు" అంటూ ఉటంకించడానికి చేసే ప్రయత్నం 'ఆ గోడ, గుండె గుర్తు' అన్న కవితలో కానవస్తుంది. పోలిక చెప్పడంలో పైకి కనిపించని మార్మికత దీనిలో అంతర్లీనంగా ప్రతిఫలిస్తుంది. ఊళ్లో ఉన్నప్పుడు కట్టిన గోడ కుండగుర్తయితే, ఊరొదిలాక అదొక గుండె గుర్తుగా మారిపోతుంది. కళ్ళెదుట కనిపించే రూపానికి, మనసులో రూపుకట్టుకున్న జ్ఞాపకానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఒక సున్నితకోణంలో ఆవిష్కరిస్తాడు. కవి చూపుకీ, సామాన్యుడి దష్టికీ నడుమ ఉండే అంతరాన్ని ఈ కవిత పట్టి చూపుతుంది.

'రాత్రి పడ్డ వాన' కవితలో చెప్పినట్టు– "పెట్టెలో దాచుకున్న/ పాతచొక్కా చిరుగులోంచి/ బాల్యం నవ్వింది " అంటూ గతాన్ని స్ఫురణకి తెచ్చుకున్నపుడు వెనకటి రోజులు లీలామాత్రంగా కళ్ల ముందు మెదులుతాయి. బాల్యంలో ఒక ప్రధాన పార్శ్వాన్ని పొదివి పట్టుకోవడంలో కవి దర్శించిన అనుభూతి, ప్రదర్శించిన తీరు ఆకట్టుకుంటుంది. పైకి ఇది మామూలు అంశంగా కనిపించినా, లోతుల్ని తవ్వుతున్న కొద్ది స్మృతుల ఊట జలప్రవాహమై చుట్టుముడుతుంది. ఈ ఎరుకను కలిగించడానికి, కదిలించడానికి పెట్టెలోని చిరుగుల చొక్కాను కవితావస్తువుగా మలిచి చూపించాడు.

"నిస్సహాయత నీళ్లలో చేప/ మాట వినని కనుపాప/ దిండు కింది శకలాలు వెక్కిరిస్తుంటే/ నిద్ర మాత్రలకై వెతుకులాట" అంటూ 'అహం' శీర్షికలో తన బాధను తీవ్ర మనోవ్యథగా చిత్రీకరిస్తాడు. ఇందులో కనుగుడ్డును నీళ్లలోని చేపగా చేసి ఉపమాలంకారంతో ఆకట్టుకుంటాడు మురళీ మోహన్. కనుపాప కింద జరిగే ఈ అసంకల్పిత చర్యలో భాగంగా కార్చే కన్నీటి చుక్కల్ని వెక్కిరించే శకలాల్ని చేస్తాడు. నిద్రలేని రాత్రుల్ని మాత్రలతో నిద్రపుచ్చే ప్రయత్నంలో వెతుకులాటతో అన్వేషిస్తాడు. ఈ మానసిక సంఘర్షణలో నలిగిన జీవితాన్ని కవిత్వానికి కొలమానంగా, సారూప్యంగా స్వీకరిస్తాడు. ఇది ఓ కవి పడే మానసిక వేదనే కాదు. చాలామంది జీవితాల్లో తొంగిచూసే సాధారణ దృశ్యంగా కూడా పొడసూపవచ్చు.

'కాస్మిక్ క్రీడ' కవితలో చెప్పినట్టు– "బానిస పాదాల/ అడుగులకి తెలుసు/ వక్రదారుల వంచన" అన్నపుడు కార్లమార్క్స్ గుర్తుకొస్తాడు. పెట్టుబడిదారీ వ్యవస్థలోని వర్గదోపిడీని శ్రమదోపిడీగా చిత్రిస్తూ మిగుల విలువను బానిస వ్యవస్థకు అందకుండా చేస్తున్న వక్రదారుల వర్గవ్యవస్థ సహజనైజాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. అందుకే బానిస పాదాల అడుగుల శ్రమచప్పుడుకి ప్రతీకార ప్రతిరూపంగా ఈ 'వంచన'ను గుర్తుచేస్తాడు కవి.

స్థూలంగా చూసినపుడు ఈ సంపుటిలో ధ్వనించే విషయాలు, కవితావస్తువులు, అభివ్యక్తిలోని భావవ్యక్తీకరణ, సరళత్వంలోని సున్నిత మార్మిక స్తబ్దత, తాత్వికతలోని గాఢత, శబ్ద సౌందర్యం ఆధునికత్వానికి భిన్నంగా సరికొత్త కోణాల్ని పట్టి చూపుతాయి. భావుకత్వంలోంచి తొంగిచూసే సౌందర్య నిర్మాణ రహస్యరీతి వాస్తవికతకి చేరువగా నిలుస్తుంది. శీర్షికల్లో అంతర్లోచన, శూన్యయానం, వెలితి వెలుగుతూనే ఉంది, ప్రకృతి పాడే మర్మగీతం, నీటి వల,పిరికి ఎండ, ఉప్పునీటి పాశం, స్మృతిధార,శిథిల సంధ్య, స్వప్నార్జితం, మాటతో మనిషి ప్రయాణం, రేయి చిట్టి వేకువై, పాదరసపు కలలు, సమాధిపై ఒక పువ్వు వంటివి విలక్షణమైన వైవిధ్యాన్ని ప్రదర్శిస్తాయి. పదాలు, పదబంధాలు అల్లికలో కొత్తదనం రూపుకడుతుంది. వీటిలో ద్ఘుఖ సౌందర్యం, అంతర్ధహనాన్వేషణ, మధుపాశం, మృణ్మయాత్మ సౌందర్యం, శిలా సమయాల్లో, నీలిరంగు ధ్వని, ఆకలి చెవులనిండా, అల్లరి తోరణాలు కట్టిన, పాదరసం సరస్సు మీద, అలసట సొరంగంలో, అర్ధనిర్మిత, విన్యసిస్తోంది, అక్షౌహిణి సాయంతో, జ్ఞాపకాల బరువు, విషాద నిశీధి నిషాదం, నిద్రలోయలోకి, రాత్రిలాంటి రాత్రి, వేకువ తీరం, వెలుగు పులి, అంతరంగ భవనం చదివింపచేస్తాయి.

కవిత్వం విషయానికొస్తే– ఏరి దాచుకునే అపురూప వాక్య నిర్మాణాలు మంత్రముగ్ధుల్ని చేస్తాయి. 'కంటిలో చెమ్మతో మనసు వొణుకుతుంది', "ఏలు పట్టాలపై దొర్లిన బాల్యం', 'శబ్ద సమాధిపై రొద చేసే నిశ్శబ్దం', 'గది పెట్టే గావుకేకల్ని/ గోడలు మింగేస్తుంటాయి', 'కంటి తెరల నిండా నీటిచిత్రం', 'గాలిచీర చెంగుతో దేహాన్ని తడిమి లాలించే అమ్మ', 'జంత్రవాద్యంలా మేఘాల గరగరలు', 'అలల అంచు నీలిరంగు చీర', 'ముసుగులు చిగురిస్తున్నాయి', 'వేట కొడవళ్ళలా కనిపించే ప్రశ్నార్థకాలు', 'రాతిపొడి గాలి నిండా చల్లినట్టు', 'ముత్యపు బుగ్గపై దిష్టిచుక్కలా', "ఎన్నాళ్లైందో నన్ను నేను కలుసుకుని', 'లోయ అంచున నిద్రపూల నది', 'కాలం పాదాలకింద ధూళిరేణువులు', 'ఆకాశం ఊదిన మబ్బు బుడగల్లా', 'నిద్రపిట్ట వేకువలోకి ఎగిరిపోయింది', 'ఆమె కోపంలా ఉంది వేసవి రాత్రి', 'కాలాన్ని తింటున్న అక్షరాల ఆకలి' వంటి అక్షరతళుకులు మెరుపులుగా ఎగిసి కవిత్వాన్ని సారవంతం చేస్తాయి. ఈ 'నిశాచరుడి దివాస్వప్నం' కవితా సంపుటిని చదువుతున్నంతసేపూ, కవిత్వానుభూతి స్పర్శతో క్షణాలు అక్షరాలుగా మారి గడిచిపోతాయి. ఆ మమేక స్థితిలోంచి బయట పడాలంటే ఊపిరి తీసే సందర్భాలు కోసం చివరిదాకా ఎదురు చూడాల్సిందే.

– మానాపురం రాజా చంద్రశేఖర్
77940 39813

24న రాష్ట్ర కథా రచయితల సమాలోచన

తూర్పు గోదావరి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో 'కథ : ఏమిటి – ఎందుకు –ఎలా?' శీర్షికన నవంబరు 24వ తేదీ ఆదివారం ఒకరోజు కథా సదస్సు జరుగుతుంది. డా. పి.చిరంజీవినీ కుమారి, నందూరి రాజగోపాల్, మహ్మద్ ఖదీర్‌బాబు, డా.ఆలూరి విజయలక్ష్మి, వాడ్రేవు వీరలక్ష్మి దేవి, దాట్ల దేవదానం రాజు, జి.వెంకటకృష్ణ, చోరగుడి జాన్సన్, అద్దేపల్లి ప్రభు, శిఖామణి, డా.ఎల్.కె.సుధాకర్, కుప్పిలి పద్మ తదితరులు వివిధ అంశాలపై ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా 30 మంది కథకుల కథాసంపుటి ఆవిష్కరణ జరుగుతుంది. ఔత్సాహిక కథా రచయితలు రూ.200 రిజిస్ట్రేషన్ రుసుము జి.వి.కె.వర్మ, 9866145951 నంబర్‌కు ఫోన్ పే ద్వారా చెల్లించి సదస్సులో పాల్గొనవచ్చు. వివరాలకు : మాకినీడి సూర్య భాస్కర్‌ను 94915 04045 నంబర్‌లో సంప్రదించ వచ్చు.

– తూర్పు గోదావరి జిల్లా రచయితల సంఘం, కాకినాడ

జూపాక సుభద్రకు మేరీరాయ్ స్మారక పురస్కారం

దళిత సాహిత్య సాంస్కృతిక రంగంలో విశేష కృషి చేసిన మహిళకు గుర్తింపు కోసం – 'డా. శ్రీకాకుళపు జాయ్ అడిల్ మేరీరాయ్ స్మారక ప్రతిభా పురస్కారం' కృష్ణా జిల్లా ఉయ్యూరు కేంద్రంగా ఏర్పాటు అయింది. ఈ ఏడాది దాన్ని తెలంగాణ సాంస్కృతిక– సాహిత్య సేనాని శ్రీమతి జూపాక సుభద్రకు 22.11.2024 శనివారం విజయవాడ ఎగ్జిక్యూటివ్ క్లబ్‌లో జరిగే సాహితీ కార్యక్రమంలో అందచేస్తారు. రూ.20 నగదు, జ్ఞాపిక అందిస్తారు.

అక్షరాల తోవ జాతీయ స్థాయి కథల పోటీ- 2025

అక్షరాల తోవ సాహితీ సంస్థ 7వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో కథల పోటీ నిర్వహిస్తోంది. 3 ఉత్తమ కథలకు రూ.2వేల చొప్పున సమాన బహుమతులు; 3 మంచి కథలకు రూ.500 చొప్పున ప్రోత్సాహక బహుమతులు ఉంటాయి. ఏదైనా సామాజిక అంశాన్ని కథా వస్తువుగా స్వీకరించవచ్చు. ఏ4 సైజ్‌లో 5 పేజీలకు మించకుండా కథలు డిటిపి చేసి పంపించాలి. హామీపత్రం జతచేయాలి. కథలను డిసెంబర్ 10, 2024 లోపు కింది చిరునామాకు పోస్ట్ లేదా కొరియర్ ద్వారా మాత్రమే పంపించాలి. వివరాలకు నామా పురుషోత్తం 98666 45218, దాసరోజు శ్రీనివాస్ 90109 72169, రాచమళ్ళ ఉపేందర్ 98492 77968 నెంబర్లను సంప్రదించవచ్చు. కథలను పంపించాల్సి చిరునామా : రాచమళ్ళ ఉపేందర్, స్టార్ ఆఫ్ సెట్ ప్రింటర్స్, శాంతి లాడ్జి ఎదురుగా, స్టేషన్ రోడ్, ఖమ్మం – 507001.

– అక్షరాల తోవ సాహితీ సంస్థ, ఖమ్మం

17న 'అంతరంగ వీక్షణం' గ్రంథావిష్కరణ

నవంబరు 17న ఆదివారం ఉదయం 10 గంటలకు విజయవాడ బందరురోడ్డులో గల ఠాగూర్ గ్రంథాలయంలో మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ ఆధ్వర్యంలో సాహితీవేత్తలతో కొమ్మువరపు విల్సన్ రావు ముఖాముఖిల సంకలనం 'అంతరంగ వీక్షణం' గ్రంథావిష్కరణ సభ జరుగనుంది. వర్ల రామయ్య ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. సాహితీ విమర్శకులు జి.లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించే ఈ సభలో డా. సుంకర గోపాల్, అన్నవరపు బ్రహ్మయ్య, సత్యాజీ పాల్గొంటారు.

– కలిమిశ్రీ, మల్లెతీగ సాహిత్య సేవ సంస్థ

ఉమ్మడిశెట్టి అవార్డు - 2024, కవులకు విజ్ఞప్తి

37వ ఉమ్మడిశెట్టి సత్యాదేవి సాహితీ అవార్డు – 2024 కోసం కవుల నుంచి 2024లో ప్రచురితమైన కవితా సంపుటాలు ఆహ్వానిస్తున్నాం. ఎంపికైన అవార్డు విజేతకు రూ.ఆరు వేల నగదు, షీల్డ్‌తో సత్కారం ఉంటుంది. 10.1.2025లోగా నాలుగు ప్రతులు 'డా. రాధేయ, ఛైర్మన్, ఉమ్మడిశెట్టి లిటరరీ ట్రస్ట్, 13–1–606–1 షిర్డీ నగర్, రెవిన్యూ కాలనీ ,అనంతపురం – 515001' చిరునామాకు పంపాలి. వివరాలకు 99851 71411 నెంబరును సంప్రదించొచ్చు.

– రాధేయ

కొమరాడలోకి మళ్లీ ఏనుగుల గుంపు

ప్రజాశక్తి-పార్వతీపురం రూరల్

మన్యం జిల్లాలో రైతులు, గిరిజనులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఏనుగుల గుంపు మళ్లీ జిల్లాలోకి ప్రవేశించింది. గత నెలలుగా పార్వతీపురం మండలంలో ప్రవేశించిన ఏనుగులు.. పంటలను నాశనం చేసి, రైతులకు తీవ్ర నష్టం మిగిల్చాయి. రెండు రోజుల క్రితం ఆంధ్రా - ఒడిశా సరిహద్దు ప్రాంతానికి చేరుకున్న ఏనుగులు.. ఒడిశాలోకి ప్రవేశిస్తాయని అంతా భావించారు. ఏనుగులను ఎఒబి సరిహద్దు దాటించడానికి అటవీ శాఖ అధికారులు కూడా ప్రయత్నించారు. అయినా ఫలితం లేకపోయింది. పార్వతీపురం మండలాన్ని వీడి పెద్దమరికి మీదుగా ఆదివారం కొమరాడ మండలంలోని నందపురం గ్రామం వైపు వెళ్లాయి. గత రెండు రోజులుగా పార్వతీపురం మండలంలోని అడ్డూరువలస, పిట్టలవలస గ్రామాలలో సంచరించి నాశనం చేసిన వరి పంటకు పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

తెలుగు దీపానికి శాశ్వత వెలుగు సిపి బ్రౌన్

- యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ విసి కృష్ణారెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

తెలుగు భాషా సాహిత్యాలు తాళపత్రాల్లో అగ్గిపురుగులకు ఆహుతవుతూ మిణుకు, మిణుకుమంటున్న దశలో తెలుగు దీపానికి శాశ్వత వెలుగు నిచ్చిన మహనీయుడు ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ అని యోగివేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ విసి ఆచార్య కె.కష్ణారెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆదివారం 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ 226వ జయంతిని నిర్వహిం చారు. ముందుగా రాజీవ్ మార్గ్‌లోని బ్రౌన్ విగ్రహానికి, సమావేశ మందిరంలోని సి.పి.బ్రౌన్ చిత్రపటానికి అతిథులతో కలసి పూలమాల సమర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.పి.బ్రౌన్‌లో మనం ఆదర్శంగా తీసుకోవాల్సిన మూడు సద్గుణా లున్నాయన్నారు. అవి క్రమశిక్షణ, పట్టుదల, నిబద్ధత అని వివరించారు. ఆ లక్షణాలతో సుమారు 15 మంది పండితులను పోషించి కడప గడపలో ఆయన సాహిత్య యజ్ఞాన్ని నిర్వహించారన్నారు. డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రి, స్థలదాత సి.కె.సంపత్ కుమార్ లాంటి ప్రముఖులతో కలసి బ్రౌన్ నివసించిన బంగళా శిథిలాలపైనే సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాల యమనే జ్ఞానసౌధాన్ని నిర్మించి చిరకీర్తులయ్యారన్నారు. విశిష్ట అతిథి, యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ఊపిరి కోల్పోతున్న తెలుగు భాషకు ప్రాణం పోయడానికి సి.పి.బ్రౌన్ దిగివచ్చాడన్నారు. సభాధ్యక్షులు, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ డేవిడ్ బ్రౌన్, కౌలే దంపతులకు రెండవ సంతానంగా సి.పి.బ్రౌన్ జన్మించారన్నారు. మద్రాసులో శిక్షణలో ఉన్నప్పుడు తొలిసారిగా వెలగపూడి కోదండరామయ్య పంతులు దగ్గర తెలుగు నేర్చుకున్నారన్నారు. గౌరవ అతిథి, విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ పి.సంజీవమ్మ మాట్లాడుతూ ఆంగ్లేయుడైన బ్రౌన్ తన మాతభాష కానటువంటి తెలుగుపై పట్టు సాధించి నిఘంటువుల నిర్మాణం చేస్తే తెలుగువారైన మనం మాతభాషను నిర్లక్ష్యం చేస్తూ ఆంగ్లంపై మక్కువ పెంచుకోవడం పట్ల ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను, సాహితీవేత్త ఎస్.ఆర్.ప్రతాపరెడ్డిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 171 / 2024

BETWEEN:
Union Bank of India, Gannavaram -1 Branch, rep by its Chief Manager, Krishna District. ... **Applicant Bank**
AND :
Mr. Baji Shaik ... **Defendants**

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
Defendant 1 : Mr. Baji Shaik, S/o. Khasim, D.No. 2-20, Indira Nagar, Yenamalakuduru, Krishna District, AP.
And Also at : Mr. Baji Shaik, S/o. Khasim, Flat No. SF-1, 2nd Floor, Sarada Nilayam, Plot No. 9, R.S.No. 122/1A, D.No. 1-219, Kanuru Panchayat, Penamaluru Mandal, Krishna District, AP

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendant 1) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 26-11-2024** to answered the claim.
2) You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3) If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5) Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 1st day of November, 2024 at Visakhapatnam.

Signature of the Officer Authorised
Debts Recovery Tribunal, Visakhapatnam

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 21 / 2024

BETWEEN:
Union Bank of India, (Erstwhile Andhra Bank) Governorpet Branch, Vijayawada, Rep. by its Chief Manager, ... **Applicant Bank**
AND :
M/s. Basilica Corporation & an another ... **Defendants**

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
Defendant 1 : M/s. Basilica Corporation, Rep. by its Proprietor Govindu Lourdu Raju, D.No. 10-21 A, Bellamvari Street, Prasadampadu, Vijayawada.
Defendant 2 : Mr. Govindu Lourdu Raju, D.No. 10-21 A, Bellamvari Street, Prasadampadu, Vijayawada.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendant 1, 2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 25-11-2024** to answered the claim.
2) You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3) If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5) Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 1st day of November, 2024 at Visakhapatnam.

Signature of the Officer Authorised
Debts Recovery Tribunal, Visakhapatnam

'పోస్టు'మార్టం

- సోషల్‌మీడియా పోస్టులపై పోలీస్ నోటీసులు
- తెలంగాణ వ్యాప్తంగా 120 మందికిపైగా వివరణ
- విజయవాడ సైబర్ క్రైం స్టేషన్‌కు యాక్టివిస్టులు
- పోస్టుతో సంబంధం లేని గ్రూప్ సభ్యులకూ పిలుపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సోషల్ మీడియా పోస్టులపై నిఘా పెట్టింది. ప్రభుత్వ వ్యతిరేక పోస్టులపై సైబర్ అస్త్రాన్ని ప్రయోగిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు లోకేష్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారనే కారణంతో తెలంగాణలోని పలు జిల్లాలకు చెందిన 120 మందికి పోలీసులు నోటీసులిచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో ఇలా 260 మందికి సైబర్ క్రైం పోలీసులు బిఎన్ఎస్ 179 నోటీసులు పంపిణీ చేశారు. నోటీసులో సూచించిన తేదీన విజయవాడ సైబర్ క్రైం స్టేషన్‌కు రావాల్సిందిగా ఆ రాష్ట్ర పోలీసులు ఫోన్‌లు చేస్తున్నారు. రెండురోజులుగా విడతల వారీగా పలువురు వెళ్లి సైబర్ స్టేషన్‌లో వివరణ ఇచ్చి వస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది వివిధ వృత్తుల్లో ఉన్నారు. జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, ఉద్యోగస్తులు, రైతులు, కార్మికులకు సైతం నోటీసులు అందాయి. వీరిలో కొందరు మాజీ ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖరరెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల అభిమానులు, ఆ పార్టీ వారు ఉన్నారు. కొందర్ని ఆయా గ్రూపులకు చెందిన అడ్మిషన్‌లు యాడ్ చేశారు. అయితే, వీరెవరికీ వాట్సప్ గ్రూపులో వచ్చిన పోస్టుతో సంబంధం లేదు. వీరు ఆ పోస్టు పెట్టిన గ్రూపులో ఉండటమే వీరు చేసిన నేరంగా పరిగణిస్తూ సైబర్ క్రైం పోలీసులు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది.

ఆ పోస్టు గురించే చాలా మందికి తెలియదు

తెలంగాణ కేంద్రంగా 'వైఎస్ఆర్ సోషల్ మీడియా

ఖమ్మం జిల్లా, ఆంధ్రా సింహం, జయహో జగనన్న, వైఎస్ఆర్ కుటుంబం..' తదితర నాలుగు వాట్సాప్ గ్రూపులు ఉన్నాయి. వీటిలో ఒక్కో దాంట్లో గరిష్టంగా 400 మంది వరకు సభ్యులు ఉన్నారు. ఎపి ప్రభుత్వం ఇటీవల సోషల్ మీడియా పోస్టులపై నిఘా పెట్టింది. దీనిలో భాగంగా మంత్రి లోకేష్‌పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలతో పోస్టులు పెట్టారంటూ తెలంగాణా రాష్ట్రంలోని నిజామాబాద్‌కు జిల్లా మెండోర గ్రామానికి చెందిన వాట్సప్ గ్రూప్ అడ్మిన్ బద్దం అశోక్‌రెడ్డిపై ఎపి పోలీసులకు ఆ రాష్ట్ర టిడిపి నాయకుడొకరు ఫిర్యాదు చేశారు. దీంతో ఎన్‌టిఆర్ పోలీసు కమిషనరేట్ సైబర్ క్రైం పిఎస్ పోలీసులు అండర్ సెక్షన్ 79, బిఎన్ఎస్ 353 (2), 356 (2) ఐటీ యాక్ట్ 2008 సైబర్ క్రైం కింద కేసు నమోదు చేసి ఆయా గ్రూపుల్లో ఉన్న వారందరికీ నోటీసులు జారీ చేశారు. రెండ్రోజులుగా వారు విజయవాడ సైబర్ క్రైం స్టేషన్‌కు హాజరవుతున్నారు. అక్కడ ఇచ్చిన ప్రొఫార్మాను నింపి ఈ పోస్టుతో తమకు ఎలాంటి సంబంధమూ లేదని వివరణ ఇచ్చి వస్తున్నారు. తెలంగాణ నుంచి రోజుకు 30 మంది చొప్పున రెండ్రోజులుగా వెళ్లి వివరణ ఇస్తున్నారు. అయితే, సంబంధిత పోస్టు తామున్న వాట్సాప్ గ్రూపులో పోస్టు అయిన విషయమే వీరిలో చాలా మందికి తెలియకపోవడం గమనార్హం. ఆ గ్రూపుల్లో ఉన్నందుకు తమపై కేసు నమోదు చేశారని తెలిశాక పలువురు ఆయా గ్రూపుల్లో నుంచి లెఫ్ట్ అవుతున్నారు.

నాకు ఎలాంటి సంబంధమూ లేదు..
రామకృష్ణనాయక్, సీనియర్ జర్నలిస్టు

ఆ పోస్టుతో నాకు ఎలాంటి సంబంధమూ లేదు. నేను సభ్యుడిగా ఉన్న వైఎస్ఆర్ కుటుంబం వాట్సాప్ గ్రూపులో ఆ పోస్టు పెట్టిన విషయమే నాకు తెలియదు. కానీ నన్ను శుక్రవారం విజయవాడ సైబర్ క్రైం స్టేషన్‌కు రప్పించి వివరణ తీసుకున్నారు. గ్రూపు అడ్మిన్‌గా ఉన్న వ్యక్తితోనూ పరిచయం లేదు. నేను ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్రలోని అనేక గ్రూపుల్లో మెంబర్‌గా ఉన్నాను. అందులో ఎవరో ఒకరు ఏదో ఒక వ్యతిరేక పోస్టు చేశారని అందర్నీ బాధ్యులను చేస్తూ కేసులు పెట్టడం సరికాదు.

ఉల్లాసంగా పాపికొండల విహారయాత్ర

- శని, ఆదివారాల్లో గోదావరి తీరంలో పర్యాటక సందడి
- 14 బోట్లులో తరలిన 720 మంది సందర్శకులు
- మధురానుభూతి మిగుల్చుతోందని పర్యాటకుల హర్షం

ప్రజాశక్తి- దేవీపట్నం (అల్లూరి జిల్లా)

పాపికొండలు పర్యాటక ప్రాంతం సందర్శకులతో కళకళలాడింది. శని, ఆదివారాలు గోదావరి నదిలో పర్యాటక బోట్లు సందడి చేశాయి రెండు రోజుల్లో విహారయాత్రకు భారీగా పర్యాటకులు వెళ్లారు.. దేవీపట్నం మండలం నుంచి పాపికొండల విహారయాత్రకు ప్రతిరోజు పర్యాటక బోట్లు వెళుతున్నాయి. శని ఆదివారాల్లో మాత్రం పర్యాటకుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. శనివారం ఏడు పర్యాటక బోట్లలో 320 మంది పర్యాటకులు వెళ్ళగా, ఆదివారం 7 పర్యాటక బోట్లలో 400 మంది పర్యాటకులు గోదావరి నదిలో పాపికొండలు విహారయాత్రకు వెళ్లారు. ఈ రెండు రోజులు బోట్ల యజమానులకు, టూరిజం శాఖకు ఆదాయాన్ని తీసుకొస్తున్నాయి. ఉదయం 9 గంటలకు బయలుదేరిన పర్యాటక బోట్లు, గోదావరి నది చుట్టుపక్కల ఉన్న ప్రకృతి అందాలను తిలకించే అవకాశాన్ని సందర్శకులకు కల్పిస్తూమధ్యాహ్నం సమయానికి పాపికొండలకు చేరుకుంటారు. అక్కడ పేరంటాలపల్లి వద్ద శివాలయాన్ని దర్శించుకుని, పర్యాటక ప్రాంతాలను తిలకించి తిరిగి ప్రయాణం అవుతారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోచమ్మ తల్లి ఆలయం వద్ద ఉన్న బోట్ పాయింట్ వద్దకు చేరుకుంటారు. విహారయాత్రకి వెళ్లే పర్యాటకులు అందరికీ అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఒక్కరికీ లైఫ్ జాకెట్లు ఇస్తున్నామని టూరిజం శాఖ అధికారులు తెలిపారు. పర్యాటకులందరూ లైఫ్ జాకెట్లు వేసుకోవడం, ఇతర అన్ని జాగ్రత్తలు తీసుకున్న తర్వాతే బోట్లు గోదావరి నదిలో ప్రయాణిస్తున్నాయని తెలిపారు. కాగా విహారయాత్రకు వెళ్లిన పర్యాటకులు అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు..ఇక్కడ ప్రదేశాలు అద్భుతంగా ఉన్నాయని అంటున్నారు.

ఉత్తరాంధ్రకు ఎయిర్‌పోర్టు మెగా ప్రాజెక్టు

- కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

ప్రజాశక్తి- భోగాపురం

భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకి ఒక మెగా ప్రాజెక్టని కేంద్ర పౌరవిమానాయశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. విమానాశ్రయ నిర్మాణ పనులను వేగవంతరం చేసేందుకు నెలనెలా పనులను పరిశీలిస్తున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా ఆదివారం విమానశ్రయ టెర్మినల్, రన్‌వే తదితర పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విమానాశ్రయాలు ఉన్నచోట జాబ్ గ్రోత్ పెరిగిందని అన్నారు. టూరిజం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అంతేకాక చిన్నచిన్న కంపెనీలు వస్తే ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. భోగాపురం విమనాశ్రయం పనులు పూర్తయితే ఉత్తరాంధ్ర ఉమ్మడి జిల్లాలైన విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఎంతో అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఇది ఉత్తరాంధ్రకే మెగా ప్రాజెక్టని తెలిపారు. అందుకు నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఖచ్చితంగా 2026 జూన్ నాటికి పనులు పూర్తి చేయాలని దృఢనిశ్చయంతో ఉన్నామని అన్నారు. జీఎమ్మార్ సంస్థ ప్రతినిధి రామరాజు పనులు గురించి మంత్రికి వివరించారు.

పనులను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

విద్యుత్తు బిల్లుల 'షాక్'

- జిల్లా ప్రజలపై రూ.267 కోట్లు భారం
- సర్దుబాటు ఛార్జీల పేరిట ఈనెల నుంచి అదనపు వసూలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

వినియోగదారులకు విద్యుత్ షాక్ తగలింది. సర్దుబాటు ఛార్జీల పేరిట ట్రూఅప్ ఛార్జీలను ప్రభుత్వం ఈ నెల నుంచే పెంచింది. 15నెలలు పాటు ఈ బాదుడు కొనసాగనుంది. అధికారంలోకి రాకముందు విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని చెప్పిన టిడిపి కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోపోగా ప్రజలపై భారాలు వేసి బాదుడు ప్రారంభించింది. దీంతో ఈనెల విద్యుత్తు బిల్లులు గతం కంటే అధికంగా రావడంతో వినియోగదారులు లబోదిబోమంటున్నారు. నష్టాల పేరిట 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అదనపు సర్దుబాటు ఛార్జీలను 15 నెలల పాటు వసూలు చేసేందు డిస్కంలకు ఎపి విద్యుత్ నియంత్రణ మండలి ఇటీవల అనుమతులిచ్చింది. దీంతో 2026 జనవరి వరకూ విద్యుత్ ఛార్జీలతోపాటు అదనపు బాదుడు తప్పదు.

విజయనగరం జిల్లాలో విద్యుత్ గృహ వినియోగ కనెక్షన్లు 5,72,464, వాణిజ్య కనెక్షన్లు 61282, పరిశ్రమలు 2753, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంస్థలకు సంబంధించిన కనెక్షన్లు 11423 ఉన్నాయి. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పలుమార్లు పెంచింది. దీనికితోడు ట్రూఅప్ ఛార్జీల పేరిట వినియోగదారులపై భారం మోపింది. 2019కు ముందు టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.100 నుంచి రూ.150 వరకూ సామాన్య కుటుంబానికి విద్యుత్ ఛార్జీలు ఉండేవి. కానీ వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అవి రెట్టింపయ్యాయి. 100 నుంచి 150 శాతానికి పెరిగాయి. తాజాగా అధికారంలోకి వచ్చిన టిడిపిప్రభుత్వం మళ్లీ అదనపు ఛార్జీల పేరిట భారం వేసింది. విజయనగరం పావని నగర్ లో నివాసం ఉంటున్న ఎస్.ఆదిలక్ష్మి ఇంటికి నవంబర్ 1 తేదీ నాటికి విద్యుత్ బిల్లు రూ.275 రాగా, దానికి అదనంగా రూ.226 ట్రూ ఆఫ్ ఛార్జీలు జత చేసి రూ.502 విద్యుత్తు బిల్లు వచ్చింది. రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో పాన్ షాప్ నడుపుతున్న బి.సతీష్ అనే యజమానికి 2036 ఒరిజనల్ బిల్లు రాగా దానికి 654 రూపాయిలు అదనంగా ట్రూ ఆఫ్ ఛార్జీలు తోడై రూ.2700 బిల్లు రావడంతో ఆయన లబోదిబోమంటున్నాడు.

ఇలా గృహ, వాణిజ్య, పరిశ్రమలకు విద్యుత్ బిల్లులతో సమానంగా ట్రూ అప్‌ఛార్జీలు విధించడంతో జిల్లా ప్రజలపై రూ. 267 కోట్లు భారం పడనుంది. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సర్‌ఛార్జీల రూపంలో యూనిట్ ధర రూ.1.50 పైసలు పెంచింది. 30 యూనిట్లలోపు వినియోగిస్తే యూనిట్‌కు రూ.1.90 వసూలు చేస్తున్నారు. తాజాగా ఈ సర్దుబాటు ఛార్జీలతో అది రూ.3.20కు పెరగనుంది. అలాగే 400యూనిట్ల వరకూ ఖర్చుచేసే వినియోగదారుడికి ఇప్పటివరకూ యూనిట్‌కు రూ.9.75 వసూలు చేస్తుండగా.. ఇక నుంచి రూ.12.30 పైసల వరకూ పెరగనుంది. ఈ లెక్కన జిల్లాలో గృహ వినియోగదారులపై రూ.38 కోట్లు, వాణిజ్య వినియోగదారులపై రూ.9 కోట్లు, పరిశ్రమలపై రూ.201 కోట్లు, ప్రభుత్వ కార్యాలయాలు,పలు సంస్థలపై రూ.19 కోట్లు భారం పడింది. సెప్టెంబరు నెలకు సంబంధించి విద్యుత్‌చార్జీల రూపంలో అన్ని రకాల వినియోగదారుల నుంచి రూ.97.16కోట్లు అదనంగా వసూలు చేశారు. కానీ ఇప్పుడు సర్దుబాటు ఛార్జీల రూపంలో మోత మోగడంతో రూ.267 కోట్లుకు పెరిగింది.

తగ్గించిన ఆవుపాల సేకరణ ధర పెంచాలని 29న చలో విశాఖ డెయిరీ

- ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ

ప్రజాశక్తి-పార్వతీపురం

విశాఖ డెయిరీ యాజమాన్యం తగ్గించిన ఆవు సేకరణ ధరను పెంచాలని ఈ నెల 29న చలో విశాఖ డెయిరీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ తెలిపారు. ఆదివారం పార్వతీపురంలోని సుందరయ్య భవనంలో జిల్లా పాల రైతుల సంఘం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రైతుకు పాల ధర గిట్టుబాటు కావడం లేదన్నారు. గడ్డి, దాణా, పశువైద్యం, కృత్రిమ గర్భధారణ అన్నిటికీ ధరలు పెరిగాయని తెలిపారు. పెరిగిన ఖర్చుల నిష్పత్తిలో పాల సేకరణ ధర పెంచాలని అడుగుతున్నా, రైతు కోరికను పట్టించుకోని యాజమాన్యం ఇప్పటివరకు ఉన్న ధరను కూడా తగ్గించడం మరీ అన్యాయమన్నారు. తగ్గించిన పాల ధర పెంచాలని పాల రైతులు పెద్ద సంఖ్యలో విశాఖ డెయిరీ ముందు అక్టోబర్ 29న ధర్నా చేస్తే, డెయిరీ జీఎం వచ్చి బోర్డు మీటింగ్ వేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. నేడు మాట తప్పి తగ్గించిన ధరలతోనే పాల బిల్లులు వేస్తున్నారని, పాల రైతాంగం ఐక్యతతో ఈ దురాగతాన్ని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. విశాఖ డెయిరీకి 7 జిల్లాల నుంచి సుమారు 3.5 లక్షల మంది రైతులు రోజుకు 9 లక్షల లీటర్ల పాలు పోస్తున్నారని తెలిపారు. పాల రైతుల చెమట కష్టంతో అభివృద్ధి చెందిన విశాఖ డెయిరీ వేలకోట్ల ఆస్తులు కూడబెట్టుకుంటున్నా, ఈ అభివృద్ధిలో వచ్చిన ఫలాలు ఏవీ రైతుకు దక్కకుండా దారి మళ్లిస్తూ భారాలు మాత్రం రైతులపై వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -పాడేరు

ఏజెన్సీలోని కాఫీ తోటల రైతు కూలీల పిల్లల విద్యాభ్యాసంకు కాఫీ బోర్డ్ అందిస్తున్న ఉపకార వేతనాలు పొందడానికి ఈ నెల 30 వరకు దరఖాస్తులు చేసుకోవడానికి గడువు ఉందని కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ /పోలిటెక్నిక్ /ఐటిఐ చదువుతున్న వారికీ రూ. 5000, డిగ్రీ వారికి రూ. 7,500, పీజీ వారికీ రూ 15,000 ఆపై కోర్సుల వారికీ రూ. 20,000 లను ఉపకార వేతనం గా కాఫీ బోర్డు ద్వారా ఇస్తుందని ఆయన తెలిపారు. గత సంవత్సర సెమిస్టర్‌లో ఎస్సి, ఎస్టీ వారు 50శాతం, ఇతరులు 60శాతం ధాటి మార్కులు పొంది ఉండాలని చెప్పారు. కేంద్ర కాఫీ బోర్డ్ కార్యాలయంలో పూర్తి వివరాలను తెలుసుకొని అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు

రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ (తిరుపతి జిల్లా)

అప్పుల బాధలు తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్ వరత్తూరుకు చెందిన ఎస్ లోకనందం (40) తనకున్న రెండు ఎకరాల్లో వరి పంట సాగుచేసేవారు. పంట సాగు నిమిత్తం గతంలో రూ.50 వేలు అప్పు చేశారు. వర్షాభావం, చీడపీడలతో పంట చేతికందకపోవడంతో అప్పు తీర్చడం కష్టమైంది. దీంతో చేసిన అప్పు రెండింతలైంది. దీంతో, మనస్తాపం చెంది పొలం వద్దకెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. లోకనాదంకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 1273 / 2023

BETWEEN:
Union Bank of India, (Erstwhile Andhra Bank), Machavaram Branch, Rep. by its Authorized Officer ... **Applicant Bank**
AND :
Mr. Dandibothula Satya Siva Sankara Subrahmanya Sastry ... **Defendants**

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
Defendant 1 : Mr. Dandibothula Satya Siva Sankara Subrahmanya Sastry, S/o. Lakshminarasimha Murthy, D.No. 7-91/1, Near Pala Bazar, Govidndaryula Agraharam, Prasadampadu, Vijayawada - 521108

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendant 1) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 18-11-2024** to answered the claim.
2) You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3) If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5) Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 1st day of November, 2024 at Visakhapatnam.

Signature of the Officer Authorised
Debts Recovery Tribunal, Visakhapatnam

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 172 / 2024

BETWEEN:
Union Bank of India, Gannavaram-1 Branch, Krishna District. Rep. by its Chief Manager ... **Applicant Bank**
AND :
Mrs. Yamparla Anusha ... **Defendants**

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
Defendant 1 : Mrs. Yamparla Anusha, W/o. Yedlavalli Rajesh, D.No. 1-225/4, Sai Nagar, Flat No. B-1, Vignesh Enclave, Poranki, Vijayawada, NTR District, AP - 521137.
And Also at : Mrs. Yamparla Anusha, W/o. Yedlavalli Rajesh, Flat No. 102, Movva Heights, D.No. 1-219, Poranki, Vijayawada, NTR District, Andhra Pradesh - 521137.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendant 1) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 26-11-2024** to answered the claim.
2) You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3) If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5) Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 1st day of November, 2024 at Visakhapatnam.

Signature of the Officer Authorised
Debts Recovery Tribunal, Visakhapatnam

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 196 / 2024

BETWEEN:
Union Bank of India, (Erstwhile Andhra Bank), Machavaram Branch, Vijayawada, Rep. by its Chief Manager. ... **Applicant Bank**
AND :
Mr. Veeraghantala Venkata Naga Sai Surya Prakash & an another ... **Defendants**

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
Defendant 1 : Mr. Veeraghantala Venkata Naga Sai Surya Prakash, S/o. Veeraghantala Venkata Ramana Murthy, D.No. 23-24-42, Brahmaiah Pantulu Street, Satyanarayanapuram, Vijayawada, NTR District - 520011.
Defendant 2 : Mr. Veeraghantala Venkata Ramana Murthy, S/o. Veeraghantala Surya Prakasam, D.No. 23-24-42, Brahmaiah Pantulu Street, Satyanarayanapuram, Vijayawada, NTR District - 520011.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendant 1 & 2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 20-11-2024** to answered the claim.
2) You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3) If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5) Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 1st day of November, 2024 at Visakhapatnam.

Signature of the Officer Authorised
Debts Recovery Tribunal, Visakhapatnam

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 777 / 2024

BETWEEN:
Union Bank of India, Bharathinagar Branch, Vijayawada, Krishna District, Rep. by its Senior Branch Manager ... **Applicant Bank**
AND :
Mr. Diveela Praveen Kumar & an another ... **Defendants**

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
Defendant 1 : Mr. Diveela Praveen Kumar, S/o. Sivarama Krishna Murthy, Flat No. 204, 1 Ayyappa Towers, Brahmin Street, Kothapeta, Vijayawada, Krishna Dist., AP - 520001.
And Also at : Mr. Diveela Praveen Kumar, C/o. Vijayaganapathi Garlapati Steels, 1 Town, Vijayawada, Krishna District, AP - 520001.
And Also at : Mr. Diveela Praveen Kumar, S/o. Sivarama Krishna Murthy, Flat No. FF-3, First Floor, Balaji Residency, Undavalli Grama Panchayat, Tadepalli Mandal, Guntur District, AP - 522501.
Defendant 2 : Mrs. Veluguri Gnana Alekhya, D/o. V.V. Suresh, D.No. 32-26-61/2, SVR Street, Machavaram, Vijayawada, Krishna Dist, AP-520004
And Also at : Mrs. Veluguri Gnana Alekhya, C/o. Vijayaganapathi Garlapati Steels, 1 Town, Vijayawada, Krishna District, AP - 520001.
And Also at : Mrs. Veluguri Gnana Alekhya, D/o. V.V. Suresh, Flat No. FF-3, First Floor, Balaji Residency, Undavalli Grama Panchayat, Tadepalli Mandal, Guntur District, AP - 522501.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendant 1 & 2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 22-11-2024** to answered the claim.
2) You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3) If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5) Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 1st day of November, 2024 at Visakhapatnam.

Signature of the Officer Authorised
Debts Recovery Tribunal, Visakhapatnam

పిపిఇ కిట్ల కొనుగోలులో గోల్‌మాల్ నిజమే

• యడ్యూరప్ప, శ్రీరాములును ప్రాసిక్యూట్ చేయండి • విచారణ కమిషన్ సిఫార్సు

బెంగళూరు : కోవిడ్ సమయంలో కర్నాటకలోని అప్పటి బిజెపి ప్రభుత్వం రెండు చైనా సంస్థల నుండి పెద్ద ఎత్తున పిపిఇ కిట్లు కొనుగోలు చేసింది. ఈ వ్యవహారంలో భారీగా అవినీతి జరిగిందని, కోట్లాది రూపాయల సొమ్ము దుర్వినియోగం అయిందని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జాన్ మైకెల్ డి కున్హా నేతృత్వంలోని విచారణ కమిషన్ తేల్చింది. దీనికి బాధ్యులైన మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప, అప్పటి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి బి.శ్రీరాములును ప్రాసిక్యూట్ చేయాలని కమిషన్ సిఫార్సు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం చైనా సంస్థల నుండి నేరుగా మూడు లక్షల పిపిఇ కిట్లు కొనుగోలు చేసిందని గుర్తించింది.

ఏం జరిగింది ?

రాష్ట్రానికి 12 లక్షల పిపిఇ కిట్లు అవసరమని 2020 మార్చి 18న నీడ్ అసెస్మెంట్ కమిటీ నిర్ణయించింది. ఏప్రిల్ ఒకటవ తేదీన సమావేశమైన ధర నిర్ణయక కమిటీ ఒక్కో కిట్‌కు రూ.2,117.53 ధరను నిర్ణయించింది. మూడు సంస్థల నుండి కొటేషన్లు తీసుకున్నామని, ఈ అంచనాకు అదే ప్రాతిపదిక అని పరిశ్రమలు, వాణిజ్య శాఖ డైరెక్టర్ తెలిపారు. అయితే కొటేషన్లను అధికారికంగా ఆహ్వానించలేదని విచారణ కమిషన్ గుర్తించింది. ప్రభుత్వ సేకరణలో పారదర్శకతకు సంబంధించిన 1999వ సంవత్సరపు చట్టంలోని సెక్షన్ 4 (ఎ) ప్రకారం కిట్ల కొనుగోలుకు సంబంధించి గ్లోబల్ టెండర్లను పిలవాల్సి ఉంటుంది. అయితే అత్యవసరంగా చర్యలు చేపట్టాల్సి ఉన్నందున ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, ఆరోగ్య మంత్రికి నివేదించారు. వారి అనుమతితో 2020 ఏప్రిల్ 2న లక్ష పిపిఇ కిట్ల సరఫరా నిమిత్తం డిహెచ్‌వి గ్లోబల్ హాంగ్‌కాంగ్ (చైనా) కంపెనీకి కొనుగోలు ఆర్డర్ ఇచ్చారు. ఒక్కో యూనిట్‌కు రూ.2,117.53 ధరను నిర్ణయించారు. ఏప్రిల్ 10న మరో లక్ష పిపిఇ కిట్ల కొనుగోలుకు నేరుగా రెండు ఆర్డర్లు ఇచ్చారు. ఈసారి డిహెచ్‌వి గ్లోబల్ హాంగ్‌కాంగ్ (చైనా)తో పాటు బిగ్ ఫార్మాస్యూటికల్స్‌కు ఆర్డర్లు వెళ్లాయి. యూనిట్ ధరను వరుసగా రూ.2104.53, రూ.2049.84గా నిర్ణయించారు. సంస్థల పంపిన కొటేషన్లను ఏప్రిల్ 1న పరిశీలించినప్పటికీ రెండు కంపెనీల ధరల్లో వ్యత్యాసానికి కారణమేమిటో రికార్డుల్లో నమోదు చేయలేదు. ధరల పెంపు కారణంగా రాష్ట్ర ఖజానాకు రూ.1.22 కోట్ల నష్టం వాటిల్లింది.

కమిషన్ ఏం చెప్పింది?

'కొనుగోళ్లు జరిగిన తర్వాత ముఖ్యమంత్రి అనుమతి తీసుకున్నామని నమ్మించేందుకు జూలై 2న రికార్డుల్లో ఆ విషయాన్ని ప్రస్తావించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకే ఆర్డర్ ఇచ్చినట్లు అంతకుముందు పంపిన నోట్స్ స్పష్టం చేస్తున్నాయి. అంటే ఈ మొత్తం ప్రక్రియ పారదర్శకంగా జరగలేదని, పక్షపాతంతో నిర్ణయం తీసుకున్నారని, తప్పుడు మార్గంలో అనుమతి ఇచ్చారని స్పష్టమవుతోంది' అని కమిషన్ నివేదిక తేల్చింది.

స్థానిక సరఫరాదారులకు ఐదు లక్షల కిట్లు అందించే సామర్ధ్యం లేదని నోట్‌లో వివరణ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి, ఆరోగ్య మంత్రి ఎంపిక చేసుకున్న సరఫరాదారులకే కాంట్రాక్ట్ కట్టబెట్టాలని నిర్ణయించారని, దానిని సమర్ధించుకునేందుకే ఈ వివరణను చూపారని అర్థమవుతోందని నివేదిక తెలిపింది. 'అసాధారణమైన ఐదు లక్షల కిట్లను సరఫరా చేసే సామర్ధ్యం స్థానిక సరఫరాదారులకు లేదని నోట్ షీట్‌లో తెలిపారు. అయితే అంత పెద్ద మొత్తంలో కిట్లను సరఫరా చేయలేమని వారు అశక్తత వ్యక్తం చేసినట్లు రికార్డుల్లో ఎక్కడా లేదు. ముఖ్యమంత్రి, ఆరోగ్య మంత్రి ఎంపిక చేసిన వారి నుండి సరఫరాలను పొందడాన్ని సమర్ధించుకునేందుకే ఈ వివరణను ఇచ్చారని అర్థమవుతోంది' అని నివేదిక వ్యాఖ్యానించింది.

స్థానికుల నుండీ కొనుగోళ్లు

స్థానిక సరఫరాదారుల నుండి పెద్ద ఎత్తున పిపిఇ కిట్లను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన దాఖలాలు ఉన్నాయని నివేదిక తెలిపింది. చైనా కంపెనీలకు కొనుగోలు ఆర్డర్ ఇవ్వడానికి ముందు, ఆ తర్వాత కూడా స్థానిక కంపెనీల నుండి కిట్లను కొనుగోలు చేశారు. ఉదాహరణకు 2020 మార్చి 14న రాష్ట్ర ప్రభుత్వం ఓ స్థానిక కంపెనీ స్పాన్ సర్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నుండి 1.5 లక్షల పిపిఇ కిట్లను కొనుగోలు చేసింది. ఒక్కో కిట్ వెల రూ.330.40. అయితే మార్చి 27న ఈ ఆర్డర్‌ను సవరణ ఇస్తూ సేకరణ ధరను రూ.725కు పెంచారు. దీనికి సంబంధించి అధికారులపై చర్యలు తీసుకోవాలని కూడా కమిషన్ సిఫార్సు చేసింది.

జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..ఆర్మీ అధికారి మృతి

శ్రీనగర్: ఆర్మీ జవాన్లు, ఉగ్రవాదుల మధ్య ఆదివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక ఆర్మీ అధికారి మరణించగా, ముగ్గురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. కిష్త్వార్ జిల్లా మారుమూల అటవీప్రాంతంలో ఆదివారం సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. అక్కడ దాక్కున్న ఉగ్రవాదులు వారిపై కాల్పులు జరపడంతో ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 2 పారా (స్పెషల్ ఫోర్సెస్)కు చెందిన జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జెసిఓ) నాయబ్ సుబేదార్ రాకేష్ కుమార్ మరణించినట్లు ఆర్మీ వైట్ నైట్ కార్ప్స్ తెలిపింది. మరో ముగ్గురు కమాండోలు తీవ్రంగా గాయపడ్డారని పేర్కొంది.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 978 / 2023

BETWEEN:
Union Bank of India, Enikepadu Branch, Krishna District, Rep. by its Chief Manager ... **Applicant Bank**
AND :
Mrs. Borra Lakshmi Manga Thayaru & another ... Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
Defendant 1 : Mrs. Borra Lakshmi Manga Thayaru, W/o. Subba Rao, D.No. 5-35, Thotakura Vari Veedhi, Nidamanuru, Vijayawada Rural, Vijayawada - 521104
And Also at : Mrs. Borra Lakshmi Manga Thayaru, W/o. Subba Rao, D.No. 5-23, Flat No. GF-2, Ground Floor, Ishwarya Palace, Near Post Office, Nidamanuru, Vijayawada, AP - 521104
Defendant 2 : Mr. Borra Subba Rao, S/o. Venkateswara Rao, D.No. 5-35, Thotakura Vari Veedhi, Nidamanuru, Vijayawada - 521104
And Also at : Mr. Borra Subba Rao, S/o. Venkateswara Rao, D.No. 5-23, Flat No. GF-2, Ground Floor, Ishwarya Palace, Near Post Office, Nidamanuru, Vijayawada, AP - 521104
Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendant 1 & 2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 18-12-2024** to answered the claim.
2) You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3) If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5) Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 1st day of November, 2024 at Visakhapatnam.
Signature of the Officer Authorised
Debts Recovery Tribunal, Visakhapatnam

కేరళ పర్యాటకానికి కొత్త శోభ

• నేడు సీ ప్లేన్ ప్రాజెక్టు ప్రారంభం

కొచ్చి : కేరళ పర్యాటక రంగానికి కొత్త శోభ వచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఉడాన్ రీజినల్ కనెక్టివిటీ పథకం కింద సీప్లేన్ సర్వీస్ రాష్ట్రంలో ప్రారంభమవుతుంది. కేరళలోని విమానాశ్రయాలు, నీటి వనరుల మధ్య కనెక్టివిటీని పెంచడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. సీప్లేన్‌లు రన్‌వేలకు బదులుగా నీటిపై టేకాఫ్, ల్యాండ్ అయ్యే విమానాలు. నీటిపై తేలియాడే వాటర్‌డ్రోమ్‌ల నుండి ప్రయాణికులు విమానం ఎక్కుతారు. ఇవి 9, 15, 20, 30 సీట్లతో కూడిన చిన్న విమానాలు. 'డిహావ్‌ల్యాండ్ కెనడా' సీప్లేన్ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు కొచ్చి చేరుకుంది. అక్కడి నుంచి బయల్దేరి 3.30 గంటలకు బోల్గట్టి ప్యాలెస్ వాటర్‌డ్రోమ్‌కు చేరుకుంది. మొదటి సీ ప్లేన్ కొచ్చి నుండి ఇడుక్కికి సోమవారం ప్రారంభమవుతుంది. ఉదయం 9.30 గంటలకు కొచ్చిలోని బోల్గట్టి ప్యాలెస్ నుంచి మంత్రి పిఎ ముహమ్మద్ రియాజ్ జెండా ఊపి ప్రారంభిస్తారు. మున్నార్‌లోని వాటర్ బాడీ వద్ద సీప్లేన్ ల్యాండ్ అవుతుంది. సీప్లేన్ సేవలను ప్రారంభించడం ద్వారా, పర్యాటకులు తక్కువ వ్యవధిలో కేరళలోని మరిన్ని ప్రాంతాలను సందర్శించే అవకాశముందని అధికారులు తెలిపారు. సీప్లేన్ ప్రాజెక్ట్ కేరళలోని నాలుగు విమానాశ్రయాలు, వాటర్ డ్రోమ్‌ల మధ్య కనెక్టివిటీని పెంచడానికి దోహదం చేస్తుంది.

ప్రముఖ తమిళ నటుడు ఢిల్లీ గణేశ్ కన్నుమూత

చెన్నై : ప్రముఖ తమిళ నటుడు ఢిల్లీ గణేశ్ (80) శనివారం రాత్రి కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఈయన.. చెన్నైలో శనివారం రాత్రి 11 గంటల 30 నిముషాలకు తుదిశ్వాస విడిచారు. ఆయన మతిని కుటుంబసభ్యులు ధ్రువీకరించారు. 400కు పైగా చిత్రాల్లో ఆయన నటించారు. వీటితో పాటు తమిళ సీరియల్స్, వెబ్ సిరీసుల్లోనూ నటించారు. ఢిల్లీ గణేశ్ మరణవార్తతో తమిళ, తెలుగు ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. పలువురు సినీ ప్రముఖులు ఈయన మతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు. చివరగా ఈయన కమల్ హాసన్ 'భారతీయుడు 2' మూవీలో కనిపించారు. అంతకు ముందు తెలుగులో ఈయన 'జైత్రయాత్ర', 'నాయుడమ్మ', 'పున్నమినాగు' తదితర సినిమాల్లో నటించారు. షారుఖ్ 'చెన్నై ఎక్స్‌ప్రెస్', సూర్య 'వీడొక్కడే', లారెన్స్ 'కాంచన 3' లాంటి డబ్బింగ్ చిత్రాల్లో ఈయనను చూడొచ్చు. 1976లో ప్రారంభమైన ఢిల్లీ గణేశ్ సినీ ప్రస్థానం.. ఈ ఏడాది వరకు కొనసాగింది. సినిమా ఇండస్ట్రీ రాకముందు ఈయన భారత వైమానిక దళంలోనూ పనిచేశారు. మొదటి సినిమా కె.బాలచందర్ దర్శకత్వంలో పట్టిన ప్రవేశం (1977)లో నటించారు. 1994 కలైమామణి అవార్డును తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ఈయనకు అందించింది.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 433 / 2024

BETWEEN:
Union Bank of India, Gannavaram -1 Branch, Rep. by its Branch Manager, Krishna District. ... **Applicant Bank**
AND :
Mr. Reddy Charla Yuvaraju, S/o. Late. Nagaraju, D.No. 3-5-69, Shiva Nagar, Attapur, Hyderabad, Telangana State - 500048. ... **Defendants**

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
Defendant 1 : Mr. Reddy Charla Yuvaraju, S/o. Late. Nagaraju, D.No. 3-5-69, Shiva Nagar, Attapur, Hyderabad, Telangana State - 500048.
And Also at : Mr. Reddy Charla Yuvaraju, S/o. Late. Nagaraju, D.No. 5-85/2, Dattatreyanagar Colony, Near Rishs High School, Nagaram, Keesara Mandalam, Ranga Reddy District,, Telangana State.
And Also at : Mr. Reddy Charla Yuvaraju, S/o. Late. Nagaraju, Designation : Sr. Associate, Employee No. 00005525, O/o. GMR Rajiv Gandhi International Airport, Shamshabad, Hyderabad, Telangana State.
And Also at : Mr. Reddy Charla Yuvaraju, S/o. Late. Nagaraju, D.No. 8-13-7, Kattavari Street, Wynvhpet, Vijayawada, Krishna District, Andhra Pradesh - 520001
And Also at : Mr. Reddy Charla Yuvaraju, S/o. Late. Nagaraju, Nearest D.No. 12-63, Plot No. 14, R.S.No. 220/3A1, 220/3A2, Flat No. FF-2, First Floor, SKS Enclave, Near Ibrahimpatnam Ring Center, Ibrahimpatnam, Vijayawada, Krishna District, AP
And Also at : Mr. Reddy Charla Yuvaraju, S/o. Late. Nagaraju, R.S.No. 220/3A1, 220/3A2, Flat No. FF-2, First Floor, SKS Enclave, Kanchikacherla, Krishna District, AP.
Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendant 1) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 26-11-2024** to answered the claim.
2) You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3) If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5) Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 1st day of November, 2024 at Visakhapatnam.
Signature of the Officer Authorised
Debts Recovery Tribunal, Visakhapatnam

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 409 / 2022

BETWEEN:
Andhra Bank, Now Union Bank of India, Jaggaiahpet Branch, Krishna District, rep by its Chief Manager. ... Applicant Bank
AND :
M/s. Sri Bhaskara Rice Industries
Rep by its managing Partners & 7 others ... Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
1 : M/s. Sri Bhaskara Rice Industries, Rep. by its Managing Partners Kothuru Venkanna, Hasanabada Rajesh, Sy.No. 382/2A, Door No. 5-45, Near Sri Lakshmi Transport, Vijayawada Road, Jaggaiahpet, Krishna District, AP.
2 : Mr. Kotturu Venkanna, S/o. Ramaiah, H.No. 4-104, Sirikonda Village, Mothey Mandal, Suryapet District, Telangana.
3 : Mr. Hasanabada Rajesh, S/o. Lakshmi Narasaiah, D.No. 3-296/4, Srinagar Colony, Kodad, Suryapet District, Telangana.
4 : Mr. Vempati Venkateswara Rao, S/o. Krishna Murthy, D.No. 1-44, Voila Singhavaram Village, Nadigudem Mandal, Suryapet District, Telangana State - 508206.
5 : Mr. Kasam Srinivasulu, S/o. Somaiah, D.No. 1-12-9/6, Naagubandi, Rammurthi Nagar, Opp. Gowtham Model School, Kodad, Suryapet District, Telangana State - 508206.
6 : Mrs. Hasanabada Ramaneshwari, W/o. Hasanabada Rajesh, D.No. 3-296/4, Srinagar Colony, Kodad, Suryapet District, Telangana - 508206
7 : Smt. Ankathi Susheelamma, W/o. Saidaiah, D.No. 2-38, Karakkayalagudem, Huzurnagar Mandal, Suryapet Dist., Telangana-508204
8 : Mr. Vempati Ranga Rao, S/o. Krishnamurthy, D.No. 12-12/2/3, Srimannarayana Colony, Kodad, Suryapet District, Telangana-508206
Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendant 1 to 8) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 05-12-2024** to answered the claim.
2) You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3) If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5) Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 1st day of November, 2024 at Visakhapatnam.
Signature of the Officer Authorised
Debts Recovery Tribunal, Visakhapatnam

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 778 / 2024

BETWEEN:
Union Bank of India, Bharathinagar Branch, Vijayawada, Krishna District, rep by its Senior Branch Manager. ... **Applicant Bank**
AND :
Mr. Somu Subramanyam & an another ... Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
Defendant 1 : Mr. Somu Subramanyam, S/o. Somu Narasimha Rao, D.No. 41-1-17-4, Ranigari Thota, Bapayya Nagar, Krishna Lanka, Vijayawada, Krishna District, AP - 520013
And Also at : Mr. Somu Subramanyam, S/o. Somu Narasimha Rao, Flat No. FF-1 (1st Floor), Sai Towers, D.No. 12-4, Ravi Subbaiah Colony, Ravi Prasad Street, Yanamalakuduru (Village), Penamaluru Mandal, Vijayawada, Krishna District.
Defendant 2 : Mrs. Somu Sravanthi, W/o. Somu Subramanyam, C/o. Sai Durga Stores, D.No. 30-19-30 A, Chapralavari Street, Ward No. 25, Seetharamapuram, Vijayawada, Krishna District, AP-520008.
And Also at : Mrs. Somu Sravanthi, W/o. Somu Subramanyam, Flat No. FF-1 (1st Floor), Sai Towers, D.No. 12-4, Ravi Subbaiah Colony, Ravi Prasad Street, Yanamalakuduru (Village), Penamaluru Mandal, Vijayawada, Krishna District.
Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendant 1 & 2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 22-11-2024** to answered the claim.
2) You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3) If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5) Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 1st day of November, 2024 at Visakhapatnam.
Signature of the Officer Authorised
Debts Recovery Tribunal, Visakhapatnam

అందరి చూపూ 'పుష్ప 2'పైనే...

థియేటర్లకు పెరుగుతున్న ఆక్యుపెన్సీ



పాన్ ఇండియా మూవీ 'పుష్ప 2' విడుదలకు తేదీ దగ్గరపడుతుండటంతో ఆ చిత్ర యూనిట్ దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. ప్రపంచవ్యాప్తంగా టిక్కెట్ల బుకింగ్‌లు కొనసాగుతున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా 'బాహుబలి-2 రికార్డును బ్రేక్ చేసి పుష్ప 2 మొదటిస్థానంలో నిలిచింది. అమెరికాలో 15వేల టిక్కెట్లు ముందస్తుగా బుకింగ్ కావటం సరికొత్త రికార్డు.

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న సినిమా 'పుష్ప 2 ది రూల్'. 2021లో విడుదలైన బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'పుష్ప' సినిమాకు సీక్వెల్‌గా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. డిసెంబర్ 5న విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్‌ను ఈనెల 15న దేశవ్యాప్తంగా ఒకేరోజు విడుదల చేయటానికి మేకర్లు ఏర్పాటుచేస్తున్నారు. దేశంలో ప్రధాన నగరాలైన పాట్నా, కొచ్చి, చెన్నై, బెంగుళూరు, ముంబై, హైదరాబాద్ నగరాల్లో ఒకేసారి ట్రైలర్ విడుదల చేయనున్నారు. పుష్పరాజ్‌గా అల్లు అర్జున్, హీరోయిన్ శ్రీ వల్లి పాత్రలో రష్మికా మందన్నా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై వై.రవిశంకర్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. 'దిగ్గజ దర్శకుడు రాజమౌళి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా వచ్చిన 'బాహుబలి 2' చిత్రం తమిళనాడులో రికార్డు సృష్టించింది. తమిళంలో మొదటిరోజున దళపతి విజయ్, అజిత్, రజనీకాంత్‌ల తర్వాత ఎవరికి డబుల్ డిజిట్ కలెక్షన్లు లేవు. తమిళంలో విజయ్ 'గోట్' సినిమాను 530 లొకేషన్స్‌లో 803 థియేటర్లలో విడుదలచేశారు. ఇప్పుడు 'పుష్ప-2' ను కూడా అదే రేంజ్‌లో విడుదల చేయబోతున్నాం' అంటూ డిస్ట్రిబ్యూటర్లు ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు తమిళంలో 'బాహుబలి 2' రికార్డు ఉంది. ఈ చిత్రం అక్కడ రూ.80 కోట్లు కలెక్ట్ చేసింది. అయితే ఈ రికార్డును 'పుష్ప 2' అవలీలగా బ్రేక్ చేస్తుంది' అని తమిళ డిస్ట్రిబ్యూటర్ (ఎజిఎస్ బ్యానర్) మాలి నవీన్ వ్యాఖ్యానించటం చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఈ సినిమాలో టాలీవుడ్ టాప్ హీరోయిన్ శ్రీలీల ఓ ప్రత్యేక పాటలో నటించబోతున్నారు. అమెరికాలో ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే 15 వేల టిక్కెట్లు అమ్ముడుపోయాయని మేకర్లు ప్రకటించారు. బాహుబలి 2 తర్వాత అత్యధిక బజ్ ఉన్న చిత్రంగా తమ సినిమా నిలిచిందని వారు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 11,500 స్క్రీన్లలో విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించారు. మన దేశంలో 6500, ఓవర్సీస్‌లో 5000 స్క్రీన్లు ఉన్నాయి.

పీరియాడికల్ చిత్రాలైన 'కంగువా', 'మట్కా'పైనా ఆసక్తి

'కంగువా', 'మట్కా' రెండూ పీరియాడికల్ యాక్షన్ సినిమాలే. హీరోలు సూర్య, వరుణ్‌తేజ్‌లు ఇద్దరూ ఇప్పటివరకూ కనిపించని లుక్‌లో నటించటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

సూర్య హీరోగా శివ దర్శకత్వంలో ఈ నెల 14న విడుదల కానున్న 'కంగువా' సినిమా కూడా భారీగానే థియేటర్లలో విడుదల కాబోతోంది. అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ సినిమాకు ధనుంజయ్ నిర్మాత. ప్రపంచవ్యాప్తంగా 10 వేల స్క్రీన్లలో ఈ సినిమాను ప్రదర్శించటానికి ఏర్పాట్లుచేశామని నిర్మాత ప్రకటించారు. ఏకంగా మొత్తంగా రూ.1000 కోట్లు వసూలు చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లుగా ఇటీవల ఆయన ప్రకటించారు. పార్ట్ 2, పార్ట్ 3 కూడా కథలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. ఈ సినిమాలో సూర్య ఆరు భిన్నమైన అవతారాల్లో కనిపించనున్నారు. దిశా పతానీ కథానాయిక. బాబీదేవోల్ ప్రతినాయకుడు. జగపతిబాబు,యోగిబాబు, కోవై సరళ తదితరులు కీలకపాత్రలు పోషించారు. వరుణ్‌తేజ్ హీరోగా కరుణకుమార్ దర్శకత్వంలో ఈనెల 14న విడుదల కాబోతున్న చిత్రం 'మట్కా'. వైరా ఎవైరా ఎంటర్టైన్మెంట్స్ సంస్థ గోదావరి జిల్లా బ్యాక్ డ్రాప్‌లో గ్యాంబ్లింగ్, జూదం మెయిన్ థీమ్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించింది. ఈ సినిమాలో వరుణ్ సరసన మీనాక్షి చౌదరి నటించారు. బాలీవుడ్ నటి నోరా ఫతే, సలోనితో పాటు నవీన్ చంద్ర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం. మూడు విభిన్న గెటప్‌లలో వరుణ్‌తేజ్ నటించారు.

హిందీ చిత్రాల సీక్వెల్ జోరు బాలీవుడ్‌లో ఆడియన్స్‌ను విశేషంగా అలరించిన చిత్రాల్లో 'భూల్ భూలయా 3', సింగం అగైన్' ఉన్నాయి. హారర్ కామెడీ ఫ్రాంచైజీ 'భూల్ భూలయా' మూడో భాగమైన 'భూల్ భూలయా 3', కార్తీక్ ఆర్యన్ హీరోగా 'సింగం' ఫ్రాంచైజీలో మూడు సినిమా 'సింగం అగైన్' సైతం సందడి చేస్తున్నాయి. అజయ్‌దేవ్‌గణ్ హీరో కాగా అక్షయ్‌కుమార్, జాకీ ష్రాఫ్, అర్జున్ కపూర్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

విడుదలకు సిద్ధమైన సినిమాలు

టాలీవుడ్‌లో ఈనెల మూడోవారంలో విడుదలకు మరికొన్ని సినిమాలు సిద్ధంగా ఉన్నాయి. అశోక్ గల్లా నటించిన 'దేవకీ నందన వాసుదేవ' ఈనెల 14న విడుదల కానుంది. నవీన్‌చంద్ర ప్రధాన పాత్రలో నటించి క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్ 'లెమెన్' ఈనెల 15న విడుదల కానుంది. 'గ్లాడియేటర్ 2' కూడా అదేరోజు విడుదల కానుంది. హిందీ సినిమా 'ది సబర్మతీ రిపోర్ట్' కూడా అదే రోజు విడుదల కానుంది. గోద్రా రైలు దమనకాండ ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో విక్రాంత్ మస్సే ప్రధాన పాత్రధారి. విశ్వక్‌సేన్ హీరోగా నటించిన 'మెకానిక్ రాకీ' ఈనెల 22న విడుదల కానుంది. సత్యదేవ్, డాలీ ధనుంజయ హీరోలుగా నటించిన చిత్రం 'జీబ్రా' కూడా అదే రోజు విడుదల కానుంది.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 690 / 2024

BETWEEN:
Union Bank of India, (Erstwhile Andhra Bank) Benz Circle Branch, Vijayawada, rep by its Chief Manager ... **Applicant Bank**
AND :
Mr. Patti Papa Rao & an another. ... Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
Defendant 1 : Mr. Patti Papa Rao, S/o. Mahankala Rao, Flat No. 202, B-Block, Kalyan Kuteer Apartments, Bhavani Nagar, Uppal, Mallapur, RR District, Telangana - 500076.
And Also at : Mr. Patti Papa Rao, S/o. Mahankala Rao, Flat No. TF-2, C-Block, Sai Narasimha Nilayam, Sri Ramalingeswara Colony, Tadigadapa Donka Road, Yanamalakuduru, Penamaluru Mandal, Krishna District, Andhra Pradesh - 520007.
And Also at : Mr. Patti Papa Rao, S/o. Mahankala Rao, C/o. Chenic Information Network Technologies Pvt. Ltd., 303, Siri Sampada Hi-Tech, Phase-1, Kaveri Hills, Hyderabad - 500033
And Also at : Mr. Patti Papa Rao, S/o. Mahankala Rao, 302, West Block,Twin Towers, Simhapuri Colony, Hyderabad, Telangana -500043.
And Also at : Mr. Patti Papa Rao, S/o. Mahankala Rao, 20-342/7-1, CSR Nagar, Chilakalapudi Mandal, Machilipatnam - 521001.
Defendant 2 : Mrs. Patti Alekya, W/o. Patti Papa Rao, Plot No. 35, Sagar Society, Road No. 2, Banjara Hills, Hyderabad, Telangana - 500034.
And Also at : Mrs. Patti Alekya, W/o. Patti Papa Rao, Flat No. TF-2, C-Block, Sai Narasimha Nilayam, Sri Ramalingeswara Colony, Tadigadapa Donka Road, Yanamalakuduru, Penamaluru Mandal, Krishna District - 520007.
Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendant 1 & 2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 26-11-2024** to answered the claim.
2) You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3) If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5) Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 1st day of November, 2024 at Visakhapatnam.
Signature of the Officer Authorised
Debts Recovery Tribunal, Visakhapatnam

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
01461 - UMFB గుడివాడ బ్రాంచి # 10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ - 521301

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB గుడివాడ (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) శాఖ # 10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూల్ 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తమును** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB గుడివాడ (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) శాఖ # 10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 13-12-2024న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది ఈ-ఆక్షన్‌కి ముందు వరకు**

ఇ-వేలం తేది & సమయం : 13-12-2024, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు

1) ఋణగ్రహీత, కో-అప్లికెంట్ మరియు హామీదారుల వివరములు : 1) శ్రీమతి మొవ్వ రేవతి శ్రీలక్ష్మి, భర్త : శ్రీ యం. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 8/315-9-9-బి, శ్రీ రామచంద్ర నిలయం, శాంతి నగర్, గుడివాడ, కృష్ణా జిల్లా, ఎపి - 521301. **2) శ్రీ యం. వెంకటేశ్వరరావు,** తండ్రి : శ్రీ యం. రామచంద్రరావు, డోర్ నెం. 8/315-9-9-బి, శ్రీ రామచంద్ర నిలయం, శాంతి నగర్, గుడివాడ, కృష్ణా జిల్లా, ఎపి. - 521301. **3) శ్రీ యం. రామచంద్రరావు,** తండ్రి : మొవ్వ వెంకటేశ్వరరావు, డోర్ నెం. 8/315-9-9-బి, శ్రీ రామచంద్ర నిలయం, శాంతి నగర్, గుడివాడ, కృష్ణా జిల్లా, ఎపి. - 521301. **4) శ్రీ కోగంటి పూర్ణచంద్ర ప్రసాద్,** తండ్రి : శ్రీ కె. రజనికుమార్, డోర్ నెం. 8/315-9-10-2, శాంతి నగర్, గుడివాడ, కృష్ణా జిల్లా - 521301.
బకాయి మొత్తం : డిమాండ్ నోటీసు తేది : 25-09-2023 ప్రకారం రూ. 15,84,624.80/- (అక్షరాలా పదిహేను లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల ఇరవై నాలుగు రూపాయల ఎనభై పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, ఛార్జీలు & ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : శ్రీమతి మొవ్వ రేవతి శ్రీ లక్ష్మి మరియు శ్రీ మొవ్వ రామచంద్రరావు గారి పేరిట ఎపి-521301, కృష్ణా జిల్లా, గుడివాడ (మ) మున్సిపాలిటీ, శాంతి నగర్, వలివర్తిపాడు, డోర్ నెం. 8-315-9-9-బి, ఆర్.ఎస్.నెం. 194/1 వద్ద జాయింట్ ఇంటి స్థలములు 447.50 చ॥గ॥లు + 36.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భూమి మరియు అందలి నిర్మించిన భవనం.
ఐటమ్ నెం. 1 : శ్రీమతి మొవ్వ రేవతి లక్ష్మి గారి పేరిట గల 447.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము మరియు అందలి బిల్డింగ్. **ఆస్తికి హద్దులు : తూర్పు :** వీరరాఘవులు గారి స్థలము, **దక్షిణం :** సంబంగి సరస్వతమ్మ గారి స్థలము, **పడమర :** పంచకర్ల లక్ష్మి కుమారి గారి స్థలము, **ఉత్తరం :** బజారు.
ఐటమ్ నెం. 2 : శ్రీ మొవ్వ రామచంద్రరావు గారి పేరిట ఎపి, కృష్ణా జిల్లా, గుడివాడ (మ), శాంతినగర్, వలివర్తిపాడు, ఆర్.ఎస్.నెం. 194/1, డోర్ నెం. 8/315-9-9-బి వద్ద గల 36.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము. **ఆస్తికి హద్దులు : తూర్పు :** వీరరాఘవులు గారి స్థలము, **దక్షిణం :** సంబంగి సరస్వతమ్మ గారి స్థలము, **పడమర :** పంచకర్ల లక్ష్మి కుమారి గారి స్థలము, **ఉత్తరం :** మొవ్వ రేవతి శ్రీలక్ష్మి గారి ఇల్లు.

రిజర్వు ధర : రూ. 84,00,000/- ధరావత్తు : రూ. 8,40,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://ebkray.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. **అధీకృత అధికారి** గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం బ్రాంచి హెడ్ మొబైల్ నెం. **80749 14547,** బ్రాంచి **Mail ID :ubin0801461@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)/ రూల్ 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టం 8(6) /రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 08-11-2024 **అధీకృత అధికారి,**
ప్రదేశం : గుడివాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ UMFB బ్రాంచి**

బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదు

- బెదిరింపులతో పౌరుల గొంతు నొక్కలేరు
- ప్రజలకు భద్రత కల్పించేది ఆవాసాలే
- వాటి కూల్చివేతలో చట్టప్రకారమే వ్యవహరించాలి
- ఉత్తర ప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : బుల్డోజర్ల ద్వారా న్యాయాన్ని అందించడం ఏ నాగరిక న్యాయ వ్యవస్థకూ తెలియని విషయమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. చట్ట ప్రకారం అది ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసింది. ఆస్తులను ధ్వంసం చేస్తామని బెదిరిస్తూ పౌరుల గొంతుకలను అణచివేయలేరని తెలిపింది. ఇలాంటి చర్యలను అనుమతిస్తే 300-ఎ కింద రాజ్యాంగం గుర్తించిన ఆస్తి హక్కు మృతప్రాయం అవుతుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలో న్యాయమూర్తులు జెబి పార్దివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం చెప్పింది. ఈ నెల 6వ తేదీన ఇచ్చిన ఆదేశాలలో దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. 2019లో రహదారి విస్తరణ పేరుతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఓ వ్యక్తి ఇంటిని కూల్చివేసింది. నోటీసు ఇవ్వకుండానే ప్రభుత్వం తన ఇంటిని ధ్వంసం చేసిందని ఆరోపిస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం ఆ వ్యక్తికి నష్టపరిహారంగా ఇరవై ఐదు లక్షల రూపాయలు అందజేయాలని ఆదేశిస్తూ పలు వ్యాఖ్యలు చేసింది. ఆ వ్యాఖ్యలు శనివారం మీడియాకు అందుబాటులోకి వచ్చాయి.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ చర్య ఏకపక్షంగా ఉన్నదని, ఇతరుల మనోభావాలను పట్టించుకోకుండా అధికార దర్పంతో ప్రవర్తించారని, ఇలాంటి చర్యలకు చట్టపరంగా అనుమతి లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ చర్యపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఏ అధికారిని లేదా ఏ విభాగాన్ని అయినా ఇలాంటి చట్టవిరుద్ధ ప్రవర్తనకు పాల్పడడానికి అనుమతిస్తే వారు కొందరిని లక్ష్యంగా చేసుకొని ప్రతీకారంతో ఆస్తులను కూల్చివేసే ప్రమాదం ఉన్నదని తెలిపింది. 'పౌరుల ఆస్తులు, ఇళ్లను ధ్వంసం చేస్తామని బెదిరించడం ద్వారా వారి గొంతుకలను అణచివేయలేరు. మానవులకు అంతిమంగా భద్రత కల్పించేది నివాసమే. ప్రజల ఆస్తులను చట్టవిరుద్ధంగా ఆక్రమించడాన్ని, ఆక్రమణలను చట్టం నిస్సందేహంగా క్షమించదు. చట్టవిరుద్ధమైన ఆక్రమణల విషయంలో మున్సిపల్, పట్టణ ప్రణాళిక చట్టాలలో అనేక నిబంధనలు ఉన్నాయి' అని సుప్రీంకోర్టు తన ఆదేశాలలో వివరించింది.

చట్టాలు అమలులో ఉన్నప్పుడు వాటిలో ఉన్న రక్షణ చర్యలను విధిగా గమనించాలని సుప్రీంకోర్టు సూచించింది. పౌరుల ఆస్తులపై చర్య తీసుకోవడానికి ముందు తప్పనిసరిగా పాటించాల్సిన విధానపరమైన మార్గదర్శకాలను నిర్దేశించుకోవాలని సలహా ఇచ్చింది. చట్టవిరుద్ధమైన చర్యలను అనుమతించే లేదా వాటికి పాల్పడే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని చెప్పింది. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై తప్పనిసరిగా క్రిమినల్ చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాల్సిన అవసరం ఉన్నదని, వారు ఏ చర్య తీసుకున్నప్పటికీ అది చట్టబద్ధంగానే ఉండాలని తెలిపింది. రహదారి విస్తరణ ప్రాజెక్టును చేపట్టే ముందు రాష్ట్ర ప్రభుత్వం లేదా దాని విభాగాలు రికార్డులు, మ్యాప్‌ల ద్వారా రోడ్డు వెడల్పును తప్పనిసరిగా నిర్ధారించాలని సూచించింది. రికార్డులు, మ్యాప్‌లను పరిశీలించి ప్రస్తుత రహదారిపై ఏవైనా ఆక్రమణలు ఉన్నాయని భావిస్తే వాటిని నిర్ధారించడానికి సర్వే జరపాలని, ఆ తర్వాత సరిహద్దులను నిర్ణయించాలని తెలిపింది. ఒకవేళ ఆక్రమణలు జరిగాయని గుర్తిస్తే ముందుగా సంబంధిత వ్యక్తులకు లిఖితపూర్వక నోటీసు అందించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దానిపై అభ్యంతరాలు వ్యక్తమైతే సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా పరిష్కరించాలని చెప్పింది. అభ్యంతరాలను తిరస్కరిస్తే తీసుకోబోయే చర్యను సహేతుకంగా నోటీసు ద్వారా తెలియజేయాలని, సంబంధిత వ్యక్తులు వాటిపై స్పందించకపోతే అప్పుడు చట్టప్రకారం ఆక్రమణలు తొలగించవచ్చునని తెలిపింది. విస్తరణ కోసం ప్రస్తుతం ఉన్న రహదారి సరిపోని పక్షంలో చట్టప్రకారం వ్యక్తుల భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టవచ్చునని పేర్కొంది. ఉత్తరప్రదేశ్‌లో అక్రమ కూల్చివేతకు కారకులైన అధికారులు, కాంట్రాక్టర్లపై విచారణ జరపాల్సిందిగా సుప్రీంకోర్టు తన ఉత్తర్వులలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది.

అదానీ ప్రాజెక్టుపై వ్యతిరేకత

- రాజస్థాన్‌లో ఆందోళనలు

జైపూర్ : ఇటీవలి కాలంలో పశ్చిమ రాజస్థాన్‌లో చేపట్టిన పలు పునరుద్పాదక ఇంధన వనరుల ప్రాజెక్టులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. తాజాగా జైసాల్మర్‌లో అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ చేపట్టిన 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ వివాదంలో చిక్కుకుంది. ఈ ప్రాజెక్ట్ కోసం అదానీ కంపెనీకి ప్రభుత్వ భూమిని ధారాదత్తం చేయడాన్ని వ్యతిరేకిస్తూ బయా గ్రామ ప్రజలు గత నెలలో ఓ తీర్మానాన్ని ఆమోదించారు. దానిని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ విభాగాలకు పంపారు. ఈ ప్రాజెక్ట్ కోసం బుధవారం స్విచ్‌యార్డ్ ఏర్పాటుకు జరిగిన ప్రయత్నాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు.

కంపెనీ సేకరించిన ప్రైవేటు భూమిలో స్విచ్‌యార్డ్‌ను ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు అభ్యంతరం తెలిపారు. ఆ స్థలం చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమిని కూడా అదానీ కంపెనీకి కట్టబెడతారేమోనని వారు ఆందోళన వ్యక్తం చేశారు. స్విచ్‌యార్డ్ ఏర్పాటును అడ్డుకునేందుకు ప్రయత్నించిన 14 మంది స్థానికులను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో 30 మందిని అదుపులోకి తీసుకున్నారు. స్థానికులతో కలిసి ఎమ్మెల్యే రవీంద్ర సింగ్ భాటీ ధర్నాకు దిగారు. ఆందోళనకారులను విడుదల చేసే వరకూ ధర్నాను విరమించేది లేదని తేల్చి చెప్పారు. దీంతో పోలీసులు వారిని విడుదల చేశారు.

ఈ ప్రాంతంలోని వృక్ష జాతులను కాపాడుకునేందుకు తమ పూర్వీకులు సంవత్సరాల తరబడి జీవితాలను త్యాగం చేశారని, ఇప్పుడు ప్రైవేటు కంపెనీలు బయా గ్రామంలో బలవంతంగా పనులు మొదలు పెట్టాయని, ఆలయాల పరిసరాలలో ఉన్న చెట్లను నరికేస్తున్నాయని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రైవేటు స్థలం చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమిని రక్షిత ప్రాంతంగా గుర్తించాలని స్థానికులు డిమాండ్ చేశారు. పర్యావరణాన్ని, తమ ఆలయాలను కాపాడుతున్న ప్రభుత్వ భూమిని అదానీకి కట్టబెట్టవద్దన్నది ప్రజల ప్రధాన డిమాండ్. ఆ ప్రభుత్వ భూమిలో పలు దేవాలయాలు ఉన్నాయి. అక్కడ పండుగల సందర్భంగా ఉత్సవాలు జరుగుతుంటాయి.

ప్రభుత్వం దీనిని రక్షిత ప్రాంతంగా గుర్తించి, రెవెన్యూ రికార్డులలో మార్పులు చేసే వరకూ ఆందోళన ఆపబోమని గ్రామస్థులు స్పష్టం చేశారు. ప్రభుత్వ భూమిని సౌర, పవన ప్రాజెక్టుల కోసం అప్పగిస్తే స్థానికులు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస పోతారని జైసాల్మర్ ఎమ్మెల్యే చోటూ సింగ్ సెప్టెంబరులో శాసనసభలో ప్రస్తావించారు.

సిజెఐగా నేడు సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణం చేస్తారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ప్రస్తుత చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ పదవీ కాలం ఆదివారంతో ముగిసింది. ఆయన స్థానంలో సుప్రీంకోర్టు సిజెఐగా ఎంపికైన జస్టిస్ సంజీవ్ ఖన్నా 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందిస్తున్నారు. 2025 మే రెండో వారం వరకూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా వ్యవహరిస్తారు.

ఖన్నా కుటుంబం నుంచి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన వారిలో సంజీవ్ ఖన్నా మూడో వ్యక్తి. ఆయన తండ్రి దేవీరాజ్ ఖన్నా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు. సుప్రీంకోర్టు జస్టిస్ హెచ్‌ఆర్ ఖన్నాకు సమీప బంధువు. జస్టిస్ సంజీవ్ ఖన్నా పలు చారిత్రక తీర్పులు ఇచ్చిన వారిలో ఒకరు. ఇవిఎంలకు సంబంధించిన తీర్పుతోపాటు ఎన్నికల బాండ్ల రద్దు, 370 ఆర్టికల్ రద్దు, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ వంటి కేసుల్లో తీర్పులు ఇచ్చారు.

అందరి దృష్టి 'క్లైమేట్ ఫైనాన్స్'పైనే

- నేటి నుండి 12 రోజుల పాటు కాప్ -29 సదస్సు

బాకు : ఐరాస ఫ్రేమ్ వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ ఛేంజి (యుఎన్ఎఫ్‌సిసిసి) కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ 29వ సెషన్ అజర్‌బైజాన్ రాజధాని బాకులో సోమవారం నుంచి 12 రోజుల పాటు జరుగుతుంది. దీనికి ప్రపంచ దేశాల నాయకులతో బాటు 50 వేల మంది దాకా ప్రతినిధులు హాజరుకానున్నారు. ప్రభుత్వ అధికారులు, విధాన రూపకర్తలు, యువత, పర్యావరణ వేత్తలు, ప్రచార కర్తలు అందరూ క్లైమేట్ ఫైనాన్సే సిఓపి ప్రధాన ఎజెండాగా ఉండాలని కోరుతున్నారు. ఈ లక్ష్య సాధనకు వారు పట్టుదలతో ఉన్నారు. వాతావరణ సంబంధిత సమస్యలను ఎదుర్కొవటానికి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రతీ ఏడాది ఎంత సహాయం చేయాలనే ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని కోరుతున్నారు.. 2009లో నిర్ణయించిన 100 బిలియన్‌డాలర్ల పరిహారాన్ని పెంచాలని అడుగుతున్నారు. ఈ ఏడాదితో దీని గడువు ముగియనుంది. వాతావరణ మార్పులను తట్టుకోవడానికి ఈ సహాయం సరిపోదని వారు పేర్కొంటున్నారు.. అయినా ఈ సహాయం కూడా గత 15 ఏళ్లల్లో ఒకసారి మాత్రమే (2022లో) నెరవేర్చగలిగారు.

క్లైమేట్ ఫైనాన్స్‌పై న్యూ కలెక్టివ్ క్వాంటిఫైడ్ గోల్ (ఎన్‌సిక్యూజి)కి సహకరించాలని ఇప్పటికే సంపన్న దేశాల ప్రభుత్వాలకు ప్రచారకులు పిలుపునిచ్చారు. ఏడాదికి 50వేల కోట్ల డాలర్లు లేదా ఒక లక్షల కోట్ల డాలర్లు లేదా ప్రపంచ జిడిపిలో 1 శాతం కంటే తక్కువ ఉండొచ్చని కొంత మంది అంచనా వేస్తున్నారు. మరికొంత మంది 5 ట్రిలియన్ డాలర్లకంటే ఎక్కువ ఉండొచ్చనని చెబుతున్నారు. 'స్వచ్ఛమైన ఇంధనం, తక్కువ కార్బన్ పరిష్కారాలు అవలంభించడానికి, తీవ్రమవుతున్న వాతావరణ ప్రభావాలు తట్టుకోవడానికి మిగిలిన దేశాలకు సహాయం చేయడానికి అత్యంత కాలుష్యకారమైన సంపన్నదేశాలకు ఒక లక్ష్యాన్ని నిర్ధేశించడం చాలా అవసరం' అని వరల్డ్ రిసోర్సెస్ ఇనిస్టిట్యూట్ తెలిపింది. అయితే అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఈ సహాయాన్ని అందించేసే దేశాల జాబితాపై కొంత సందిగ్ధత నెలకుంది. ఐరాస ఫ్రేమ్ వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ చేంజ్ (యుఎన్ఎఫ్‌సిసిసి) నిర్వచనం ప్రకారం 'అధిక ఆదాయ దేశాలు' ఇంగ్లండ్, అమెరికా, జపాన్, జర్మనీ దేశాలు ఈ సహాయాన్ని అందించాలి. అయితే గత 30 ఏళ్లల్లో చైనా, దక్షిణ కొరియా, భారత్ వంటి దేశాల ఆర్థిక శక్తి, విడుదల చేసే కార్బన్ ఉద్గారాలు గణనీయంగా పెరిగాయని మరికొంత మంది ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. కాబట్టి క్లైమేట్ ఫైనాన్సింగ్ అందించే దేశాల జాబితాను విస్తరించడానికి కూడా ఈ సదస్సులో చర్చలు జరిగే అవకాశం లేకపోలేదు. అలాగే ఏఏ దేశాలకు ఆర్థిక సహాయం, రుణాలు ఇవ్వాలనే అనే అంశంపై కూడా చర్చలు జరిగే అవకాశం లేకపోలేదు. ఏది ఏమైనా సరే 'క్లైమేట్ ఫైనాన్స్' పైనే కాప్29లో ఎక్కువ చర్చలు జరిగే అవకాశాలు ఉన్నాయి. 'క్లైమేట్ ఫైనాన్స్ అనేది దాతృత్వం, లేదా దాతృత్వానికి సంబంధించినది కాదు. ఒక బాధ్యత, అమలు చేయాల్సిన న్యాయం' అని ఎన్‌జిఓ మెర్సీ కార్ప్స్ పేర్కొంది. 'వాతావరణ సంక్షోభానికి ఎక్కువగా కారణమైన వారు పరిష్కారం యొక్క భారాన్ని కూడా భరించాలి' అని తెలిపింది. అలాగే, క్లైమేట్ ఫైనాన్స్‌ను అందించడానికి ప్రపంచ బడా సంపన్నులు, పెట్టుబడిదారులు, కాలుష్యానికి ఎక్కువగా కారణమయ్యే ప్రముఖ సంస్థలపై అధిక పన్నులు వసూలు చేయాలని కొంతమంది సూచిస్తున్నారు. ఇలాంటి చర్యలకు బ్రిటన్ వంటి దేశాల్లో ప్రజల నుంచి విశేష మద్దతు ఉందని వీరు అంటున్నారు.అయితే క్లైమేట్ ఫైనాన్స్ ఏ రూపంలో ఉన్న దానికి జవాబుదారీతనం, వార్షిక లక్ష్యసాధన ఉండాలని, లేకపోతే క్లైమేట్ ఫైనాన్స్ నిరర్థకమవుతందని నిపుణల మాట.

ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థి గోపిన్ సోరెన్

జార్ఖండ్‌లో సిపిఎం విస్తృత ప్రచారం

రాంచీ : జార్ఖండ్ ఎన్నికల బరిలో నిలిచిన సిపిఎం అభ్యర్థులు గ్రామగ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మహేశ్‌పూర్‌లో సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోపిన్ సోరెన్ గ్రామాల్లో పర్యటిస్తున్నారు. నియోజకవర్గంలో ముస్లిములు, ఆదివాసీల మధ్య విభజన సృష్టించి లబ్ధిపొందేందుకు బిజెపి చేస్తున్న దుష్ప్రచారాన్ని సిపిఎం నేతలు తిప్పికొడుతున్నారు. సోరెన్‌తోపాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అశోక్ సాహ్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

ఉక్రెయిన్‌పై ట్రంప్ నుంచి 'సానుకూల సంకేతాలు

- రష్యా అధ్యక్ష భవనం వెల్లడి

మాస్కో : ఉక్రెయిన్‌పై అమెరికా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ నుంచి 'సానుకూల సంకేతాలు' వస్తున్నాయని రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ తెలిపింది. ఆదివారం ప్రభుత్వ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఈ విషయాన్ని తెలిపారు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకుతానని ఎన్నికల ప్రచారంలో ట్రంప్ హామీ ఇచ్చారు. ఈ హామీ గురించి పెస్కోవ్ మాట్లాడుతూ 'ట్రంప్ తన ప్రచారంలో ఇచ్చిన హామీలకు ఎంతవరకు కట్టుబడి ఉంటాడో అంచనా వేయడం కష్టం' అని అన్నారు.

బాబా సిద్దికి హత్య కేసులో షూటర్, మరో నలుగురి అరెస్టు

ముంబయి : ఎన్‌సిపి నాయకులు బాబా సిద్దికి హత్య కేసులో ముంబయి పోలీసులు కీలకమైన పురోగతి సాధించారు. షూటర్ శివకుమార్, మరో నలుగురిని ఆదివారం ఉత్తరప్రదేశ్‌లో ఆ రాష్ట్ర ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్)తో కలిసి అరెస్టు చేశారు. యుపిలో బహ్రాయిచ్ జిల్లాలోని నంపరలో వీరిని అరెస్టు చేసినట్లు లక్నోలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర డిజిపి (శాంతి భద్రతలు, ఎస్‌టిఎఫ్) అమితాబ్ యాష్ తెలిపారు. శివకుమార్ నేపాల్ పారిపోవడానికి ప్రయత్నిస్తున్నాడని వెల్లడించారు. శివకుమార్‌కు ఆశ్రయం ఇచ్చి, అతను నేపాల్ పారిపోవడానికి సాయం చేసిన కశ్యప్, జాన్ ప్రకాశ్ త్రిపాఠి, అకాశ్ శ్రీవాత్సవ, అఖిలేంద్ర ప్రతాప్ సింగ్‌లను కూడా అరెస్టు చేసినట్లు చెప్పారు. ముంబయి పోలీసులు, యుపి ఎస్‌టిఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో 21మంది పోలీస్ అధికారులు పాల్గొన్నారని చెప్పారు. అరెస్టు చేసిన ఐదుగురిని ముంబయి తరలిస్తున్నట్లు చెప్పారు. మహారాష్ట్ర మాజీ మంత్రి సిద్దికిని గత నెల 12న ముంబయిలో ముగ్గురు సాయుధులు కాల్చి చంపారు. ఈ కేసులో ఈ నెల 7 నాటికి 18 మందిని ముంబయి పోలీసులు అరెస్టు చేశారు.

లెబనాన్, గాజాపై ఇజ్రాయిల్ భీకర దాడులు

- గాజాలో 13 మంది చిన్నారులతో సహా 30 మంది మృతి

డిర్ అల్-బాలా, గాజాస్ట్రిప్ : లెబనాన్, ఉత్తర గాజా స్ట్రిప్‌లపై ఆదివారం ఇజ్రాయిల్ నరమేధం కొనసాగించింది. ఈ దాడుల కారణంగా గాజాస్ట్రిప్‌ల్లో 13 మంది చిన్నారులతో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. లెబనాన్‌లో మరో 20 మంది మరణించారు. లెబనాన్‌లో తూర్పు బెకా లోయలోని బాల్‌బెక్ సమీప ప్రాంతంపైన, బీరూట్‌కు ఉత్తరాన ఉన్న అల్మాట్ గ్రామంపైన ఇజ్రాయిల్ ఆదివారం వైమానిక దాడికి పాల్పడింది. ఈ దాడుల్లో 20 మంది మరణించారని, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారని లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ దాడుల గురించి ఇజ్రాయిల్ ఇప్పటి వరకూ స్పందించలేదు.

ఉత్తర గాజా జబాలియా పట్టణంలోని శరణార్థుల శిబిరంపైన, ఒక నివాస గృహంపైన ఆదివారం ఇజ్రాయిల్ దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 30 మంది మరణించగా, మరో 30 మంది గాయపడ్డారు. మృతుల్లో 13 మంది చిన్నారులు, తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. శరణార్థుల శిబిరం వద్ద 25 మంది మరణించారని, ఈ ప్రాంతంలో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని గాజా నగరంలోని అల్ అహ్లీ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఫాడెల్ నయీమ్ తెలిపారు. నివాస గృహంపై చేసిన దాడిలో హమాస్ ప్రభుత్వంలోని మంత్రి వేల్ అల్-ఖౌర్, ఆయన భార్య, ముగ్గురు పిల్లలు మరణించారు. ఈ విషయాన్ని పాలస్తీనా పౌర రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఉగ్రవాదులను ఏరివేసే లక్ష్యంతోనే ఈ దాడులు చేశామని చెబుతున్న ఇజ్రాయిల్... చిన్నారులు, మహిళలే అధిక సంఖ్యలో మరణించడంపై ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

ఆదివారం ఉత్తర గాజా స్ట్రిప్‌లోని జబాలియాలో ఇజ్రాయెల్ దాడిలో ధ్వంసమైన భవనం

ఇజ్రాయిల్ దిగ్బంధంలో పలు పట్టణాలు

జబాలియాతో పాటు దాని సమీప పట్టణాలైన బీట్ లాహియా, బీట్ హనౌన్‌లను ఇజ్రాయిల్ గత నెల నుంచి దిగ్బంధించింది. మానవతా సహాయాన్ని మాత్రమే అనుమతిస్తోంది. ఉత్తర గాజాలో ఇప్పటికే కరువు ఆసన్నమైందని, ఇక్కడకి అనుమతిస్తున్న మానవతా సహాయం స్థాయిని పెంచాలని ఆహార భద్రతను పర్యవేక్షించే ప్యానెల్‌కు చెందిన నిపుణులు శుక్రవారం తెలిపారు. గాజాపై ఇజ్రాయిల్ గత 13 నెలల నుంచి చేస్తున్న దాడుల కారణంగా ఇప్పటి వరకూ 43 వేల మందికి పైగా మరణించారు. గాజాలో అత్యధిక ప్రాంతం శిథిలావస్థకు చేరుకుంది. లెబనాన్‌కు కూడా ఇజ్రాయిల్ ఈ దాడులను విస్తరించింది. లెబనాన్‌లో మూడు వేల మందికి పైగా మరణించారు.

ఆందోళన చేస్తున్న అమెరికా పౌరులు

అమెరికా వ్యాప్తంగా ట్రంప్ వ్యతిరేక నిరసనలు

వాషింగ్టన్ : అమెరికా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా ఆదేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. న్యూయార్క్ నగరం నుంచి సియాటెల్ నగరం వరకూ దేశంలోని ప్రధాన నగరాల్లో నిరసనకారులు వీధుల్లోకి వచ్చి ట్రంప్‌పై తమ వ్యతిరేకతను వెల్లడించారు. పునరుత్పత్తి హక్కులకు వ్యతిరేకంగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలు, కార్మికుల హక్కులు, వలసవాదంపై ట్రంప్ విధానాలను ప్రజలు వ్యతిరేకించారు. శుక్ర, శనివారాల్లో ఈ నిరసనలు జరిగాయి. న్యూయార్క్ నగరంలో న్యాయవాద గ్రూపులు కూడా నిరసనల్లో పాల్గొన్నాయి. 'మహిళలు ఇంకా ఎంత కాలం స్వేచ్ఛ కోసం నిరీక్షించాలి', 'మేం వెనక్కి వెళ్లం' అనే ప్లకార్డులు ప్రదర్శించారు. వాషింగ్టన్ డిసిలో హెరిటేజ్ ఫౌండేషన్ బయట మహిళలు మార్చ్ నిర్వహించారు. 'నాకు స్వేచ్ఛ ఎక్కడుంది?, నాకు అవకాశం ఏది' అంటూ నినాదాలు చేశారు. సీటెల్‌లోని స్పేస్ నీడిల్ వెలుపల నిర్వహించిన నిరసనల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. 'యుద్ధం, అణిచివేత, మారణహోమానికి వ్యతిరేకంగా పోరాడండి' అని నినాదాలు చేశారు. ఈ నిరసనల్లో కొంత మంది పాలస్తీనియన్లకు సంఘీభావంగా రెయిన్‌కోట్లు, కెఫియాలు ధరించారు. ఒరెగాన్‌లోని పోర్ట్‌ల్యాండ్‌లోని సిటీ హాల్ వెలుపల, పెన్సిల్వేనియాలోని పిట్స్‌బర్గ్‌లోనూ ఈ ట్రంప్ వ్యతిరేక నిరసనలు జరిగాయి. 'ట్రంప్ పాలనలో ఏమి జరుగుతుందో అని మేం భయపడుతున్నాం' అని తెలిపారు.

స్వాతంత్ర్య సమరయోధులను బలిగొన్న వారితో మోడీ జట్టు

- మల్లికార్జున ఖర్గే
- కులగణన, మహిళలకు నెలకు రూ.3 వేలు
- సకాలంలో రుణం చెల్లించిన రైతుకు రూ.50 వేల ప్రోత్సాహకం
- రూ.500 చొప్పున ఆరు గ్యాస్ సిలిండర్లు
- ఎంవిఎ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

ఎంవిఎ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేస్తున్న మల్లికార్జున ఖర్గే, సంజయ్‌రౌత్, సుప్రియా సూలే

ముంబయి : మనకు స్వాతంత్ర్యం తెచ్చిన వ్యక్తిని బలిగొన్న వారితో బిజెపి నాయకులు ఉన్నారని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. మహారాష్ట్రలోని ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) ఎన్నికల మేనిఫెస్టోను ముంబయిలో ఆదివారం శివసేన (యుబిటి) నేత సంజయ్ రౌత్, ఎన్‌సిపి (శరద్ పవర్) నాయకులు సుప్రియా సూలే ఇతర నేతలతో కలిసి ఖర్గే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతోనూ, 'సేవ్ కానిస్టిట్యూషన్' సదస్సులోనూ ఖర్గే ప్రసంగించారు. 'ఏక్ హైన్‌తో సేఫ్ హై (ఒకటిగా ఉంటే సురక్షితంగా ఉంటాం)' అన్న ప్రధాని మోడీ నినాదంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఏ నినాదం పనిచేస్తుందో నాకు తెలియదు.. మాకు స్వాతంత్ర్యం తెచ్చిన వ్యక్తిని చంపిన వారితో మీరు కూడా ఉన్నారు' అని మహాత్మాగాంధీ హత్యను ప్రస్తావిస్తూ వ్యాఖ్యానించారు. 'బాతేంగేతో కటేంగే' (విభజిస్తే నశించిపోతాం) అన్న ఉత్తర ప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ నినాదాన్ని ప్రస్తావిస్తూ... దీని అర్థమేమిటని ఖర్గే ప్రశ్నించారు. 'ఎవరిని బెదిరించారు? ఏదైనా సమస్య ఉందా? నిజానికి దేశం ముప్పును ఎదుర్కొంటోంది ఆర్ఎస్ఎస్, బిజెపి, మోడీ, అమిత్‌షా నుంచి' అని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, కానీ వారు (బిజెపి) ప్రజాస్వామ్యాన్ని కూల్చివేయాలనుకుంటున్నారని అన్నారు. దేశాన్ని సమైక్యంగా ఉంచడానికి ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ తమ ప్రాణాలను త్యాగం చేశారని చెప్పారు. రాహుల్‌గాంధీ సంక్షిప్త రాజ్యాంగ కాపీని తీసుకెళ్లడంపైనా బిజెపి నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. 2017లో అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు అలాంటి కాపీనే బహుమతిగా ప్రధాని మోడీ అందజేశారని గుర్తు చేశారు. రెడ్ హ్యాండ్ బుక్ సూచన కోసం మాత్రమేనని, మొత్తం రాజ్యాంగం కాదని చెప్పారు. ప్రధాని మోడీ, బిజెపి చెబుతున్నట్టు ఆ పుస్తకం ఖాళీగా లేదని అన్నారు. 'అతన్ని (మోడీని) మళ్లీ ప్రాథమిక పాఠశాలలో చేర్చడం అవసరమని' వ్యాఖ్యానించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు ఇప్పటికే ప్రజలను విభజించాయని, ప్రజలను ఏకం చేసేందుకు తాము పనిచేస్తున్నామని ఖర్గే అన్నారు. ఎన్‌సిపి (ఎస్‌పి) వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలే మాట్లాడుతూ బిజెపికి వ్యతిరేకంగా తమ పోరాటం వ్యక్తిగతమైనది కాదని, భావజాలం, సిద్ధాంతాలకు సంబంధించినదని చెప్పారు.

మేనిఫెస్టోలో ముఖ్యాంశాలు

మహారాష్ట్రలోని ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించింది. కులగణన, మహిళలకు నెలకు రూ.3 వేలు వంటి హామీలు ఇచ్చింది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.3 వేలు ఆర్థిక సహాయం, ఒక్కో పేద కుటుంబానికి ఏడాదికి రూ.3 లక్షల ఆర్థిక ప్యాకేజీ, మహిళా సాధికారత, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 ధరకు ఆరు గ్యాస్ సిలిండర్లు, మహిళల భద్రతకు పటిష్టమైన చట్టాలు, 9-16 ఏళ్లలోపు బాలికలకు ఉచిత సర్వైకల్ కేన్సర్ వ్యాక్సిన్, మహిళలకు ప్రతినెలా రెండు రోజుల పీరియడ్ లీవ్ వంటి హామీలు ఇచ్చారు.

మహారాష్ట్రలో రైతు ఆత్మహత్యలను నివారించేందుకు, ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలకు మెరుగైన పథకం కోసం ఒక ఉన్నత స్థాయి కమిటీ, సకాలంలో రుణాలు చెల్లించే రైతులకు రూ.50 వేలు ఆర్థిక ప్రోత్సాహకం, రైతులు పండించిన పంటలకు సరైన ధర, కేవలం ఫసల్ బీమా పథకం అమలు, నిరుద్యోగ యువతకు నెలకు రూ.4 వేలు పెన్షన్, విద్యార్థులకు స్కాలర్‌షిప్ పథకాలు, రాష్ట్ర ఆరోగ్య బీమా పాలసీ విస్తరణ, సామాజిక న్యాయం కింద కులగణన, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలగింపు వంటి హామీలను ఈ మేనిఫెస్టోలో పేర్కొన్నారు. ఎంవిఎ ప్రభుత్వం ఏర్పడితే వంద రోజుల్లో ఈ హామీలను నెరవేర్చుతామని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు ఈ నెల 20న ఒకే విడతలో పోలింగ్ జరగనున్నది. 23న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

బిజెపి మేనిఫెస్టో విడుదల

బిజెపి తన మేనిఫెస్టోను విడుదల చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా 'సంకల్ప్ పత్ర' పేరుతో దీనిని విడుదల చేశారు. నైపుణ్య గణన, స్టార్టప్‌ల అభివృద్ధి కోసం శివాజీ మహారాజ్ కేంద్రం, ఇంక్యుబేషన్ సెంటర్లు, వడ్డీ లేని రుణాలు అందిస్తామని తెలిపారు. యువతకు 25 లక్షల ఉద్యోగాలిస్తామని, ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల డిమాండ్, సరఫరాను అంచనా వేయడానికి సమగ్ర నైపుణ్య గణన రూపొందిస్తామని పేర్కొన్నారు. 'లఖపతి దీదీ' పథకాన్ని 50 లక్షల మంది మహిళలకు విస్తరిస్తామన్నారు. రైతులు ఎరువులపై చెల్లించిన జిఎస్‌టిని తిరిగి చెల్లించి, వారి ఆర్థిక భారాన్ని తగ్గిస్తామన్నారు. పారిశ్రామిక అభివృద్ధిని పెంచేందుకు ప్రభుత్వం నుంచి రూ.25 లక్షల వరకు వడ్డీ లేని రుణాలిస్తామన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. వృద్ధులకు అందించే నెలవారీ పెన్షన్‌ను రూ.1,500 నుంచి రూ.2,100కు పెంచుతామన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను స్థిరంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

మీకోసం

రెండు లేదా మూడు వెల్లుల్లి రెబ్బలను పేస్టులా చేసి, స్పూన్ తేనెతో కలిపి పిల్లలకు తినిపించాలి. ఇలా రోజుకు మూడుసార్లు చేస్తే దగ్గు, జలుబు నుంచి త్వరగా కోలుకుంటారు.

జీవన సౌరభం

విజ్ఞానం ఉన్నదని గర్వించడమంత అజ్ఞానం మరొకటి లేదు.

నోరా, వీపుకి తేకే ..!

సరోజ, సత్తిబాబు దంపతులు చింతాడలో నివసిస్తూ ఉండేవారు. వారికి ఒక్కగానొక్క కొడుకు కిట్టు. వాడిని ఎంతో గారాబంగా పెంచారు. కిట్టూ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్నాడు. చిన్నప్పటి నుంచి సమస్యల సృష్టికర్త. తోటి పిల్లలను ఏడిపించడం, కొట్టడం చేసేవాడు. పాఠశాలకని చెప్పి ఇంటినుంచి బయలు దేరేవాడు, దారిలో ఉన్న చెరువులో స్నేహితులతో కలసి స్నానం చేసేవాడు. చిల్లర దొంగతనాలు చేసేవాడు. ఈ విషయాన్ని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు తెలియచేశారు.

సత్తిబాబు దంపతులు కొడుక్కి ఎన్నో బుద్ధులు చెప్పారు. తప్పుడు పనులు చేసి తలవంపులు తేవద్దని, 'నోరు మంచిదైతే ఊరు మంచిది' అవుతుందని చెప్పారు. కానీ కిట్టు తల్లిదండ్రుల మాటలను 'పెడచెవిని పెట్టాడు'. తోటి విద్యార్థులను తిట్టేవాడు, గిల్లి, గిచ్చి ఆనందించేవాడు. ఒకరోజు తరగతి గదిలో దొంగతనం చేస్తూ ఉపాధ్యాయుల కంటపడ్డాడు. చింత రువ్వతో వీపు విమానం మోత మోయించారు ఉపాధ్యాయులు. దాంతో ఏడ్చుకుంటూ ఇంటికి వెళ్ళాడు. వాడిని చూసిన తల్లి 'నోటికొచ్చినట్లు అందరినీ తిట్టడం, కొట్టడం, దొంగతనాలు చేయడం చేసావు. అందుకే ఇలా జరిగింది' అంటూ కొడుకు పనులను సమర్ధించలేక, వాడి బాధ చూడలేక కన్నీటి పర్యంతమయ్యింది. ఈ విషయం తెలిసిన సత్తిబాబు, కోపంగా ఇంటికి వచ్చి, కిట్టూని ఇంకోసారి బాదాడు. 'నోరా వీపుకు తేకే' అంటే ఇదే. నోరు ఏదో ఒకటి మాట్లాడేస్తే, దానివలన దెబ్బలు వీపుకి తగులుతాయి. ఈ దెబ్బలతో కిట్టూ తన తప్పు తెలుసుకున్నాడు. బుద్ధిగా ఉండటం నేర్చుకున్నాడు.

– కాశీ విశ్వనాథం పట్రాయుడు,
94945 24445.

గమ్మత్తు చూడండి

పిల్లలూ, ఇక్కడ రెండు వరుసల్లో కొన్ని పదాలు ఇచ్చాం. అవి సున్నాతో ముగిసే పదాలు. ఒక్కో వరుసలో ఒక అక్షరం ఇవ్వలేదు. అదే అక్షరం అన్నిచోట్లా రాయాలి. గమ్మత్తు చూడండి..

1	2
కా -	జ్వ -
మా -	త -
గా -	న -

నేను గీసిన బొమ్మ



ఎం. శ్రీనిధి,
6వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
పోతారెడ్డిపేట,
సిద్ధిపేట జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మిద్దె తోటలతో ఆహారం, ఆరోగ్యం

కాలం మారింది. జీవన విధానాల్లో మార్పులొచ్చాయ్. ఉద్యోగాలు, వ్యాపారాలు చేసే మధ్య తరగతి వారు పట్టణాలు, నగరాలకు వలస వెళ్లాల్సి వస్తోంది. ఇలాంటి క్రమంలో ఆరోగ్యానికి శారీరక వ్యాయామం ఎంతో అవసరం. అదే కాకుండా కూరగాయలు, ఆకుకూరలపై రసాయన పురుగుమందుల అవశేషాలు గమనించిన విజయవాడకు చెందిన ఏలూరి లీలా కుమారి సేంద్రీయ పద్ధతుల్లో ఆహారం పండించుకునే అవసరం ఎంతో ఉందని గమనించి తన స్నేహితులు, మిద్దె తోట పెంపకం దారులైన శాంప్రసాద్ పెనుమత్స, అరెకపూడి సురేష్ కుమార్, విజయ్ కుమార్ వెలగలతో కలసి 'ఒన్ ఎర్త్–ఒన్ లైఫ్' అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా మిద్దె తోటల పెంపకం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దాని ద్వారా నగరంలో సుమారు 250 మంది వరకు రోజూ ఎంతో కొంత మేరకు సేంద్రియ పద్ధతిలో పండించిన ఆహారాన్ని ఈ మిద్దె తోటల ద్వారా పొందగలుగుతున్నారు. మిద్దె తోటల నిర్వహణ– తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటిస్తూ అవగాహనా కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహిస్తున్నారు. మిగతా వివరాలు లీలాకుమారి మాటల్లోనే...

చాలామంది తమ ఇంటి మిద్దెలను సాయంత్రపు చల్లగాలికో, వేసవి లో రాత్రి పడక కోసమో, వడియాల ఆరవేతకో ఉపయోగిస్తుంటారు. మరికొంతమంది వాటిని కూరగాయల సాగు కేంద్రాలుగానూ, పండ్ల చెట్ల పెంపకం స్థావరాలుగా మార్చేస్తున్నారు. గొప్ప ఫలితాలు సాధించి, మిద్దె తోటల విస్తరణకు పచ్చతోరణాలుగా రెపరెపలాడిస్తున్నారు.

మొక్కలను పెంచటం ఒక ఆరోగ్యకరమైన వ్యాపకం. మానసికంగా, శారీరకంగా ఆనందాన్నిచ్చే దినచర్య. చిన్న తొట్టెల్లో పూలమొక్కలను పెంచటం ఒకప్పటి పద్ధతి. అంతకన్నా కాస్త పెద్ద తొట్టెల్లో పండ్ల తోటలనే సాగు చేయొచ్చుననేది ఆచరణలో చూపిస్తున్నాం.

చక్కటి సేద్యం.. మెరుగైన ఆరోగ్యం

మనమే ఇలా స్వయంగా సాగు చేసుకోవటం వల్ల చాలా ఆనందం ఉంది. సేంద్రియ ఎరువులతో పండించుకోవటం వల్ల చాలా ఆనందం ఉంది.మంచి ఆరోగ్యం కూడా ఉంటుంది. నిజానికి ఓపిక, తీరిక ఉంటే ఇది గొప్ప ఆహ్లాదాన్నిచ్చే పని. మొక్కలను పసిపాపల్లా చూసుకోవాలి. అవి మనతో మాట్లాడుతున్నట్లే ఉంటుంది. మన కళ్ల ముందు ఎదిగిన మొక్కలు మనకు ఫలాలను ఇస్తుంటే ఎంతో సంతోషంగా ఉంటుంది. మనం తీసుకునే ఆహారంలో నాణ్యత లేకపోవటం, జీవనశైలి మారడం, అధిక ఉష్ణోగ్రతలతో వాతావరణంలో మార్పులు జరగటం వంటి కారణాలతో అన్నీ ఉన్నా ప్రశాంతత ఉండటం లేదు. వీటన్నింటికీ పరిష్కారంగా మిద్దెతోటల సాగు దోహదపడుతుంది.

శ్లాబులకు ప్రమాదం లేదు

మిద్దెతోటతో అధిక బరువు, నీటి వల్ల శ్లాబ్ దెబ్బతింటుందనే ఎక్కువ మందిలో వినిపించే మాట. అయితే దీనికి కూడా పరిష్కారం ఉంది. మనం తీసుకున్న కుండీల కింద స్టాండ్లను ఏర్పాటుచేసుకోవటం, మట్టి మిశ్రమంలో ఎరువుతోపాటు కోకోపీట్, వరి ఊక కలపటం ద్వారా బరువును తగ్గించుకోవచ్చు. ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవటం ద్వారా, కుండీలను బీముల మీద ఏర్పాటుతో శ్లాబును రక్షించుకోవచ్చు. శారీరక వ్యాయామం మన కుటుంబానికి కావాల్సిన ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు వంటివి లభించటం, వాటితో మమేకం అవ్వటం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. శరీరానికి వ్యాయామం వస్తుంది. భవనాల శ్లాబ్‌లు వేడిని తక్కువగా గ్రహించి మన ఇంటి వాతావరణం చల్లగా ఉంటుంది. వ్యర్థాలతో ఎరువు

మొక్కలు పెరిగే క్రమంలో పండిన, ఎండిన ఆకులను తీసివేయాలి. వారానికి ఒకపాసి ఐరన్ టూల్ సహాయంలో మట్టిని గుల్లగా చేసి అందుబాటులో ఉన్న పశువుల ఎరువు, కిచెన్ వ్యర్థాలతో చేసిన ఎరువులను వేయాలి. వారానికి ఒకసారి వేపనూనెను కుంకుడికాయ రసంతో కలిపి పిచికారి చేయడంతో మొక్కలకు వచ్చే సమస్యలను నివారించుకోవచ్చు.

ఆహార కల్తీలతో అనారోగ్యం

విత్తనం నుంచి మొక్క రావడానికి ప్రధాన ఆధారం మట్టి. తల్లి నుండి బిడ్డరావడానికి ప్రధాన ఆధారం గర్భం. పూర్వకాలంలో ప్రకతి వ్యవసాయ చేయడంతో మట్టి ద్వారా మొక్కకు కావాల్సిన అన్ని పోషకాలు, మట్టికి మేలు చేసే అనేక జీవరాశులు వాటి పాత్ర అవి పోషించేవి. అలానే పూర్వకాలంలో చాలామంది ఆడవారు గర్భం దాల్చి, సునాయాసంగా బిడ్డలకు జన్మనిచ్చేవారు. ప్రస్తుతం రసాయన ఎరువులు వినియోగిస్తుండటంతో మట్టిలో జీవం తగ్గుతోంది. అలాంటి ఆహారం తినటం ద్వారా ఆడవారిలో వుండే హార్మోన్స్ హెచ్చుతగ్గులు రావడం పునరుత్పత్తికి రూ.లక్షల్లో ఖర్చు చేయాల్సివస్తోంది. ఇటీవల కాలంలో ఆడపిల్లల్లో థైరాయిడ్, పిసిఒడి, పెద్దల్లో థైరాయిడ్, వివిధ రకాల అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. మిద్దెతోట పనివల్ల స్త్రీలకు వ్యాయామంతో పాటు, కాలానుగుణంగా వచ్చే జలుబు, దగ్గు, జ్వరంలకు దూరంగా ఉండొచ్చు. ఔషధ గుణాలు కలిగిన మొక్కలైన పసుపు, అల్లం, తులసి, పుదీనా లాంటి వాటితో కషాయాల చేసి మన కుటుంబాన్ని అనారోగ్యాలకు దూరంగా ఉంచొచ్చు.

– యడవల్లి శ్రీనివాసరావు



పాటించాల్సిన జాగ్రత్తలు

మొక్కలకు నీరు పోయటం ఎంత అవసరమో, ఆ నిల్వ వుండకుండా చేయటం కూడా అంతే ముఖ్యం. సంక్రమంగా పంపిణీ అయ్యే వ్యవస్థను ఏర్పాటుచేసుకోవాలి.

తక్కువ ఖర్చుతో ఉన్న తొట్టెలు, కుండీలను కూడా వినియోగించొచ్చు.

అంటు కట్టిన మొక్కలు, వేగంగా కాపుకు వచ్చే మొక్కలను ఎంచుకోవచ్చు.

మొక్క నాటడానికి వీలైన సారవంతమైన మట్టి తయారీ అన్నింటికన్నా ముఖ్యం.

మొక్క పెరుగుతున్న క్రమంలో పోషకాలతో కూడిన ఎరువులు అందించాలి.

తెగుళ్లు రాకుండా ప్రతిరోజూ మొక్కలను పరిశీలించాలి.

హానిచేసే క్రిమికీటకాల ను మొదట్లోనే గమనిస్తే వెంటనే నివారణకు చర్యలు తీసుకోవచ్చు.

పండ్ల మొక్కలు మంచి దిగుబడి ఇవ్వటానికి ఏడాదికి ఒకటి రెండు సార్లు కాపులేని సమయంలో కొమ్మలను కత్తిరించాలి.

రెండు మూడేళ్లకు ఒకసారి వేరు భాగంలో తవ్వి, మట్టి పొరని మార్చాలి. సారం పెంచే పోషకాలను అందించాలి.

కుర్రాళ్ల తడబ్యాటు

- రెండో టీ20లో భారత్‌పై దక్షిణాఫ్రికా గెలుపు
- భారత్ 124/6, దక్షిణాఫ్రికా 128/7

పోర్ట్ ఎలిజబెత్ : ఆదివారం దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత్ మూడు వికెట్లతో ఓటమి చవిచూసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ తడబాటుకు గురయింది. 20 ఓవర్లలో 6 వికెట్లకు 124 పరుగులు మాత్రమే చేసింది. ఈ లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా ఇంకా 6 బంతులు మిగిలి ఉండగా, ఏడు వికెట్లు కొల్పోయి అందుకుంది. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌ను 1–1తో సమం చేసింది. వరుణ్ చక్రవర్తి (5/17) ఐదు వికెట్ల మాయజాలంతో 125 పరుగుల ఛేదనలో సఫారీలు 15.4 ఓవర్లకు 86/7తో ఓటమి కోరల్లో కూరుకున్నారు. స్పెషలిస్ట్ బ్యాటర్లలో స్టబ్స్ ఒక్కడే క్రీజులో నిలిచాడు. ఇక సఫారీ పోరాటం ముగిసిందనే అనుకున్నారు. కానీ స్టబ్స్, కోయెట్జి జోడీ అదరగొట్టింది. డెత్ ఓవర్లలో పేసర్లపై విరుచుకుపడింది. ఫోర్లు, సిక్సర్లతో చెలరేగింది. స్టబ్స్ (47 నాటౌట్), కోయేట్జి (19) పేసర్లపై ధనాధన్ మోత మోగించారు.

మరో 6 బంతులు ఉండగానే లాంఛనం ముగించింది. సఫారీ బ్యాటర్లలో మార్‌క్రమ్ (3), క్లాసెన్ (2), మిల్లర్ (0) నిరాశపరిచారు. అంతకుముందు, ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్య (39 నాటౌట్, 45 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), అక్షర్ పటేల్ (27, 21 బంతుల్లో 4 ఫోర్లు) రెండో టీ20లో టీమ్ ఇండియాను ఆదుకున్నారు. హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్‌కు తోడు తెలుగు తేజం తిలక్ వర్మ (20, 20 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) రాణించటంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 124 పరుగులు చేసింది.

టాప్ ఆర్డర్ విఫలం

రెండో టీ20లోనూ టాస్ నెగ్గిన దక్షిణాఫ్రికా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఆరంభంలో పిచ్ నుంచి పేస్‌కు లభించిన అనుకూలతను సఫారీ పేసర్లు గొప్పగా సద్వినియోగం చేసుకున్నారు. మార్కో జాన్సెన్, గెరాల్డ్ కోయేట్జి, సిమెలానెలు పవర్‌ప్లేలో నిప్పులు చెరిగారు. ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే వరుస మ్యాచుల్లో శతక వీరుడు సంజు శాంసన్ (0)ను మార్కో జాన్సెన్ డకౌట్ చేశాడు. జాన్సెన్ బంతిని మిస్ అయిన సంజు వికెట్ కోల్పోయాడు. ఇన్నింగ్స్ రెండో ఓవర్లో అభిషేక్ శర్మ (4)ను గెరాల్డ్ కోయేట్జి సాగనంపాడు. సిమెలానె పేస్‌కు సూర్యకుమార్ యాదవ్ (4) వికెట్ కోల్పోయాడు. 15 పరుగులకే టాప్–3 బ్యాటర్లను కోల్పోయిన టీమ్ ఇండియా పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. లోతైన బ్యాటింగ్ లైనప్ లేకపోవటం భారత్‌కు ప్రతికూలమైంది. మిడిల్ ఆర్డర్‌లో తిలక్ వర్మ (20), అక్షర్ పటేల్ (27) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. వికెట్ల పతనం ఆగినా.. రన్‌రేట్ సాధారణంగానే ఉండిపోయింది.

హోరాహోరీగా రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

సెమీఫైనల్‌లో తలపడుతున్న విశాఖ, శ్రీకాకుళం బాలుర జట్లు

- ఫైనల్‌కు చేరుకున్న విశాఖ, శ్రీకాకుళం బాలుర జట్లు
- బాలికల విభాగంలో గుంటూరు, కడప జట్లు
- నేడు ఫైనల్ మ్యాచ్‌లు

ప్రజాశక్తి- భోగాపురం (విజయనగరం జిల్లా)

స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 68వ రాష్ట్రస్థాయి అండర్ -14 వాలీబాల్ పోటీలు విజయనగరం జిల్లా భోగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో హోరాహోరీగా జరుగుతున్నాయి. బాలుర జట్టులో శ్రీకాకుళం, విశాఖ జట్లు, బాలికల విభాగంలో కడప, గుంటూరు జిల్లాల జట్లు ఫైనల్‌కు చేరుకున్నారు. మూడో స్థానం కోసం ఆదివారం జరిగిన బాలుర క్వార్టర్ ఫైనల్స్‌లో విశాఖపట్నం, తూర్పు గోదావరి మధ్య జరిగిన మ్యాచ్‌లో విశాఖపట్నం గెలుపొందింది. అలాగే విజయనగరం–చిత్తూరు మధ్య జరిగిన పోటీలో విజయనగరం, వెస్ట్ గోదావరి–అనంతపురం మధ్య జరిగిన మ్యాచ్‌లో వెస్ట్ గోదావరి, శ్రీకాకుళం–గుంటూరు మధ్య జరిగిన మ్యాచ్‌లో శ్రీకాకుళం గెలుపొందింది. సెమీ ఫైనల్స్‌లో విశాఖపట్నం–విజయనగరం జిల్లాల మధ్య జరిగిన మ్యాచ్‌లో విశాఖపట్నం గెలుపొంది ఫైనల్‌కు చేరింది. వెస్ట్ గోదావరి–శ్రీకాకుళం జిల్లాల మధ్య జరిగిన మ్యాచ్‌లో శ్రీకాకుళం గెలిచి ఫైనల్‌కు చేరుకుంది. బాలికల విభాగంలో తూర్పు గోదావరి–పశ్చిమ గోదావరి మధ్య జరిగిన మ్యాచ్‌లో పశ్చిమ గోదావరి జట్టు, కడప–చిత్తూరు మధ్య జరిగిన మ్యాచ్‌లో కడప జట్టు, శ్రీకాకుళం–విశాఖపట్నం మధ్య జరిగిన మ్యాచ్‌లో విశాఖపట్నం, విజయనగరం–గుంటూరు జిల్లా మధ్య జరిగిన మ్యాచ్‌లో గుంటూరు జట్టు గెలుపొందింది. సెమీ ఫైనల్స్‌లో వెస్ట్ గోదావరి, కడప జిల్లాల మధ్య జరిగిన మ్యాచ్‌లో కడప విజయం సాధించింది. గుంటూరు విశాఖపట్నం జిల్లాల మధ్య జరిగిన మ్యాచ్‌లో గుంటూరు ఫైనల్‌కు చేరింది. గెలిచిన జట్లుకు జిల్లా వాలీబాల్ అసోషియేషన్ అధ్యక్షులు జి. సూరిబాబు అభినందనలు తెలిపారు. ఫైనల్ మ్యాచ్‌లు సోమవారం జరుగుతాయని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కె.కృష్ణంరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కెవిఎఎన్ రాజు తెలిపారు.

పాక్ చేతిలో ఆసీస్ చిత్తు

2–1తో వన్డే సిరీస్ పాక్ వశం

పెర్త్ : ఆస్ట్రేలియా స్వదేశంలో పేస్‌కు పల్టీ కొట్టింది!. పాకిస్తాన్ పేసర్లు సూపర్ షోతో ఆస్ట్రేలియాపై వన్డే సిరీస్‌ను సాధించారు. 2017 తర్వాత తొలిసారి కంగారూ గడ్డపై ఆసీస్‌పై వన్డే మ్యాచ్‌లో గెలుపొందిన పాకిస్తాన్ అదే జోరులో వన్డే సిరీస్‌ను సైతం సొంతం చేసుకుంది. ఆదివారం పెర్త్‌లో జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో పాకిస్తాన్ 8 వికెట్ల తేడాతో మెరుపు విజయం సాధించింది. పాక్ పేసర్లు షహీన్ అఫ్రిది (3/32), నసీం షా (3/54), హరీశ్ రవూఫ్ (2/24) నిప్పులు చెరిగారు. దీంతో 31.5 ఓవర్లలో ఆస్ట్రేలియా 140 పరుగులకు కుప్పకూలింది. టెయిలెండర్ సీన్ అబాట్ (30), ఓపెనర్ మాథ్యూ షార్ట్ (22) టాప్ స్కోరర్లుగా నిలిచారు. స్వల్ప లక్ష్యాన్ని పాక్ అలవోకగా ఛేదించింది. అయూబ్ (42), షఫీక్ (37), బాబర్ (28), రిజ్వాన్ (30) రాణించటంతో 26.5 ఓవర్లలోనే 143/2 పరుగులు చేసింది. పాక్ పేసర్ హరీశ్ రవూఫ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులను అందుకున్నాడు. మూడు మ్యాచుల్లో ఆసీస్ తరపున ఏ ఒక్క బ్యాటర్ అర్ధ సెంచరీ సాధించకపోవటం గమనార్హం.

बीमा लोकपाल कार्यालय
Office of Insurance Ombudsman

बीमा लोकपाल परिषद
Council for Insurance Ombudsmen
(Erstwhile GBIC/ECOI)

నవంబర్ 11

బీమా లోక్‌పాల్ దినోత్సవం

ఇప్పుడు మీరు మీ ఇంటి వద్ద నుండి ఆన్‌లైన్‌లో మీ ఫిర్యాదును నమోదు చేయవచ్చు:
https://cioins.co.in/complaint/online

ఇన్సూరెన్స్ అంబుడ్స్‌మన్

మీ పరిష్కరించబడని ఫిర్యాదులను వినడానికి దేశవ్యాప్తంగా 17 మంది బీమా అంబుడ్స్‌మెన్ (బీమా లోక్‌పాల్) ఉన్నారు. భారతదేశంలో పనిచేస్తున్న ప్రతి బీమా కంపెనీ (లైఫ్, జనరల్ &హెల్త్) చక్కగా నిర్వహించబడిన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను కలిగి ఉంది. మీ బీమా పాలసీకి సంబంధించి మీ బీమా సంస్థ/బీమా బ్రోకర్‌పై మీకు ఏదైనా ఫిర్యాదు ఉంటే, ముందుగా మీ బీమా సంస్థను సంప్రదించండి. మీరు సంతృప్తి చెందకపోతే, నిష్పక్షపాతంగా మరియు ఎటువంటి ఖర్చు లేకుండా మీ ఫిర్యాదును పరిష్కరించేందుకు మీరు బీమా అంబుడ్స్‌మన్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.

మీ ఫిర్యాదు :*

- భారతదేశంలోని బీమా కంపెనీలు జారీ చేసే జీవిత బీమా, సాధారణ బీమా లేదా ఆరోగ్య బీమా పాలసీలకు సంబంధించినవి అయి ఉండాలి.
- వ్యక్తిగత బీమా లైన్స్, గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీలు లేదా ఏకైక యాజమాన్య సంస్థలు మరియు మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌కు జారీ చేయబడిన పాలసీలకు సంబంధించినవిగా ఉండాలి.
- పాలసీదారు స్వయంగా/ఆమె లేదా అతని/ఆమె చట్టపరమైన వారసుడు లేదాపాలసీలో నమోదు చేయబడిన అస్సైనీలు లేదా నామినీల ద్వారా చేయవచ్చు.
- బీమా కంపెనీ ద్వారా పూర్తిగా లేదా పాక్షికంగా తిరస్కరించబడిన ఫిర్యాదుకు సంబంధించినది అయి ఉండాలి.
- బీమా కంపెనీ తిరస్కరించిన తేదీ నుండి ఒక సంవత్సరం లోపు చేయాలి.
- మరే ఇతర ఫోరమ్‌లో వ్యాజ్యం ఉన్న లేదా వ్యాజ్యం ఉన్న విషయంపై ఉండకూడదు.

* షరతులు వర్తిస్తాయి

మరింత సమాచారం కోసం, దయచేసి www.cioins.co.in ని సందర్శించండి

బీమా లోక్‌పాల్ / కౌన్సిల్ ఫర్ ఇన్సూరెన్స్ అంబుడ్స్‌మెన్ (గతంలో ECOI/GBIC) ఏదైనా బీమా పాలసీని విక్రయించడంలో ప్రత్యక్షంగా లేదా ఏ ప్రతినిధి ద్వారా పాల్గొనదు లేదా బీమా పాలసీలకు బోనస్‌ను ప్రకటించదు. బీమా లోక్‌పాల్/CIO/ECOI/GBIC ఉద్యోగులుగా మోసగించే మోసగాళ్ల పట్ల జాగ్రత్త వహించండి.

ఇన్సూరెన్స్ అంబుడ్స్‌మన్ (బీమా లోక్‌పాల్) యొక్క 17 కార్యాలయాల ఇ-మెయిల్ ఐడిలు క్రింది విధంగా ఉన్నాయి:-

అహ్మదాబాద్: bimalokpal.ahmedabad@cioins.co.in
బెంగళూరు: bimalokpal.bengaluru@cioins.co.in
భోపాల్: bimalokpal.bhopal@cioins.co.in
భువనేశ్వర్: bimalokpal.bhubaneswar@cioins.co.in
చండీగఢ్: bimalokpal.chandigarh@cioins.co.in
చెన్నై: bimalokpal.chennai@cioins.co.in
ఢిల్లీ: bimalokpal.delhi@cioins.co.in
గౌహతి: bimalokpal.guwahati@cioins.co.in
హైదరాబాద్: bimalokpal.hyderabad@cioins.co.in
జైపూర్: bimalokpal.jaipur@cioins.co.in
కొచ్చి: bimalokpal.ernakulam@cioins.co.in
కోల్‌కతా: bimalokpal.kolkata@cioins.co.in
లక్నో: bimalokpal.lucknow@cioins.co.in
ముంబై: bimalokpal.mumbai@cioins.co.in
నోయిడా: bimalokpal.noida@cioins.co.in
పాట్నా: bimalokpal.patna@cioins.co.in
పూణే: bimalokpal.pune@cioins.co.in

QRని స్కాన్ చేయండి
ప్రజా ప్రయోజనాల కోసం జారీ చేయబడింది
CBC 15227/15/0004/2425

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68